# క్రైస్తవ పునాది సత్యాలు

## శిష్యుని కోసం ఒక బలమైన పునాది

### అభ్యాస పుస్తకం

“కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను.” (మత్తయి 28:19-20)

FDM .WORLD

Craig Caster
*Forgiveness and Reconciliation*
in Telugu

## ఎఫ్.డి.యం వరల్డ్ (FDM.World) వారి ఇతర అభ్యాస పుస్తకములు

**క్షమాపణ మరియు సమాధానపడుట - రచయిత** క్రైయిగ్ కాస్టర్

**వివాహం ఒక పరిచర్య - పాఠ్యాంశాల క్రమం - రచయిత** క్రైయిగ్ కాస్టర్

**తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం ఒక పరిచర్య - పాఠ్యాంశాల క్రమం - రచయిత** క్రైయిగ్ కాస్టర్

**యువజనులను అర్థం చేసుకోవడం - పాఠ్యాంశాల క్రమం - రచయిత** క్రైయిగ్ కాస్టర్

ఎఫ్.డి.యం వరల్డ్ (**FDM.World**) చేతి పుస్తకాలు అన్నీ వ్యక్తిగత అధ్యయనం, చిన్న గుంపుల కోసం, శిష్యత్వం సాధనాలుగా మరియు సూచనలు ఇవ్వడం (కౌన్సెలింగ్) లో సిఫారసు చేయబడ్డాయి.

# క్రైస్తవ పునాది సత్యాలు

**శిష్యుని కోసం ఒక బలమైన పునాది**

**క్రైయిగ్ కాస్టర్**

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:19-20).

**FAMILY DISCIPLESHP MINISTRIES**

**Phone: (619) 590-1901**

**Email: info@FDM.world**

**Websites: www.FDM.world**

***Christian Foundational Truths: A Strong Foundation for a Disciple by Craig Caster***

**ISBN 978-1-7331045-5-5**

**Print and electronic version copyright © 2021 by Craig Caster. All rights reserved.**

**10062021 revision**

**A special thanks to my son Justin for working with me on this book project.**

**Unless otherwise noted, all Scripture quotations are taken from the New King James Version®. Copyright © 1982 by Thomas Nelson. Used by permission. All rights reserved.**

**Scripture quotations marked KJV are taken from the King James Version, 1987 printing. Public domain.**

**Scripture quotations marked NASB are taken from the NEW AMERICAN STANDARD BIBLE®, Copyright © 1960, 1962, 1963, 1968, 1971, 1972, 1973, 1975, 1977, 1995 by The Lockman Foundation.**

**Used by permission.**

**Without limiting the rights under copyright reserved above, no part of this publication——whether in printed or e-book format, or any other published derivation——may be reproduced, stored in or introduced into a retrieval system, or transmitted, in any form or by any means (electronic, mechanical,**

**photocopying, recording, or otherwise), without the prior written permission**

# విషయసూచిక


| | |
|---|---|
| రచయిత నుండి ఒక లేఖ | Vi |
| అధ్యాయం 1: కుమారుడైన యేసుక్రీస్తు | 1 |
| అధ్యాయం 2: దేవుని పితృత్వం | 14 |
| అధ్యాయం 3: పరిశుద్ధాత్మ | 25 |
| అధ్యాయం 4: ఆత్మీయ ఎదుగుదల, పరిణత | 34 |
| అధ్యాయం 5: క్షమాపణ, సమాధానపరచబడడం. | 47 |
| అధ్యాయం 6: ఆత్మీయ పోరాటం | 64 |
| అధ్యాయం 7: మరణం మరియు అంత్యకాల సమయములు | 84 |
| అనుబంధం A: దేవునితో సన్నిహిత్యాన్ని పెంపొందించుకోవడం. | 106 |
| అనుబంధం B:  సిఫారసు చేయబడిన పుస్తకాలు | 107 |
| అనుబంధం C: పదకోశం | 108 |
| శిష్యునికి ఒక లేఖ | 113 |
| రచయిత గురించి | 114 |
| కుటుంబ శిష్యత్వం పరిచర్యలను గురించి | 115 |

# రచయిత నుండి ఒక లేఖ

ప్రియ శిష్యుడా,

నారెండు సంవత్సరాల పూర్తికాల పరిచర్యలో, నేను సూచనలను ఇచ్చి నడిపించిన క్రైస్తవుల సంఖ్యలో పెరిగిన మార్పును చూసి నేనే ఆశ్చర్యపోయాను. వారు అనుదిన జీవితంలో భక్తి లేని వారుగా, బైబిలుయొక్క ప్రాథమిక సత్యాల విషయంలో ఏమితెలియని వారుగావుండిరి. ఒకరోజు ఉదయకాల ప్రార్థనా సమావేశంలో నా సిబ్బందితో నా భారాలను నేను పంచుకున్న తరువాత, నా కార్యదర్శి నన్ను ఇలా అడిగాడు, "మీరు వారికి సహాయపడే ధ్యానాలను ఎందుకు వ్రాయకూడదు?"

నా మనస్సు సందేహాస్పద ప్రశ్నలతో నిండిపోయింది: నాకు సమయం ఎక్కడ దొరుకుతుంది? ఎవరు చదువుతారు? ఒక ధ్యానం వ్రాయడానికి నాకు అర్హత ఉందా? నేను ఎప్పుడూ బైబిలు పాఠశాలకు గానీ లేదా బైబిలు కళాశాలకు గానీ హాజరు కాలేదు మరియు కనీసం ఉన్నత పాఠశాల నుండి కూడా పట్టభద్రుడను కాలేకపోయాను.

నేను దేవుని మార్గదర్శకత్వం కోసం ప్రార్థించడం ప్రారంభించినప్పుడు, అడుగుతున్నప్పుడు, క్రైస్తవులు ఆయననుగూర్చి ఇంకాలోతుగా తెలుసుకోవటానికి, విశ్వసించటానికి, మరియు, ఆత్మీయ పునాది వేసిన బైబిలు సత్యాలను పంచుకోవడానికి ప్రభువు నా హృదయంలో భారాన్ని ఉంచాడు. ఈ సత్యాల గురించిన అవగాహనలేకపోవడం, విశ్వాసములో లోపాలతోనున్న మనలను మోసగించడానికీ, ఆటంకపరచడానికీ మరియు మనలను శోధించడానికి మన మనస్సులలోనికి సాతానుడు నేరుగా ప్రవేశించటనకి అవకాశము దొరుకుతుంది. అసలు దేవుడు ఎవరు? ఆయన పిల్లముగా మనం ఎవరము? అనే భయాలనూ, సందేహాలనూ కలిగిస్తున్నాడు.

ఈ లక్ష్యాన్ని మనసులో ఉంచుకుని, నా సిబ్బంది నుండి స్థిరమైన ప్రోత్సాహం మరియు సహకారముతో పాటు, నేను ఈ అభ్యాసపుస్తకాన్ని రూపొందించే ప్రక్రియను కొనసాగించాను. ఇరవై సంవత్సరాల తరువాత, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది జీవితాలను ప్రభావితం చేయడానికి దేవుడు ఈ ధ్యానాలను ఏవిధంగా వినియోగించుకొంటున్నాడో చూసి నేను ఆశ్చర్యపోయాను.

ఈ అభ్యాస పుస్తకం మిమ్మల్ని ప్రభువైన యేసు క్రీస్తుతో లోతైన సంబంధంలోనికి నడిపించాలని, మరియు మీ విశ్వాసం కోసం దృఢమైన ఆత్మీయ పునాదులను మీలో స్థిరపరచాలని, ప్రతీ దినం మీరు దేవునికి సన్నిహితంగా ఎదుగుతూ మరియు ఆయననీతిలో మీరు నడచుటకు మీకు సహాయపడాలనేదే నా ప్రార్థన. మీరు ఈ పుస్తకాన్ని పూర్తి చేసినప్పుడు, 'మీరు వెళ్లి శిష్యులను చెయ్యండి' అనే దేవుని ఈ గొప్ప ఆజ్ఞను నెరవేర్చడంలో మీరు అభ్యాస పుస్తకాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకుంటారని కూడా నేను ఆశిస్తున్నాను. మీ జీవితంలో శిష్యునిగా సిద్ధపరచడానికీ, వారితో కలిసి నడవడానికి ఒకరిని చూపించాలని ప్రభువును అడగండి.

అంతేకాకుండా, మీరు మీజీవితభాగస్వామినీ మరియు మీపిల్లలనూ సంరక్షించుటకు దేవుని జ్ఞానాన్ని పొందుటకు మామూడు పాఠ్యాంశాల క్రమాలైన "వివాహం ఒక పరిచర్య, తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం ఒక పరిచర్య, యువజనులను అర్థం చేసుకోవడం"అనే అభ్యాసపుస్తకాలను చదివి పూర్తి చేయాలని మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను. మీరు వీటిని మా వెబ్సైట్ www.FDM.world నుండి పొందవచ్చు.

ప్రతిరోజు ప్రభువైన యేసు దగ్గరకు వచ్చి, ఆయన అభిషేకించిన శిష్యులుగా మార్పు చెందుదురు గాక! ఆమేన్!

క్రీస్తులో,

**పాస్టర్ క్రైయిగ్ కాస్టర్**

# అధ్యాయం 1 : కుమారుడైన యేసుక్రీస్తు

నేను క్యాథలిక్ తల్లిదండ్రుల సంరక్షణలో పెరిగాను, ఆరవ తరగతి వరకు క్యాథలిక్ పాఠశాలలో చదివాను. చిన్నతనంలో దేవునిమీద పెద్దగా నాకు ఆసక్తి లేదు, అయితే నాకు దేవుని గురించిన ప్రాథమిక అవగాహన మాత్రం ఉండేది. దేవుడు ఈ లోక సృష్టికర్త అనీ, దేవునికి యేసు అనే కుమారుడు ఉన్నాడని నేను విశ్వసించాను, కానీ యేసుక్రీస్తు యొక్క మూలాలను గురించిన అవగాహన నాకు చాలా తక్కువ. దేవుడు ఆయనను సృష్టించాడా? యేసు జీవితం కన్య మరియతో ఆరంభం అయ్యిందా? అనే ప్రశ్నలుండేవి.

ఆరవ తరగతి తరువాత, భక్తిపరమైన ప్రభావాలను గురించి నేను పెద్దగా మనసు పెట్టలేదు. దేవుని గురించి గానీ లేదా యేసును గురించిగానీ ఆలోచించాలనుకోలేదు, ఎందుకంటే వారు నన్ను ఇష్టపడరని నేను తలంచాను. నా మనుగడ వైఖరిలోనే నేను కొనసాగాను. నా శరీరం యొక్క ప్రేరేపణల ప్రకారం జీవిస్తు, సంతోషంగా ఉండటానికి తీవ్రంగా ప్రయత్నిస్తుంటిని, అది నా జీవితంలో చీకటి కాల అనభవము. అయితే నేను ఇరవై ఒక్క సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు ప్రభువైన యేసు తనను తాను నాకు వెల్లడి చేసుకొన్నాడు. తద్వారా నేను ఆయనను నా ప్రభువుగానూ, రక్షకునిగానూ అంగీకరించాను. కొన్ని సంవత్సరాల తరువాత, నేను వాక్యాన్ని అధ్యయనం చేయడం ప్రారంభించాను, పరిణతి చెందిన వారైన క్రైస్తవ విశ్వాసుల చేత నేనుకూడ ప్రభువుకు శిష్యునిగా తయారు చెయ్యబడ్డాను. క్రీస్తును గురించి మరియు ఆయన ఈ భూమి మీదకు ఎందుకు వచ్చాడు అనే సిద్ధాంతపరమైన సత్యాలను గురించి తెలుసుకోవడానికి వారు నాకు చాలా సహాయం చేశారు.

### పాఠం 1 - యేసు క్రీస్తు ఎవరు?

యేసుక్రీస్తు యొక్క గుర్తింపు మీద వివిధ రకాల అభిప్రాయాలు ఉన్నాయి. కొందరు యేసును గొప్ప ప్రవక్త లేదా ప్రబోధకుడు అని నమ్ముతారు. మరికొందరు యేసును చాలా కాలం క్రితం జీవించి, మరణించిన మానవతావాదిగా చూస్తారు. మత్తయి 16 లో యేసు తన శిష్యులను అడిగిన ప్రశ్ననే, "నన్ను ఎవరని మీరు అనుకొంటున్నారు?" (వచనం 15) అని నేను మిమ్ములను అడిగినట్లయితే మీరు ఏ విధంగా స్పందిస్తారు?

________________________________________

________________________________________

________________________________________

క్రైస్తవ విశ్వాసం సంపూర్తిగా ప్రభువైన యేసు యొక్క గుర్తింపు మీద మాత్రమే ఆధారపడి ఉంది, పవిత్ర లేఖనాలలో మాత్రమే ఆయన గుర్తింపు బయలపరచబడింది. ఆయనను ఎవరు అని మీరు విశ్వసిస్తారో ఆయన ద్వారానే మీ పూర్తి జీవితం రూపుదిద్దుకొంటుంది.

**ప్రభువైన యేసు మన సృష్టికర్త**

ఆదికాండము 1:1లో వివరించబడిన విధంగా, సృష్టిని విశ్వసించే ఎక్కువ మంది మనుషులు ఆ సృష్టికి-దేవునితో సంబంముంది అని చెప్పడం క్షేమం అని నేను భావిస్తున్నాను. ప్రభువైన యేసు ఈ విశ్వసృష్టికే తోడ్పాటును అందించాడని నేను మీకు చెప్పినట్లయితే, అది మిమ్ములను ఆశ్చర్యపరుస్తుందా? ప్రభువైన యేసును గురించి మీరు నేర్చుకున్న వాటిని క్లుప్తంగా వ్రాయండి.

**కొలస్సీ 1:16-17**

________________________________________

________________________________________

**హెబ్రీ 1:10**

ఈ వచనాలలో, సృష్టిలో యేసు ప్రముఖ పాత్ర పోషించాడని మనం నేర్చుకొంటున్నాము. ఆయన పరిశుద్ధ త్రిత్వంలో ఒక సమాన భాగమై ఉన్నాడు. ఆయన ఆరంభం నుండి ఉన్నాడు. దేవుడు ప్రభువైన యేసులో మరియు ఆయన ద్వారా సమస్తమును సృష్టించాడు.

తరువాత, సృష్టితో ఆయన ప్రమేయం దాని ఆరంభంతో ముగియలేదని మనం చూస్తాము. సృష్టి అంతటికీ ఆయనే నిరంతర జీవనాధారం అయ్యున్నాడు.

**ప్రభువైన యేసు మన నిర్వాహకుడు**

హెబ్రీ 1:3 ప్రకారం ప్రభువైన యేసు సమస్తమును ఏవిధముగా నిర్వహించుచున్నాడు?

________________________________________________

________________________________________________

ప్రభువైన యేసు క్రీస్తు సమస్తమునూ తనజ్ఞానముచేత శక్తివంతంగా సృష్టించిన ఏకైక సృష్టికర్త మాత్రమే కాదు, ఆయనే సమస్త సృష్టిని నమ్మకంగా నిర్వహిస్తూ, ఈసృష్టికి మునుపు — ఆతర్వాత, భూమి మీద ఆయన జీవించిన కాలంలోనూ, ఆతరువాత కాలములలోనూ ఆయన ఉన్న దేవుడు. ఆయన ఈ క్షణంలో, పరలోక సింహాసనములో తండ్రి కుడిపార్శ్వమున ఆసీనుడై ఈ విశ్వమంతటినీ ఆయనే నిర్వహిస్తున్నాడు.

జీవం యొక్క సృష్టి కర్తగానూ, దానిని నిర్వహించువాడు మాత్రమేగాక, ప్రభువైన యేసు క్రీస్తు వారు మానవునికి పాపవిమోచన క్రయధనమును కూడా చెల్లించి, ఈ లోకానికి విమోచకుడు, రక్షకుడుగా ఉన్నాడు.

**నిర్వహించుట** — సమస్త కార్యాలను ఆయనే చేయుట.

**విమోచించడం** - వెల చెల్లించడం ద్వారా ఆధిపత్యాన్ని తిరిగి పొందడం, క్రయధనమును చెల్లించడం, స్వేచ్ఛగా చెయ్యడం లేదా బానిసత్వం నుండి గానీ బంధకం నుండి గానీ కాపాడడం, తిరిగి పొందడం లేదా విడిపించడం.

**ప్రభువైన యేసు మన విమోచకుడు**

తీతు 2:14 మరియు కొలస్సీ 1:13-14 వచన భాగాలు విమోచన గురించి ఏమి బోధిస్తున్నాయి?

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

రెండువేల సంవత్సరాల క్రితం ప్రభువైన యేసు ప్రజల పాపపరిహారార్థమైన యోగ్యమైన బలిగా మారడం కోసం తన సృష్టి మధ్యలో జీవించడానికి స్వచ్ఛందంగా తన పరలోకపు సింహాసనాన్ని విడిచిపెట్టాడు. మానవ జాతిని విమోచించడానికి, మనలను తిరిగి దేవునితో సమాధానపరచడానికి యేసుక్రీస్తు ప్రభువు దీనిని చేశాడు.

## పాఠం 2 మనకు ఎందుకు విమోచకుడు అవసరం?

అంతరంగం సహజంగా ఏదైనా తప్పు ఉందని రుజువు కనుగొనడం కోసం మీరు చాలా దూరం వెదకవలసిన అవసరం లేదు. నా స్వంత హృదయాన్ని పరిశీలించడం ద్వారా నేను తగినంత సాక్ష్యాలను కనుగొన్నాను. మీరు మీ సొంత హృదయాన్ని చూసినప్పుడు మీకు ఏమి కనిపిస్తుంది? సమస్య యొక్క మూలాన్ని కనుగొనడానికి ప్రారంభానికి తిరిగి వెళ్దాం.

సృష్టించబడిన పరదైసు, ఏదేను తోటలో ఇది అంతా ఆరంభం అయ్యింది, అక్కడ మానవజాతి మరియు ప్రకృతి పరిపూర్ణ సామరస్యంతో జీవించారు. సృష్టికర్త తన సృష్టితో పరిపూర్ణ సహవాసంలో నడిచిన సమయం అది. ఘోరమైన తప్పిదం జరిగింది కాబట్టి మనం కేవలం ఈ అద్భుత లోకం గురించి ఊహించడం మాత్రమే చెయ్యగలం.

ఆది 1:26 చదవండి. మొదట సృష్టించిన మానవుడు ఎవరి ప్రతిరూపాన్ని కలిగి ఉన్నాడు ?

మొదటి మానవుణ్ణి సృష్టించినపుడు దేవుడు ప్రభువైన యేసుతో కలిసి పనిచేయడాన్ని కనుపరచేలా మనము మరియు "మన" పదాలను గమనించవచ్చు, తరువాత ఈ మానవునికి ఆదాము అని పేరు పెట్టబడింది.

ఆది 2:15-17 చదవండి. దేవుడు ఆదాము మీద ఏ నిషేధాన్ని విధించాడు? అతడు అవిధేయత చూపించినప్పుడు ఏమి జరిగింది?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

ఆది 2:18 - 22 చదవండి. ఆదాముకు ఈ ఆజ్ఞను ఇచ్చిన తరువాత, దేవుడు అతనికి ఒక సాటియైన సహచారినిని అందించాడు, ఆ తరువాత ఆమెకు హవ్వ అని పేరు పెట్టబడింది. ఇప్పుడు ఆది 1:28 చదవండి మరియు దేవుని స్వరూపాన్ని కలిగి కోసం దేవుడు ఇచ్చిన హెచ్చరికలను గురించి వ్రాయండి.

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

ఆదాము కోసం దేవుడు హవ్వను అతని భార్యగా చేసాడు మరియు తన సృష్టిని నమ్మకంగా సంరక్షించాలని ఆదామునకు ఆదేశించాడు. సమస్త సృష్టి పరిపూర్ణంగా ఉన్నప్పటికీ ఆదికాండము 3 వ అధ్యాయంలో నమోదు చేయబడిన విధముగా సాతాను ఒక పాము రూపంలో ఈ దృశ్యంలోనికి ప్రవేశించాడు. ఆదాము హవ్వల విషయంలో దేవుడు ఉద్దేశించిన దానిని దోచుకోడానికీ, చంపడానికి, నాశనం చెయ్యడానికి వాడు దొంగలా వచ్చాడు (యోహాను 10:10). దేవుని మంచితనాన్ని అనుమానించేలా హవ్వనుశోధించడం సాతానుయొక్క మొదటి వ్యూహం.

ఆదికాండం 3:1 వచనంలో సాతాను హవ్వను ఏమని అడిగాడు?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

ఆదికాండం 3:2 - 3 వచన భాగంలో హవ్వ ఏవిధంగా స్పందించింది?

______________________________________________________________________________

______________________________________________________________________________

దేవుడు ఆదాముకు ఇచ్చిన ఆజ్ఞ గురించి హవ్వకు అవగాహన ఉంది అని గమనించండి. దేవుడు హవ్వను సృష్టించడానికి ముందు ఆదాముకు ఇవ్వబడిన ఆజ్ఞ. ఇది ఆదాము తన జీవిత భాగస్వామితో దేవుని ధర్మశాస్త్రాన్ని నమ్మకంగా పంచుకోవడం ద్వారా దేవుని హెచ్చరిక యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుని, హవ్వతో ఈ ఆదేశం గురించి పంచుకున్నాడు.

ఆది 3:4 లో సాతాను హవ్వకు ఏ అబద్ధం చెప్పాడు?

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

ఆది 3:5 లో ఆమె ఆ చెట్టు ఫలములను తినినప్పుడు ఏమి జరుగుతుందని సాతాను చెప్పాడు?

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

ఆది 3:6 లో ఆ ఫలము విషయంలో హవ్వకు ఏది ఆకర్షణీయంగా కనిపించింది.

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

ఆమె ఏమి చెయ్యాలని నిర్ణయించుకొంది?

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

హవ్వ ఆ ఫలమును తీసుకొని ఆదాముకు ఇచ్చినప్పుడు ఆదాము ఏమన్నాడు మరియు ఏమి చేసాడు?

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

మొదటి స్త్రీ అబద్ధములకు జనకుడైన సాతానును విశ్వసించింది, మరియు ఆమె సృష్టికర్త యొక్క మంచితనాన్ని అనుమానించింది, మరియు ఆ సమయంలో ఆదాము ప్రథమ పురుషుడైన ఏమీ పలుకలేదు. అవిధేయతకు తగినట్లుగానే అనుసరించారు.

దేవుని ఆజ్ఞలకు విదేయత చూపించడం, తన భార్య పట్ల నమ్మకంగా ఉండడం గురించిన దేవుని హెచ్చరికలను అనుసరించడంలో ఆదాము విఫలమయ్యాడు. ఆదాము ఆమెను కాపాడుతూ దేవుని చిత్తం నేరవేర్చడాన్ని నిర్ధారించుకోవడానికి అవసరమైన ప్రతిదానిని చేసి ఉండవలసింది. ఆదాము, హవ్వలు సాతాను యొక్క అబద్దాలను విశ్వసించారు మరియు వారు దేవునికి వ్యతిరేకంగా పాపం చేసారు, దేవుని వారిని హెచ్చరికలను పర్యవసానముల మీద వారు అనుమానించారు. దాని ఫలితమే మానవాళిని తీవ్రంగా ప్రభావితం చేసింది. దాని పరిణామాలు:

- దేవుడు మరియు దేవుని మహిమను కలిగియున్నవారి మధ్య సహవాసం విచ్ఛిన్నమైంది (ఆది 3:8-10).
- దేవుడు మానవజాతిని ఏదెను తోట నుండి బయటికి వెళ్లగొట్టాడు (ఆది 3:23-24).
- అవిధేయతకు తీర్పు మరణం (ఆది 5:5) విధించబడింది.
- ఆదాము యొక్క పాపం మానవ జాతి అంతటికీ వ్యాపించింది (రోమా 5:17-19).
- దేవునితో మానవ జాతి తమంతట తాముగా పునరుద్ధరించు కోడానికి మార్గం లేకుండా నిరీక్షణ కోల్పోయింది (ఎఫెసీ 2:12).

మనం దేవుని స్వరూపంలో సృష్టించబడ్డాము. అంటే, తర్కం మరియు హేతుబద్ధమైన ఆలోచన మరియు భావోద్వేగాలను అనుభవించగలిగే మరియు ప్రేమను అనుభవించే హృదయాన్ని కలిగి ఉన్నాము. దేవుడు మనకు స్వేచ్ఛా చిత్తమును ఇచ్చాడు, అయితే విచారకరంగా మనం మన సృష్టికర్తను ధిక్కరించడానికి మన స్వేచ్ఛా ఉపయోగిస్తున్నా కాలం గడిచేకొద్దీ, ఏదెను తోట సంఘటన తరువాత, విషయాలు ఏమి మెరుగుపడలేదు.

మానవ జాతిని దేవును పరిశీలిస్తూ ఉండగా ఆయన చూసిన దానిని క్లుప్తంగా వివరించండి.

ఆది 6:5

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

నిర్గమ 32:22

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

కీర్తనలు 53:1-3

మానవజాతి పాపంలో ఎటువంటి నిరీక్షణ లేకుండగా పతనమై పోయింది. ఆరంభం నుండి మనం మన సృష్టికర్త నుండి తొలగి పోయాము. దేవుని నుండి దూరంగా స్వేచ్ఛను వెదకుతూ ఉన్నాము. గర్వంగా మనం శరీరం యొక్క మోహపు కోర్కెలను నెరవేర్చు కొంటున్నాము. ఈనాడు ఏదీ మారలేదు. ఈ జీవితంలో దేవునికి మన అవిధేయత మన బాధలకు, శ్రమలకు మరియు దుఃఖాలకూ కారణం అవుతుంది.

**పాపం అంటే ఏమిటి?**

**దేవునికి వ్యతిరేకంగా ఉన్న ఏదైనా నేరం. సృష్టికర్త కంటే తనను తాను హెచ్చించుకోవడం.**

**దేవుని ఆజ్ఞలకు చూపటం అవిధేయత.**

**ఒకడు తనను తానే అంతిమ అధికారిని అని అనుకోవడం.**

మీరు మీ స్వంత జీవితాన్నీ, మీ చుట్టూ ఉన్న లోకాన్ని చూస్తూ ఉన్నప్పుడు, మానవుల పట్ల దేవుని అంచనాలను మీరు అంగీకరిస్తున్నారా మరియు మన విముక్తి కోసం మన ఏకైక నిరీక్షణ దేవుని వైపు తిరగడం మాత్రమే అని గుర్తిస్తున్నారా?

**పాఠం - 3 మనం ఏ విధంగా విమోచించబడ్డాము?**

**క్రీస్తు యొక్క సిలువు**

ప్రభువైన యేసు క్రీస్తు మానవజాతికి తమ పాపం నుండి విమోచనను ఏ విధంగా అందించాడు?

ఎఫెసీ 1:7

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

1 పేతురు 1:18-19

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

రోమనులు సిలువ వేయడం ద్వారా మరణ శాసనాన్ని రూపొందించారు, ఇది అత్యల్పులైన నేరస్థులకు విధించే అత్యంత ధారుణంగా హింసిచే విధానం. ఇది అవమానకరమైన మరియు బాధాకరమైనది, చాలా కఠోరం అమలు చేస్తారు. ప్రభువైన యేసును తోటి యూదులైన అనేకమంది ఆయనను తిరస్కరించారు, యేసు క్రీస్తు ప్రభువారి శిష్యులు కూడా ఆయనను విడిచిపెట్టారు, మతపరమైన మరియు ప్రభుత్వపరమైన పెద్దలు యేసుకు తీర్పు తీర్చారని బైబిలు బోధిస్తుంది. యేసును హేళన చేశారు, మరియు కొరడాలతో తీవ్రంగా కొట్టారు - వెలుపలికి కనిపిస్తూ ఉండే లోహపు శకలాలు ఉన్న తోలు కొరడాతో యేసు వీపు మీద కొట్టారు. రోమా సైనికులు ఆయన గడ్డాన్ని పెరికివేశారు, యేసు ముఖం మీద ఉమ్మివేశారు. అప్పుడు వారు యేసు ధరించిన నిలువు లుంగీని తీసి చీట్లు వేసి పంచుకొనిరి.

> **మూలధార సత్యం**
>
> మనం పాపం కారణంగా, మనం దేవునికి చెల్లించ లేని ఋణం అచ్చి యున్నాము. ప్రభువైన యేసు మనలను విమోచించాడు, సిలువ మీద ఆయన తన రక్తాన్ని చిందించడం ద్వారా ఆ పాప ఋణం చెల్లించాడు.

మన సృష్టికర్త ప్రభువైన యేసు సిలువ మీద సజీవంగా వ్రేలాడదీయ బడ్డాడు, అక్కడ యేసు ఆరు గంటల పాటు వేదనతో కూడిన మరణాన్ని అనుభవించాడు. మొదటి మూడు గంటలు సిలువ మీద ఉన్న యేసును అనేకమంది పాదచారులు ఎగతాళి చేశారు, మరికొందరు భయంతో ఏడ్చారు. చివరి మూడు గంటలలో, లోకం యొక్క పాపాలు యేసు మీద మోపబడినందున ఆకాశం చీకటిగా మారింది. ఆ దినముననే, (రెండు వేల సంవత్సరాల క్రితం), మన పాపాలన్నీ యేసు మరణంలోనికి చొప్పించబడ్డాయి (మత్తయి 26:3 - 27:56).

యెషయా 53:3-6 చదవండి. ప్రవచించబడిన మెస్సీయ గురించి యెషయా ప్రవక్త చెప్పిన దానిని క్లుప్తంగా రాయండి.

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

ప్రభువైన యేసు మన పాపముల కోసం సిలువ మీద చనిపోవడానికి ఆరు వందల సంవత్సరాల ముందు ప్రవక్తయైన యెషయా ఈ ప్రవచనాలను చెప్పాడని మీరు విశ్వసించగలరా? ప్రభువైన యేసు మరణం ఈ ప్రవచన నెరవేర్పుగా ఉంది. మరియు ఆయనను నిజమైన రక్షకునిగా చూపుతుంది. యోహాను 19:30 చదవండి. ప్రభువైన యేసు చనిపోవడానికి ముందు చెప్పిన చివరి మాటలు ఏమిటి?

ప్రభువైన యేసు కల్వరి సిలువ మీద విమోచనా కార్యాన్ని సంపూర్తి చేశాడు. ఆయన మరణించిన తరువాత అరిమతయి యోసేపు ఆయన దేహాన్ని ఒక సమాధిలో ఉంచాడు.

అక్కడ యేసు దేహాన్ని మూడు రోజులు ఉంచారు. అయితే మరణానికి ప్రభువైన యేసు మీద అధికారం లేదు.

**ప్రభువైన యేసు పునరుత్థానం**

యోహాను సువార్త 20 అధ్యాయం ప్రకారం, దేవుని కుమారుడు ప్రభువైన క్రీస్తు మృతులలో నుండి తిరిగి లేచాడు. కొరింథీ 15:17 చదవండి. యేసుక్రీస్తు పునరుత్థానం ఎందుకు చాలా ముఖ్యమైనది?.

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

క్రీస్తు పునరుత్థానం లేకుండా, పాప క్షమాపణ గానీ లేదా దేవునితో నిత్యజీవం యొక్క వాగ్దానము ఉండదని కొరింథీయులు అర్థం చేసుకోవాలని అపొస్తలుడైన పౌలు బతిమిలాడాడు.

రోమా 4:25 చదవండి. ప్రభువైన యేసు మృతులలో నుండి ఎందుకు లేపబడ్డాడు?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

**మూలాధార సత్యం**

యేసుక్రీస్తు యొక్క పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి చాలా ప్రాముఖ్యమైనది ఎందుకంటే పునరుత్థానం లేనట్లైతే, యేసు ఒక సాధారణ మనిషి వలె చనిపోయి ఉండేవాడు. దేవుని పిల్లలకు నిత్యజీవపు వాగ్దానము అసలు ఉండేది కాదు, మరియు దేవుడు ఆయన దేవుడుగా ఉండేవాడు కాదు.

ప్రభువైన యేసు తన మరణంలో మన పాపాలను ఆయనే భరించాడు. ఆయన పునరుత్థానం ఆయన నీతిని మరియు దేవునితో నిత్యజీవం యొక్క బహుమతిని వెల్లడి చేసింది. ప్రభువైన యేసు మరణాన్ని జయించాడు, యేసు తాను యోగ్యమైన బలి యాగముగా రుజువుపరచు కొన్నాడు. మరియు దేవుడు తన జీవాన్ని మనకు ప్రత్యామ్నాయంగా అంగీకరించాడు.

**ప్రభువైన యేసు సిలువ శిక్షను తీసుకున్నాడు?**

ఇది ఒక సాధారణ ప్రశ్న. గొర్రెల కాపరియైన దావీదు తన కీర్తనలు ఒకదానిలో దేవుణ్ణి ఈ విధంగానే అడిగాడు. దేవుని ఘనతనూ మరియు శక్తిని మరియు ఆయన సృష్టించిన సమస్తాన్ని పరిశీలించిన తరువాత, దావీదు ఇలా అడిగాడు, "నీవు మనుష్యుని జ్ఞాపకముంచుకోడానికి అతడు ఏపాటి వాడు?" (కీర్తన 8:3-4).

ప్రభువైన యేసు ఇష్టపూర్వకంగా సిలువకు ఎందుకు వెళ్ళాడు?

**రోమా 5:7-8**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

**యోహాను 3:16**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

ఇది అంత సులభంగా ఉండగలదా? అవును ఉంటుంది. ఆయన ప్రేమ యొక్క లోతులను మరియు ఆయన మన మీద నిలిపిన విలువను మనం పూర్తిగా అర్థం చేసుకోలేనప్పటికీ, ఇది దేవుడు మనకు అనుగ్రహించే అపరిమితమైన కృప మరియు కరుణలకు ప్రత్యక్షమైన మరియు శాశ్వతమైన సాక్ష్యం.

## పాఠం - 4 కృప చేత రక్షించబడుట

ఈ లోకం యొక్క పాపాల మీద తన న్యాయమైన తీర్పును విధించడానికి దేవునికి న్యాయమైన ప్రతీ హక్కు ఉంది, అయితే దానికి బదులుగా, దేవునడు తన కృపనూ, మరియు కరుణనూ అందించాడు. ఎఫెసీయులు 2:1-9 చదవండి మరియు మీరు నేర్చుకొన్న సంగతులను సంక్షిప్తపరచండి.

దేవుని కృప మరియు దేవుని కరుణ సంపాదించుకొన్నవి కావు మరియు వాటిని మనం పొందడానికి మనకు అర్హత లేదు. అయితే అవి ప్రభువైన యేసు జీవితం, మరణ పునరుత్థానములలో వ్యక్తీకరించబడ్డాయి. ఇది ప్రతి ఉదయం నూతనమైనదిగా ఉంటుంది మరియు దేవుని ఎడతెగని ప్రేమకు నిరంతర సాక్ష్యంగా ఉంటుంది. దేవుడు మనలను ఎక్కువగా ప్రేమించేలా చేయడానికి మనం ఏమీ చేయలేము మరియు దేవుడు మనల్ని తక్కువగా ప్రేమించేలా చేయడానికీ మనం ఏమీ చేయలేము. దేవుని నుండి మనకు అర్హమైన శాశ్వతమైన ఎడబాటును దేవుని కృప నిలిపివేస్తుంది. క్రీస్తు మరణం మరియు పునరుత్థానం ద్వారా దేవుని కృప మనకు రక్షణ యొక్క ఉచిత బహుమతిని అనుగ్రహిస్తుంది.

**కరుణ** - శిక్ష ద్వారా హాని విధించకుండా సహనం, జాలి లేదా క్షమాపణను ఆచరించడానికి కనుపరచే స్వభావం, శిక్ష విధించకుండా తప్పించడానికి లేదా సహాయం చేయడానికి సుముఖత కరుణ లేదా అనుగ్రహం యొక్క వ్యక్తీకరణగా పరిగణించబడే ఆశీర్వాదం.

**కృప** - అనర్హమైన దైవిక అనుగ్రహం, పునర్జన్మ లేదా పరిశుద్ధపరచబడడం కోసం మానవజాతి మీద కుమ్మరించబడిన దేవుని ఉచిత బహుమతి. యేసు క్రీస్తు యొక్క యోగ్యతల ద్వారా రక్షణ దైవిక ప్రేమ పశ్చాత్తాపపడిన పాపి కోసం క్షమాపణ.

కృప అనేది ఒక బహుమతి, అది మనకు అర్హమైనది కాదు. మరియు కరుణ అనేది మనకు అర్హమైన దానిని పొందుకోవడం కాదు. దేవుడు తన న్యాయమైన తీర్పుకు బదులుగా, దేవుడు అందరికీ రక్షణను అందిస్తున్నాడు.

**రక్షణ అంటే ఏమిటి?**

- **పాపం యొక్క శక్తి మరియు దాని ప్రభావాల నుండి విడుదల**
- **చీకటి మరియు భ్రమ నుండి విముక్తి.**
- **దైవిక తీర్పు నుండి దైవిక రక్షణ.**
- **మరణం మరియు శాశ్వతమైన దుఃఖం నుండి భద్రత**

రోమా 6:23 రక్షణ ఏవిధంగా వివరించబడింది?

రోమా 10:11-13 ప్రకారం ఎవరు రక్షించబడ్డారు?

1 యోహాను 2:2 చదవండి. ఎవరి పాపాల కోసం ప్రభువైన యేసు చనిపోయాడు?

1 తిమోతి 2:4-6 చదవండి. ఎవరిని రక్షించడానికి దేవుడు కోరుకుంటున్నాడు?

___

___

___

ప్రభువైన యేసు క్రీస్తు సమస్త మానవాళి పాపాల కోసం మరణించాడు. మనమందరం ఆయనకు ప్రార్థన చెయ్యాలని, తీర్పు మరియు మరణం నుండి దేవుడు అనుగ్రహించే రక్షణను స్వీకరించాలని దేవుడు కోరుకుంటున్నాడు.

**పాఠం - 5 మనం ఏవిధంగా రక్షించబడతాము?**

రక్షణ స్వీకరించడం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. క్రియల ద్వారా మాత్రమే ఎవరైనా దేవుని అనుగ్రహాన్ని పొందగలరని మరియు ఆయనతో నిత్యజీవాన్ని పొందగలరని అన్ని అబద్ధ మతాలు బోధిస్తున్నాయి. మంచి జీవితాన్ని గడపడం, ఇతరులను ప్రేమించడం మరియు క్రమం తప్పకుండా సంఘానికి వెళ్లడం ద్వారా దేవుడు మనల్ని అంగీకరించడు. ఈ క్రింది లేఖనాల నుండి మీరు నేర్చుకున్నవాటిని వ్రాయండి.

**యోహాను14:6**

___

___

___

___

**అపొ.కా. 4:12**

___

___

___

**1 యోహాను 5:12**

___

___

___

దేవునితో వ్యక్తిగత సంబంధం ప్రపంచానికి అనుగ్రహించబడింది. అయితే ఆయన నిబంధనల మీద మాత్రమే ఇది ఆధారపడి ఉంది. ప్రభువైన యేసు సిలువ మీద చిందించిన రక్తం ద్వారా, ప్రభువైన యేసును విశ్వసించడం ద్వారా మాత్రమే ప్రతి ఒక్కరూ తనతో సన్నిహిత సంబంధాన్ని ఏర్పరచుకునేలా దేవుడు ఏర్పాటు చేశాడు.

**రక్షణ బహుమతిని మనం ఏవిధంగా స్వీకరించగలము?**

దేవుని అద్భుతమైన రక్షణ బహుమతిని స్వీకరించడం గురించి ఈ వచనాలు చెపుతున్న అంశాలను రాయండి. **మార్కు 1:15**

___

___

___

ఈ సమయం వరకు, ధర్మశాస్త్రం మరియు క్రియల ద్వారా ఎవరైనా దేవునితో నిత్యజీవం పొందవచ్చని యూదులు బోధించారు. అప్పుడు ప్రభువైన యేసు పశ్చాత్తాపము అనే పదాన్ని ఉపయోగించాడు. సువార్తలో రక్షణకు ముందు ఈ పదం ఉపయోగించబడినప్పుడు, పశ్చాత్తాపం అంటే ఒకరి ధర్మశాస్త్రం చేత జీవించడం నుండి ఒకని నమ్మకాన్ని మార్చుకోవడం లేదా మంచి

వ్యక్తిగా ఉండటం, ప్రభువైన యేసు క్రీస్తు మీద విశ్వాసం చేత సిలువ ద్వారా రక్షణకు మార్పుచెందడం మోక్షానికి మార్గడం. రక్షణ తరువాత విశ్వాసుల విషయంలో పశ్చాత్తాపం అంటే వారు చేసిన పాపాలకు క్షమాపణ అడగడం. యేసు బోధించిన సువార్తను విశ్వసించడం. అంటే శుభవార్తను విశ్వసించడం అని అర్థం. ఇది ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా మరియు యేసుక్రీస్తు చేసిన కార్యము ద్వారా రక్షణ యొక్క సంతోషకరమైన వర్తమానం. **అపొ.కా. 16:30 – 31**

---

---

---

పశ్చాత్తాపం - (గ్రీకు)
మనసును మార్చుకోవడం

సువార్త యొక్క శుభవార్త యేసుక్రీస్తులో విశ్వసించడం. మనం ఎన్ని పాపాలను జ్ఞాపకం ఉంచుకొన్నప్పటికీ, మన పాపాల విషయంలో ఎంత హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడినప్పటికీ లేదా నాలుగు ఆత్మీయ సూత్రాలను అర్థం చేసుకొనే సామర్థ్యం మనకు ఉన్నప్పటికీ ఇటువంటి క్రియల ద్వారా మనం రక్షించబడలేదు. ఏ వ్యక్తి కూడా పశ్చాత్తాపం చెందడానికి తమ పాపాలు అన్నిటినీ జ్ఞాపకం ఉంచుకోలేరు. లేదా ఆ పాపాల కోసం సిలువ మీద చెల్లించబడిన వెల విషయంలో విచారపు స్థాయిని కూడా చూపించ లేరు. మనం క్రమశిక్షణ కలిగియున్నప్పుడు, దేవుని వాక్యాన్ని అధ్యాయాన్ని చేస్తూ ఉన్నప్పుడు, అందరూ పాపం చేశారని మరియు క్రీస్తు సిలువ ద్వారా రక్షణ అవసరమని మనం నేర్చుకుంటాము మరియు మనం అందరం ఆత్మీయంగా ఎదగడం గురించి మరియు యేసుక్రీస్తు స్వారూప్యంలోనికి మార్చబడడం గురించి నేర్చుకోవాలి. మనము రక్షింపబడడానికీ మరియు యేసుతో నిత్యజీవము అను వరమును పొందడానికి ప్రభువైన యేసు సమస్త కార్యాన్ని ముగించాడు. యేసు క్రీస్తును ప్రభువుగానూ మరియు రక్షకునిగానూ విశ్వసించడం స్వల్పమైన దానిగా చూడకూడదు, లేదా అల్పమైన అంశంగా యెంచకూడదు. ఎందుకంటే అది మన సృష్టి యొక్క ఉద్దేశ్యం మరియు మనం విమోచించబడడంలోని ఉద్దేశం. యేసులో విశ్వాసం ఉంచడం అంటే బైబిలులోని యేసులో విశ్వాసం ఉంచడం అని అర్థం. ఒక వ్యక్తి రూపొందించిన దానిలో విశ్వాసం ఉంచడం కాదు. అనేక మంది మనుష్యులు ప్రభువైన యేసులో విశ్వాసం ఉంచినప్పుడు క్రైస్తవ విశ్వాసం యొక్క లోతైన వేదాంత సూత్రాలను అర్థం చేసుకోలేదు, అయినప్పటికీ వారు ఆ సమయంలో తమ రక్షణ విషయంలో భద్రంగా ఉన్నారు. లోతైన బోధన విశ్వాసం తరువాత వస్తుంది. యేసును ప్రభువుగానూ మరియు రక్షకుడిగానూ విశ్వసించడం. ఎందుకంటే రక్షణ పొందిన తరువాత పరిశుద్ధాత్ముడు లోనికి వచ్చి నివసించడం ద్వారా మాత్రమే వారు ఈ సూత్రాలను తమ జీవితాలలో అర్థం చేసుకోవడం, వాటి ప్రకారం జీవించడం అర్థం చేసుకొంటారు.

**మూలాధార సత్యం**
దేవుడు
అనుగ్రహించే రక్షణ
బహుమతి క్రీస్తులో
విశ్వాసం ఉంచే
అందరికీ వర్తిస్తుంది.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. (యోహాను 3:16),

**నీ రక్షకుడిని స్వీకరించడానికి విశ్వాసంతో కూడిన ఈ చిన్న ప్రార్థన చెయ్యండి:**

ప్రభువైన యేసూ, నీవు దేవుని కుమారుడివని నేను విశ్వసించు చున్నాను. నా పాపాలను క్షమించండి. నా కోసం సిలువ మీద మరణించి నందుకు కృతజ్ఞతలు. నా రక్షకుడిగానూ మరియు ప్రభువుగానూ ఉండండి. నీ కృప మరియు దయ కోసం మరియు నాకు శాశ్వత జీవాన్ని అనుగ్రహించినందుకు వందనాలు. నా జీవితాన్ని నీ ఆధీనంలో ఉంచుకోండి, మరియు నీవు కోరుకునే వ్యక్తిగా మరియు శిష్యుడిగా చేయండి. యేసు నామంలో నేను ప్రార్థిస్తున్నాను. ఆమేన్.

విధించడం (గ్రీకు, క్రినో ) తీర్పు తీర్చడం, ఒక వ్యాజ్యాన్ని పరిశీలించ డానికి మరియు వారి మీద తీర్పును చెప్పడానికి వారిని పిలిపించడం.

నీ సృష్టికర్తకు ప్రియమైనవాడవు/ప్రియమైనదానవు. ఆయన చేత పెంచబడుచున్నాము. ఆయనలో విశ్వాసం ఉంచినప్పుడు మీ గత పాపం నుండి మీరు శుద్ధి చెయ్యబడ్డారు మరియు క్రీస్తు నూతన జీవితంలో నీతిమంతులుగా తీర్చబడ్డారు.

ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు, విశ్వసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాస ముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను (యోహాను 3:18)

**మూలాధార సత్యం**

ప్రభువైన యేసుక్రీస్తులో విశ్వాసం ఉంచినప్పుడు మనం నిత్యజీవాన్ని కలిగియున్నాము.

ప్రభువైన యేసుక్రీస్తులో విశ్వాసం ఉంచని వారి యొక్క పర్యవసానాలను ఏ పదం వివరిస్తుంది?

యేసు క్రీస్తులో విశ్వాసం ఉంచినవారు తీర్పుకు గురికారు అనేది శుభవార్త.

**పాఠం 6 - విశ్వాసుల విషయంలో దీని అర్థం ఏమిటి?**

విశ్వాసులు నీతిమంతులుగా తీర్చబడ్డారు

ఈ క్రింది లేఖన భాగాల నుండి మీరు నేర్చుకొన్న దాని సారాంశాన్ని ఇక్కడ రాయండి.

రోమా 3:23 – 26

____________________________________________________

____________________________________________________

____________________________________________________

అపొ.కా. 13:38 – 39

____________________________________________________

____________________________________________________

____________________________________________________

కొలస్సీ 2:13-14 చదవండి. మన పాపపు ఋణము విషయంలో దేవుడు ఏమి చేసాడు?

____________________________________________________

____________________________________________________

____________________________________________________

**2 కొరింథీ 5:21 ప్రకారం, పాపులైనవారు క్రీస్తుకు సమర్పించు కొన్నప్పుడు వారు ఏమవుతారు?**

**మూలాధార సత్యం**

మన జీవితాలను ప్రభువైన యేసుకు సమర్పించుకొన్నప్పుడు, మన పాపాలు క్షమించబడతాయి, మనం క్రీస్తులో నీతిమంతులముగా తీర్చబడతాము

**సిలువ వద్ద ఏమి జరిగింది?**

**మన పాపములు అన్నీ క్రీస్తు మీద ఉంచబడ్డాయి పరివర్తనలో,**

**ఆయన నీతి మన మీద ఉంచబడింది.**

**నిరపరాధి అయినవాడు మన ప్రాయశ్చిత్తాన్ని చెల్లించాడు. దోషులు విముక్తి పొందారు!**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

విశ్వాసులు తిరిగి జన్మించిన వారుగా ఉన్నారు

యోహాను 3:1-8 చదవండి. దేవుని రాజ్యంలో ప్రవేశించాలంటే ఏం చేయాలని యేసు నికోదేముతో చెప్పాడు?

ఎఫెసీ 2:1-5 చదవండి. తిరిగి జన్మించిన విశ్వాసిలో ఎటువంటి మార్పులు జరుగుతాయి?

**తిరిగి పుట్టడం** - పునరుత్పత్తి, పునరుద్ధరించబడడం, ఆత్మీయ జీవితాన్ని పొందియుండడం

**శాశ్వతం** - నిత్యం, ప్రారంభం లేదా ముగింపు లేకుండా కాలాతీతమైన అనంతమైన వ్యవధి

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

**విశ్వాసులకు శాశ్వత జీవితం యొక్క వరం అనుగ్రహించబడింది**

**యోహాను 3:16 మరియు యోహాను 11:25-26లోని అద్భుతమైన వాగ్దానాల నుండి మీరు ఏమి నేర్చుకుంటున్నారు?**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

**1 యోహాను 5:11-13 చదవండి. తరువాత 12 వ వచనాన్ని మీ సొంత మాటలలో తిరిగి రాయండి..**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

ప్రతి ఒక్కరూ భౌతిక మరణంతో మరణిస్తారనే వాస్తవం కారణంగా మనకు నిత్యజీవం యొక్క బహుమతిని అర్థం చేసుకోవడం కష్టంగా ఉంటుంది. క్రైస్తవులముగా, అనారోగ్యం, వృద్ధాప్యం లేదా ప్రమాదాల వలన మనం భౌతిక శరీరాలు మరణించినప్పటికీ, మన ఆత్మలు అమరత్వం కలిగి ఉంటాయి మరియు ఎప్పటికీ చనిపోవు. నిజానికి, మనం పునరుత్థానం పొందుతాము, మరియు అనారోగ్యానికి, వృద్ధాప్యానికి లేదా మరణానికి లోబడి ఉండని కొత్త పరలోక శరీరం మనకు అనుగ్రహించబడుతుంది!

**మూలాధార సత్యం**

మనం జీవితాలను ప్రభువైన క్రీస్తుకు సమర్పించు కొన్నప్పుడు, నిత్యజీవం అనే ప్రశస్తమైన బహుమానాన్ని ఆయన మనకు అనుగ్రహిస్తాడు

**1 కొరింథీ 15:35-58 నుండి నిత్య జీవితం గురించి మీరు ఏ సత్యాలను నేర్చుకుంటున్నారు?**

మన జీవితాల కోసం దేవుని ప్రణాళిక నిత్యత్వం అంతటా విస్తరించి ఉన్నందున, తాత్కాలిక సంగతులలో నెరవేర్పును పూర్తి చెయ్యడం కోసం ప్రయాసపడడం నిలిపివెయ్యాలి. ఈ లోకంలో మన జీవితాలను ఆశీర్వదించాలని దేవుడు కోరుకుంటున్నాడు, అయితే మన ప్రియ పరలోకపు తండ్రి, మన రక్షకుడైన యేసు క్రీస్తు సన్నిధిలో మన శాశ్వతమైన గమ్యస్థానానికి చేరుకునే వరకు సంపూర్ణ ఆనందం మరియు సంతృప్తి పొందలేము.

**దేవునితో సహవాసం పునరుద్ధరించబడింది**

యోహాను 17:20-23 చదవండి. మరియు విశ్వాసులందరి కోసం ప్రభువు యొక్క ప్రార్థన సారాంశాన్ని రాయండి.

మన పరిశుద్ధ సృష్టికర్తతో సహవాసంలో ఉండడానికి మనం సృష్టించబడ్డాము. మనం ఆయన ఆజ్ఞను ధిక్కరించి ఆయన సన్నిధిలో ఉండేందుకు అనర్హులమయ్యాము. మరణానికి శిక్షతో మనం ఆయన నుండి శాశ్వతంగా యెడబాటు అయ్యాము. ఆయన ప్రేమ కారణంగా, ప్రభువైన యేసు క్రీస్తు సిలువ మీద మన పాపానికి వెల చెల్లించాడు. మనం సజీవులుగా ఉండడానికి ఆయన మరణించాడు. మనం ఆయన నీతిలో నూతన జీవితాన్ని కలిగియుండేలా ఆయన సజీవుడిగా తిరిగి లేచాడు. క్రీస్తు యోగ్యుడు కాబట్టి మనం ఇప్పుడు యోగ్యులం అయ్యాము. మన సృష్టికర్తతో మన సహవాసం పునరుద్ధరించబడింది ఎందుకంటే యేసు క్రీస్తు మరణం మరియు పునరుత్థానం చాలినవిగా ఉన్నాయి.

మీ పట్ల క్రీస్తుకున్న ప్రేమను గురించి, మీ పాపాల కోసం ఆయన బలియాగం మరియు మీతో వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉండాలనే దేవుని కోరికను గురించి ఈ అధ్యాయంలో మీరు నేర్చుకున్న వాటిని తిరిగి తలపోయడానికి కొంత సమయాన్ని తీసుకొండి. మీ విశ్వాసం మీద ఏ పాఠం అత్యంత ముఖ్యమైన ప్రభావాన్ని చూపింది? దానిని వివరించండి

శిష్యునిగా మీరు మీ మార్గంలో మొదటి అధ్యాయాన్ని పూర్తి చేసారు మరియు క్రైస్తవులముగా మన విశ్వాసానికి మూలస్తంభమైన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క సిద్ధాంతపరమైన సత్యాలను నేర్చుకున్నారు. నేను మిమ్మల్ని కొనసాగించమని ప్రోత్సహిస్తున్నాను! తరువాత అధ్యాయంలో, మీ పరలోకపు తండ్రిగా దేవునితో ఒక సంబంధంలో జీవించడం అంటే ఏమిటో మీరు నేర్చుకుంటారు.

# అధ్యాయం 2

# దేవుని పితృత్వం ( తండ్రి – దేవుడు)

తండ్రి అనే పదం వినినప్పుడు మీ మనసుకు ఏది జ్ఞాపకం వస్తుంది? ఈ భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక జీవసంబంధమైన తండ్రి ఉన్నారు, మరియు ప్రతి తండ్రి విశిష్టమైనవారుగా ఉన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరికి తమ తండ్రితో అనుభవం విశిష్టమైనదిగా ఉంటుంది. కొంతమందికి మంచి తండ్రులు ఉంటారు, తమ పిల్లలను బాగా పెంచడం విషయంలో తమ వంతు కృషి చేస్తారు. అజ్ఞానులు, సామర్థ్యం లేనివారు లేదా దేవుడు ఉద్దేశించినట్లుగా పిల్లలను పెంచడానికి ఇష్టత లేని కఠినులైన తండ్రులు కొంతమందికి తెలుసు. తమ పిల్లలను ప్రేమపూరిత నాయకత్వాన్ని ఇవ్వడంలోనూ, తమ పిల్లలకు దేవుని వాక్యం హెచ్చరించిన విధంగా తర్ఫీదును ఇవ్వడంలోనూ అలక్ష్యం చేస్తూ బలహీనంగా లేదా నిష్క్రియాత్మకంగా ఉన్న తండ్రులు మరికొందరికి తెలుసు. కొంతమందికి తమ తండ్రులు పూర్తిగా తెలియదు ఎందుకంటే ఇటువంటి తండ్రులు తమ బాధ్యతను పూర్తిగా విస్మరించారు మరియు వారి కుటుంబాలను విడిచిపెట్టారు. ఈ అధ్యాయంలో, నిజమైన పితృత్వం అంటే ఏమిటో తెలుసుకుందాం.

**పాఠం 1 మన పరలోకపు తండ్రి**

మీ భూసంబంధమైన తండ్రితో మీ అనుభవంతో సంబంధం లేకుండా, ఒకసారి మనం ప్రభువైన క్రీస్తునూ మరియు ఆయన విమోచన కార్యాన్నీ విశ్వసించి, ఆయనను స్వీకరించినప్పుడు, మనము దేవుని చేత దత్తత చేసుకోబడతాము. మరియు ఆయన మన తండ్రి అవుతాడని బైబిలు మనకు నిశ్చయత ఇస్తుంది. మన పరలోకపు తండ్రి పరిపూర్ణమైన తండ్రి, ప్రేమ మరియు సంరక్షణలో ఆయన నమ్మదగినవాడు. తర్ఫీదు ఇవ్వడంలో నైపుణ్యం కలవాడు, జ్ఞానవంతమైన మార్గదర్శి. ఆయన అన్ని సమయాలలో అందుబాటులో ఉండువాడు. మరియు మిమ్మల్ని పరిణతలోనికి వృద్ధి చెయ్యడానికి ఆయన నిశ్చయంగా ఉంటాడని మీరు ఈ అధ్యాయంలో నేర్చుకుంటారు.

దేవుని కుటుంబంలోనికి దత్తత తీసుకొనబడ్డారు. మతపరమైన వర్గాలలో, మానవజాతి అంతా తరచుగా దేవుని పిల్లలుగా సూచించబడతారు. ''మనమంతా దేవుని బిడ్డలం'' అని ఒక కాపరి లేదా ఇతర మత పెద్దలు చెప్పడం మీకు జ్ఞాపకం ఉండే ఉంటుంది. అయితే, మనమందరం దేవుని సృష్టి అయినప్పటికీ, దేవుని పితృత్వం విశ్వవ్యాప్తం కాదని బైబిలు స్పష్టంగా బోధిస్తుంది. దేవుణ్ణి ''తండ్రి" అని పిలవడానికి ఎవరికి హక్కు ఉంది?

> **దత్తత** - ఒకరిని స్వంతంగా తీసుకోవడం లేదా స్వీకరించడం, ఆమోదించడానికి, అంగీకరించడానికి, బిడ్డ, వారసుడు, స్నేహితుడు లేదా పౌరుడిగా సంబంధము లోనికి ఎంపిక ద్వారా తీసుకోవడం

**యోహాను 1:12**

______________________________________________________________________________

______________________________________________________________________________

____________________________________________________________________

**గలతీ 3:26**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________

**ఎఫెసీ 2:18 – 19**

______________________________________________________________________________

______________________________________________________________________________

**తప్పిపోయిన కుమారుని కథలో తండ్రిగా దేవుని హృదయం యొక్క స్పష్టమైన చిత్రపటాన్ని లేఖనాలు మనకు తెలియచేస్తున్నాయి. లూకా 15:11-24 చదవండి.**

**కుమారుడు బుద్ధి తెచ్చుకొన్నప్పుడు, అతనికి తన తండ్రి (17వ వచనం) గురించి ఏమి జ్ఞాపకం వచ్చింది?**

______________________________________________

______________________________________________

**కుమారుడు తన తండ్రిని ఏవిధంగా చేరుకోవాలని ప్రణాళిక వేశాడు (వచనాలు 18-19)?**

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

**తండ్రి తన కుమారుడిని ఏ విధంగా స్వీకరించాడు?**

**(వచనాలు 20-24)**

**పరలోకపు తండ్రికి మనపట్ల ఉన్న ప్రేమ యొక్క లోతు అపరిమితమైనది. దేవుని కుటుంబంలో దత్తత తీసుకోబడిన సభ్యులముగా, మనం ఆయన అంతులేని ప్రేమనూ, సహనాన్ని, మరియు దయను స్వీకరిస్తున్నాము.**

______________________________________________

______________________________________________

**కీర్తన 71:6**

______________________________________________

______________________________________________

**యెరిగిన తండ్రి**

**మన పరలోకపు తండ్రి మన సృష్టికర్త కూడా, కాబట్టి, ఆయన మనలో ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగానూ మరియు వివిష్టమైన విధంగా యెరుగును. మరియు దేవుడు మనలను అర్థం చేసుకుంటాడు. దేవుని అంతరంగ జ్ఞానం గురించి అనేక కీర్తనలు వ్రాసాడు. ఈ క్రింది వాక్యములను సంక్షిప్తపరచండి. దేవుని గురించి ఎంత ఎక్కువగా యెరుగుదురు?**

> **మూలాధార సత్యం**
>
> తమ జీవితాలను క్రీస్తుకు అప్పగించిన వారు మాత్రమే దేవుణ్ణి తమ తండ్రి అని సరిగ్గా సంబోధించగలరు. దేవుడు మనలను విమోచించుటకు, మన పాపములను క్షమించుటకు మరియు మనలను తన స్వంత పిల్లలుగా స్వీకరించుటకు తన కుమారుని పంపెను.

**కీర్తన 103:13-14**

______________________________________________

______________________________________________

**కీర్తన 139:1 – 6**

______________________________________________

______________________________________________

**కీర్తన 139:7-12**

______________________________________________________________________________

______________________________________________________________________________

**కీర్తన 139:13-18**

______________________________________________________________________________

______________________________________________________________________________

నీవు పుట్టకముందే దేవుడు నిన్ను యెరుగును, నీ తల్లి గర్భంలో నిన్ను ప్రత్యేకంగా రూపొందించాడు. ఆయన మీ తల్లిదండ్రులను ఎన్నుకున్నాడు మరియు మీ జీవితంలో సంతోషకరమైన లేదా కఠినమైన పరిస్థితులను దేవుడు నిర్దేశించాడు. మీరు దేవుణ్ణి అంగీకరించినా లేదా అంగీకరించకపోయినా, దేవుడు మిమ్మల్ని గమనించాడు, మిమ్మల్ని తన వైపుకు ఆకర్షించుకొన్నాడు. దేవుడు మీ సృష్టికర్త, మీరు దేవుణ్ణి యెరుగక ముందే మీరు దేవునికి తెలుసు మరియు మీ గురించి మీకు తెలిసిన దానికంటే మీ విషయం ఆయనకు బాగా తెలుసు.

**తర్ఫీదు ఇచ్చు తండ్రి**

ప్రేమగల తండ్రిగా, తన పిల్లలు బలంగానూ, ఆరోగ్యంగానూ, పరిణతి చెందిన వ్యక్తులుగా వృద్ధి చెందాలని దేవుడు కోరుకుంటున్నాడు. ఆయన స్వభావాన్ని ప్రతిబింబించాలనీ, శక్తి మరియు మార్గదర్శకత్వం కోసం ఆయన మీద ఆధారపడాలని ఆయన కోరుకుంటున్నాడు. క్రీస్తు వద్దకు రావడానికి ముందు, మనం ఆత్మీయ అనాథలుగా ఉన్నాము. దేవుని నుండి స్వతంత్రులుగా ఉన్నాము, స్వీయ-కేంద్రీకృతులుగానూ మరియు పాపాత్మకమైన ప్రవర్తనలో మునిగిపోయే అలవాటు కలిగి ఉన్నాము. యేసు క్రీస్తును అంగీకరించిన తరువాత, మనము దేవుని కుటుంబములోనికి దత్తత తీసుకోబడ్డాము మరియు ఆయన ద్వారా నూతన జీవితాన్ని మనం పొందాము. అయితే నూతనంగా జన్మించిన క్రైస్తవులముగా, మన స్వంత శక్తి మీద ఆధారపడి, మన స్వంత మార్గంలో క్రియలు జరిగించడానికే మనం ఇప్పటికీ అలవాటుపడ్డాము. మనం ఎంత స్వతంత్రులుగా ఉన్నామో, మనం ఎంతటి పాపాత్ములమో, అజ్ఞానులమో మనకు తెలియదు. అయితే దేవుడు తన అనంతమైన జ్ఞానంలో మన ప్రతి ఒక్కరి జీవితంలో ఈ విషయాలను ఏవిధంగా బయలుపరచాలో ఆయనకు తెలుసు.

దేవుడు మనలో ప్రతి ఒక్కరినీ సన్నిహితంగా యెరుగును. మనకు ఏది గొప్ప ఆనందాన్ని ఇస్తుందో మరియు ఏది లోతైన దుఃఖాన్ని తెస్తుందో ఆయనకు తెలుసు. మనలో ఉన్న ప్రత్యేక స్వభావాలను-మన వ్యక్తిత్వంలోని బలహీనతలు, బలాలు మరియు పరిమితులను ఆయన అర్థం చేసుకుంటాడు. మనలను ప్రలోభపెట్టే శోధనలు కూడా ఆయనకు తెలుసు. జ్ఞానవంతుడైన తండ్రిగా, దేవుడు మన వ్యక్తిగత జీవితాలలో తన చిత్తాన్ని జరిగిస్తున్నప్పుడూ, మనలో ప్రతి ఒక్కరు ఆత్మీయంగా పరిణతి చెందడానికి ఆయన తర్ఫీదు ఇస్తున్నప్పుడు దేవుడు అన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటాడు.

| |
|---|
| పరివర్తన చెందడం - ఒక రూపంలో నుండి మార్పు చెందడం, స్వభావం, తత్వం, హృదయం, లేదా పోలికనుండి మార్పు, మతాంతీకరణ చెందడం |

దేవుడు మనలను మనము ఉన్న విధముగా మనలను ప్రేమిస్తున్నాడు. అయితే ఆయన మనలను విడిచిపెట్టలేనంతగా దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు. 2 కొరింథీ 3:18 మన స్వరూపము గురించి ఏమి చెపుతుంది?

______________________________________________________________________________

______________________________________________________________________________

దేవుడు తన దత్తత తీసుకున్న పిల్లలకు తర్ఫీదు ఇవ్వడానికి, వారికి బోధించడానికి మరియు వారిలో కుటుంబ స్వరూపాన్ని కలిగించడానికి

ఒక నూతన కార్యాన్ని ప్రారంభిస్తాడు. తన పిల్లలు తన పరిశుద్ధతలో పాలుపంచుకోవాలనీ మరియు దేవుని కుమారుని పోలికగా మార్చబడాలనీ దేవుడు కోరుకుంటున్నాడు.

## పాఠం 2 పరివర్తన కోసం దేవుని సాధనాలు

మట్టిని ఒక అందమైన పాత్రగా తీర్చిదిద్దడానికి మరియు ఒక రూపంలోనికి తీసుకొని రావడానికి కుమ్మరి తన చేతులనూ, ప్రత్యేకమైన పనిముట్లను వాడిన విధముగా దేవుడు మన జీవితాలను రూపొందించడానికీ మరియు వాటిని మలచడానికి తన చేతులనూ మరియు ఉపకరణాలను ఉపయోగిస్తాడు. మృదువైనదీ, దృఢమైన ఆయన స్పర్శకు మనం లోబడినట్లయితే, అంతర్గత బలం మరియు ఆంతరంగిక అందం కలిగిన వ్యక్తులనుగా దేవుడు మనలను మారుస్తాడు. తన పరివర్తన ప్రక్రియలో దేవుడు మూడు ప్రాథమిక సాధనాలను ఉపయోగిస్తాడు: బైబిలు, శోధనలు, మరియు కష్టాలు మరియు ఇతర మనుష్యులు.

**బైబిలు**

మనం మన విశ్వాసం యొక్క మూలాధార సత్యాలను నేర్చుకొంటాము మరియు జ్ఞానం, పరిజ్ఞానం, అనుదినం దేవుని వాక్యాన్ని చదవడం ద్వారా విశ్వాసంలో ఎదుగుతాము .

కీర్తన 119:105 దేవుని వాక్యం ___________________________

హెబ్రీ 4:12. దేవుని వాక్యం ___________________________

యిర్మీయా 23:29 దేవుని వాక్యం. ___________________________

యోబు 23:12. దేవుని వాక్యం _____________________

ఎఫెసీ 5:26. దేవుని వాక్యం పరిశుద్ధ పరుస్తుంది మరియు

1 పేతురు 2:2. దేవుని వాక్యం _______________________కంటే అధికంగా దాచుకొనదగినది.

**నిలిచియుండడం**

భరించడం, లోబడి యుండడం, విడిచి పెట్టకుండా సహించదానికి కొనసాగడం, స్థిరంగా నిలిచియుండడం లేదా నిలకడగా ఉండడం

యోహాను 5:38-40 చదవండి. దేవుడు మతపరమైన యూదులను ఎందుకు గద్దించాడు?

______________________________________________________________________________

______________________________________________________________________________

నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమపరచబడును, ఇందువలన మీరు నా శిష్యులగుదురు (యోహాను 15:7-8).

ప్రభువు శిష్యులు ప్రభువులోనూ మరియు ప్రభువు వాక్యములోనూ నిలిచియుండాలని అంటే ప్రభువు బోధలో మునిగిపోయి ఉండాలని మాటలలో కట్టుబడి ఉండమని-ప్రభువు బోధనలో నిమగ్నమై ఉండాలని ప్రభువు ఆదేశించాడు. మనం కేవలం కర్తవ్య భావంతో వాక్యాన్ని చదవడం లేదా బైబిలు జ్ఞానాన్ని సంపాదించుకోవడం కాదు. మన లక్ష్యం ప్రభువైన యేసునూ మరియు మన పట్ల యేసు చిత్తాన్ని సన్నిహితంగా తెలుసుకొంటూ యేసు ఆజ్ఞలను పాటించాలని ఉండాలి. మనం యేసు వాక్యంలో నిలిచి ఉన్నప్పుడు, మన కోరికలు యేసును చూపించడం ప్రారంభిస్తాయి, మనం వేటి కోసం అడగాలో అవి బయలుపరుస్తాయి. ఫలితంగా మన జీవితాలు మన పరలోకపు తండ్రిని మహిమపరుస్తాయి.

**మూలాధార సత్యం**

దేవుని వాక్యం చాలా శక్తివంతమైన సాధనం, మన జీవితాలను మార్పు చెయ్యడానికి దేవుడు దానిని వినియోగిస్తున్నాడు

**శోధనలు మరియు కష్టాలు**

**మన శ్రమలు మరియు కష్టమైన పరిస్థితులు గురించి దేవుని వాక్యం ఏమి చెపుతుంది?**

**యాకోబు 1:2-4**

___

___

**1 పేతురు 1:6-7**

___

___

**కీర్తనలు 66:10-12**

___

___

మన స్వాతంత్ర్యాన్ని బయలుపరచడానికీ, మన అవినీతిని బహిర్గతం చేయడానికీ, మనకు పాఠాలు బోధించడానికి, మన విశ్వాసాన్ని పరిణత చెందించడానికీ మరియు ఆత్మీయ సమృద్ధి గల ప్రదేశానికీ మనలను తీసుకొని రావడానికి మన పరలోకపు తండ్రి మన కష్టాలను అనుమతిస్తాడు. మన శోధనల సమయంలో, మనం ఆయన కృప, ప్రేమ మరియు మృదువైన సంరక్షణలో విశ్రాంతి తీసుకోవాలి. మనం దేవుని దృక్కోణాన్ని స్వీకరించకపోయినట్లయితే, మనం ఆయన క్రమశిక్షణలను తిరస్కరిస్తాము మరియు మనలను విచ్ఛిన్నం చేయడానికి మన జీవిత కష్టాలను అనుమతించేవారంగా ఉంటాము.

**మూలాధార సత్యం**

మనం ఇష్టత చూపించినట్లయితే, దేవుడు దేవుని కుమారుడైన యేసు క్రీస్తు స్వారూప్యంలోనికి మార్పు చెయ్యడానికి మన శోధనలను వినియోగిస్తాడు

మీ జీవితంలో, ప్రస్తుతంలో గానీ లేదా గతంలో గానీ, మిమ్మల్ని ఆయనకు దగ్గరగా తీసుకురావడానికి కష్టమైన లేదా బాధాకరమైన పరిస్థితులను ప్రభువు ఉపయోగించిన ఒక పరిస్థితిని జ్ఞాపకానికి తెచ్చుకోండి.

**ఇతర మనుషులు**

నిరుత్సాహపరిచే అనుభవాల ద్వారా, ఆయన మీద మాత్రమే మనం విశ్వాసాన్ని ఉంచడంలో మనకు బోధించడానికి దేవుడు మనుషులను ఉంచుతాడు. ఈ క్రింది వచనాలలో ఇతర వ్యక్తుల గురించి మీరు ఏమి తెలుసుకుంటారు?

**సామెతలు 27:17**

___

___

**రోమా 1:11-12**

___

___

**కీర్తనలు 41:9-12**

___

___

**2 తిమోతి 4:16 – 17**

___

___

**నీ విశ్వాసంలో నిన్ను ప్రోత్సహించడానికి దేవుడు నీ జీవితంలో ఎవరిని ఉంచాడు?**

______________________________________________________________________________

______________________________________________________________________________

నీ జీవితంలో నువ్వు ఓర్పుతోనూ, ప్రేమ కలిగి యుండాలని ఎవరు నిన్ను సవాలు చేస్తారు?

______________________________________________________________________________

______________________________________________________________________________

## పాఠం 3 - దేవుని క్రమశిక్షణ

మీరు క్రమశిక్షణ అనే పదం గురించి ఆలోచించినప్పుడు, ఏమి జ్ఞాపకం వస్తుంది? ఇది సాధారణంగా ప్రేమ మరియు సంరక్షణల ఉత్తేజకరమైన భావాలను కలిగించే పదం కాదు. క్రమశిక్షణతో మన అనుభవాలు చాలా వరకు నిరాశ చెందినా లేదా కోపంతో ఉన్న తల్లిదండ్రుల చర్యలతో జతచేయబడతాయి. క్రమశిక్షణ కష్టంగా అసౌకర్యంగా మరియు కొన్నిసార్లు బాధాకరమైనదిగా కూడా ఉంటుంది. ఇది మనం చాచిన చేతులతో స్వీకరించే విషయం కాదు. అయినప్పటికీ, దేవుడు మనలను క్రమశిక్షణలో ఉంచుతాడని బైబిలు చెపుతుంది.

> క్రమశిక్షణ బోధించడం స్వీయ నియంత్రణలో లేదా విధేయతలో తర్ఫీదు ఇవ్వడం, ఉపదేశం మరియు అభ్యాసం ద్వారా వృద్ధి చెయ్యడం

దేవుని క్రమశిక్షణ గురించి బోధించడం ప్రత్యేకముగా ప్రజాదరణ పొందలేదు. అనేక మంది మనుష్యులు దేవుని ప్రేమ మరియు క్షమాపణల మీద తమ దృష్టిని పెడతారు- ఇవి మనకు మంచి అనుభూతిని కలిగించే దేవుని లక్షణాలు. అయితే ప్రేమగల మన పరలోకపు తండ్రి మనలను మంచిగా భావించే అనుభూతిలో ఉంచడంలో ఎల్లప్పుడూ ఆసక్తి చూపడు. మనం కూడా దేవుని దైవికి లక్షణాలతో మంచిగా మారాలని ఆయన కోరుకుంటున్నాడు.

హెబ్రీ 12:5-11 చదవండి.

______________________________________________________________________________

______________________________________________________________________________

ప్రభువు ఎవరిని శిక్షిస్తాడు? (6వ వచనం)

______________________________________________________________________________

______________________________________________________________________________

ఈ క్రమశిక్షణ దేనిని రుజువు చేస్తుంది? (వచనం 8)

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

ఆయన మనలను ఎందుకు క్రమశిక్షణ చేస్తాడు? (10వ వచనం)

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

క్రమశిక్షణ ఏ ఫలితాన్ని ఇస్తుంది? (11వ వచనం)

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

దేవుడు ఆయనకు ప్రీతిపాత్రంగా ఉండని ఆలోచనలు, దృక్పథాలు మరియు క్రియలనూ సహనంతోనూ మరియు పట్టుదలతోనూ శుద్ధి చేస్తాడు, వాటి స్థానంలో "నీతి యొక్క సమాధాన ఫలాలను" ఇస్తాడు.

గలతీ 5:22 - 23 చదవండి మరియు దేవుడు మన జీవితాలలో కలుగ చేయాలనుకుంటున్న ఫలాల జాబిత తయారు చేయండి.

______________________________________________________________________________

______________________________________________________________________________

**ఫిలిప్పీ 1:6 సంక్షిప్త పరచండి.**

______________________________________________________________________________

______________________________________________________________________________

దేవుడు తన మంచి ఫలాలను ఉత్పత్తి చేయడంలో మీ జీవితాన్ని మారుస్తాడని మీకు నిశ్చయత ఉంది. ఆయన మిమ్ములను ఆయన స్వరూపములోనికి మార్చడానికి చురుకుగా కార్యం చేస్తున్నాడు. అయితే మీరు అర్థం చేసుకోవాలి, ఆయన తన కార్యాన్ని చేస్తున్నప్పుడు మీరు నిర్లక్ష్యంగా ఉండకూడదు. పరివర్తన చెందడానికి ఆయన క్రమశిక్షణను చురుకుగా స్వీకరించడం మరియు దానికి సమర్పించుకోవడం మీ బాధ్యత.

మనుష్యులలో పరివర్తన కలిగించడానికి దేవుని సాధనాలు బైబిలు, శోధనలు మరియు కష్టాలు మరియు మనుష్యులు దేవుని విశ్వసించిన వారిలో పరిశుద్ధాత్మ నివసించడం కారణంగా క్రీస్తు వలే ఉండడంలో మన కొరత, ఆయన చిత్తం పట్ల మనకున్న అజ్ఞానం మరియు దేవుని నుండి మనం చూపుతున్న స్వతంత్రతను బయలుపరుస్తాయి. దేవుని ప్రేమపూర్వక స్వభావాన్ని ప్రతిబింబించని విధంగా మీరు ప్రవర్తించిన సమయాన్ని మీరు జ్ఞాపకం చేసుకోగలరా? బైబిలు చదివేటప్పుడు లేదా సందేశాలను వింటునప్పుడు మీరు దోషిగా ఉన్నారనే ఒప్పుదల మీకు కలిగిందా? శోధనకూ లేదా ఒక వ్యక్తికి పాపాత్మకమైన రీతిలో ప్రతిస్పందించిన తరువాత పరిశుద్ధాత్మ దేవుడు మిమ్మల్ని దోషిగా ఒప్పించినట్లుగా మీరు ఎప్పుడైనా భావించారా?

దేవునికి మీ గురించి సంపూర్ణంగా తెలుసు మరియు మీ జీవితంలోని అన్నీ విభాగాలను గురించి దేవునికి తెలుసు.దేవుడు మనలో పరివర్తన కలిగించడం సంపూర్తి చెయ్యలేదు. అయితే పరివర్తనను అనుభవించాలంటే, మీరు దేవుని పరివర్తన పద్ధతులను అంగీకరించాలి. దేవుడు తన పరివర్తన సాధనాల ద్వారా మీ పాప స్వభావాన్ని బహిర్గతం చేస్తున్నప్పుడు, మీరు దేవుని వద్ద మీ పాపాన్ని ఒప్పుకోవాలి, ఆయన క్షమాపణ కోసం అడగాలి మరియు మీరు ఎవరి విషయంలో పాపం చేసారో వారి నుండి క్షమాపణ కోరాలి. దేవుని క్రమశిక్షణతో సహకరించడం అంటే ఇదే మరియు మీరు దేవుడు కోరుకునే పరివర్తననూ మరియు ఆత్మీయ వృద్ధిని అనుభవించడానికి ఏకైక మార్గం. ఇది చురుకుగా పాల్గొనడం.

**1 యోహాను 2:6 మరియు ఎఫెసీ 5:1-7 నుండి మీరు ఏమి నేర్చుకొంటున్నారు?**

______________________________________________________________________________

______________________________________________________________________________

మీ జీవితంలోని (ఆలోచనలు, మాటలు లేదా క్రియలు) క్రీస్తును పోలి ఉండని విభాగాలు ఏమైనా ఉన్నాయా? దేవుని పరివర్తన సాధనాల ద్వారా మీలో క్రీస్తు స్వరూపం లేకపోవడం వెల్లడి అయినందున, అటువంటి పరిస్థితిని మీరు పశ్చాత్తాపం, ప్రార్థన, వాక్యాన్ని అధ్యయనం చేయడం మరియు జవాబుదారీతనాన్ని వెదకడం అనే వాటి ద్వారా ఆ స్థితిని చురుకుగా చంపివెయ్యాలి.

**రోమా 12:1-2 మరియు ఎఫెసీ 5:17 నుండి మీరు ఏమి నేర్చుకొంటున్నారు?**

______________________________________________________________________________

______________________________________________________________________________

మీ జీవితంలోని అన్ని విభాగాలలో (దేవునితో మీ వ్యక్తిగత సంబంధం, మీ జీవిత భాగస్వామితో సంబంధం, మీ పిల్లలతో సంబంధం, మీ కుటుంబం మరియు స్నేహితులు, మీ ఆర్థిక వనరులు మరియు ఇతరులతో మీ సంబంధం) దేవుని చిత్తం ఏమిటో మీకు తెలుసా? మీ అజ్ఞానం వెల్లడి అయినందున, మీరు పశ్చాత్తాపం, ప్రార్థన, వాక్యాన్ని అధ్యయనం చేయడం మరియు మీకు సహాయం చేయడానికి ఒక శిష్యుడిని కనుగొనడం ద్వారా మీ జీవితంలోని అన్ని విభాగాలలో శ్రేష్టమైనదీ మరియు పరిపూర్ణమైనదీ అయిన ఆయన చిత్తం యొక్క జ్ఞానాన్ని క్రియాశీలకంగా వెదకాలి.

**రోమా 6:1-4; యాకోబు 1:22-25 మరియు 1 పేతురు 1:13-16 నుండి మీరు ఏమి నేర్చుకొంటున్నారు?**

____________________________________________________________________________

____________________________________________________________________________

మీరు దేవుని అధికారానికి వినయంతో లోబడుతూ ఉన్నారా లేదా భక్తిహీనమైన ప్రవర్తనను మరియు అవిధేయతను కొనసాగిస్తున్నారా? మీరు చూపించడం లేదా చూపించకపోవడం లేదా అనే దాని మీద మీ స్వంత షరతులను నిలుపుతున్నారా? దేవుని నుండి మీ స్వాతంత్ర్యం దేవుని పరివర్తన సాధనాల ద్వారా వెల్లడి చేయబడినందున, మీరు పశ్చాత్తాపం ద్వారా దేవుని అధికారానికి క్రియాశీలకంగా సమర్పించుకోవాలి. మరియు విధేయతతో జీవించడానికి వినయం మరియు శక్తి కోసం దేవుణ్ణి అడగాలి. జవాబుదారీతనం కోరడం కూడా సహాయకరంగా ఉంటుంది.

2 పేతురు 1:5-9 చదవండి మరియు మీరు నేర్చుకున్న వాటిని సంక్షిప్త పరచండి.

____________________________________________________________________________

____________________________________________________________________________

మీ పరివర్తనకు సమయం పడుతుంది, అయితే దేవుడు మంచి వాడు, సహనశీలి మరియు నమ్మకమైన తండ్రి. దేవుడు మీలో ప్రారంభించిన కార్యమును సంపూర్తి చేస్తానని వాగ్దానం చేస్తాడు. అయితే, మీరు దేవుని క్రమశిక్షణకు లోబడిపోవడానికి నిరాకరిస్తే, మీరు దేవుని కొరడాల కోసం అడుగుతున్నారు.

| |
|---|
| కొరడాతో శిక్షించడం, శిక్షించడం లేదా కఠినంగా బాధించడం, సరిదిద్దే ఉద్దేశం కోసం పాపములు లేదా పొరపాటుల విషయంలో దండించడం |

హెబ్రీ 12:6 చదవండి. దేవుడు తన పిల్లలను ఎందుకు శిక్షిస్తాడు మరియు ఎందుకు కొరడాతో కొట్టాడు?

____________________________________________________________________________

దేవుడు నిన్ను నిష్కారణంగా ప్రేమిస్తున్నాడు మరియు మిమ్ములను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాడు. అయితే మీరు దేవుని క్రమశిక్షణను స్వీకరించడానికి ఇష్టపడకపోయినట్లయితే, దేవుడు మీకు ఇవ్వాలనుకున్న ఆనందం మరియు సమాధానం మీకు ఉండదు. బదులుగా, నిరాశ, భయం, అసంతృప్తి, అసంపూర్ణత మరియు సందేహాలను మీరు అనుభవిస్తారు. మీ జీవితం ఆత్మ యొక్క ఫలాలను కలిగి ఉండదు మరియు శరీరం యొక్క ఫలాలను ఫలించడం ప్రారంభమవుతుంది. గలతీ. 5:19 - 21 చదవండి మరియు ఈ భాగంలో మీకు ప్రత్యేకంగా కనిపించే శరీర ఫలాలను కొన్నింటిని జాబితా చేయండి.

____________________________________________________________________________

____________________________________________________________________________

మనం దేవుని కొరడాను అనుభవించినప్పుడు, ఆ బాధ విషయంలో ఇతర వ్యక్తులను గానీ లేదా మన క్లిష్ట పరిస్థితులను గానీ నిందించడం సహజం. ఇది సాతాను నుండి లేదా మన నుండి వచ్చిన అబద్ధం, కాబట్టి దేవుని క్రమశిక్షణకు లోబడి యుండడానికి మన తిరుగుబాటు విషయంలో వ్యక్తిగత బాధ్యత తీసుకోవడాన్ని తప్పిస్తాము. తన పిల్లలను శిక్షించడం దేవునికి సంతోషాన్ని కలిగించదు, అయితే మనం యథార్థంగా ఉన్నట్లయితే, కొన్నిసార్లు మనలను లోబడేలా ప్రేరేపించడానికి మనకు కొంత బాధ అవసరమని మనం అంగీకరించవచ్చు. మీ గమనాన్ని తన వైపుకు తిప్పుకోడానికీ మరియు దేవుడు మీలో ప్రారంభించిన కార్యమును సంపూర్తి చేయడానికి మీ పరలోకపు తండ్రి మిమ్మల్ని చాలినంతగా ప్రేమిస్తున్నాడని ఆదరణ కలిగియుండండి.

## పాఠం 4 - దేవుని మృదు సంరక్షణ వాగ్దానాలు

మన పరలోకపు తండ్రి తనకు సంపూర్తిగా విధేయులై సమర్పించు కొనిన జీవితానికి పూర్తి బాధ్యత వహించడానికి/ తీసుకోడానికి దేవుడు సిద్ధంగా ఉన్నాడు. ఆయన శ్రద్ధతో కూడిన ఆసక్తితో మనము చుట్టుముట్టబడినాము.

కీర్తన 91:4. మనకు పైగా దేవుడు ________________________________

ద్వితీ 33:27. మన క్రింద దేవుడు ______________________________

కీర్తన 34:7. మన చుట్టూ _________________________________ఉన్నాయి

ఫిలిప్పీ 4:6-7. మన హృదయాలు మరియు మనస్సులు ___________________చేత భద్రపరచబడి యున్నాయి.

మన పరలోకపు తండ్రి నుండి మనకు లభించే ప్రేమ మరియు సంరక్షణ, దేవుని సన్నిధి, దేవుని ఏర్పాటును మరియు దేవుని కాపుదలను మనకు అందిస్తాయనడానికి దేవుడు చేసిన వాగ్దానాలలో స్పష్టమవుతుంది.

**మూలాధార సత్యం**

ఆయన తన మృదువైన సంరక్షణలో మన పరలోకపు తండ్రి ఎల్లప్పుడూ మనతో ఉంటాడు.

**దేవుని సన్నిధి యొక్క వాగ్దానం**

దేవుని స్థిరమైన సామీప్యత గురించి మీరు నేర్చుకున్న వాటిని క్లుప్తంగా వ్రాయండి.

కీర్తన 23:4

______________________________________________________________________________

______________________________________________________________________________

కీర్తన 121:1-5

______________________________________________________________________________

______________________________________________________________________________

కీర్తన 139:7-10

______________________________________________________________________________

______________________________________________________________________________

దేవుని పిల్లలుగా, మనం ఎప్పుడూ ఒంటరిగా లేము. మన తండ్రి ఎల్లప్పుడూ జాగ్రత్తగా చూస్తున్నాడు మరియు దేవుడు ఎల్లప్పుడూ సమీపంలో ఉంటాడు.

**దేవుని ఏర్పాటు యొక్క వాగ్దానం**

దేవుణ్ణి మీ ప్రదాతగా విశ్వసించడం గురించి ఈ క్రింది వచనాలు మీకు ఏమి బోధిస్తాయి?

మత్తయి 6:25 – 26

______________________________________________________________________________

______________________________________________________________________________

రోమా 8:32

______________________________________________________________________________

______________________________________________________________________________

ఫిలిప్పీ 4:19

______________________________________________________________________________

______________________________________________________________________________

మత్తయి 7:7-11 చదవండి. 11వ వచనం ప్రకారం, అడిగే వారికి తండ్రి ఎలాంటి వరాలను అనుగ్రహిస్తాడు?

______________________________________________________________________________

______________________________________________________________________________

దేవుడు తన పిల్లలకు మేలైన వరాలు మాత్రమే ఇస్తాడు. దేవుని ప్రేమ మరియు జ్ఞానం నుండి, దేవుడు తరచుగా మనం అడిగేవాటిని నిలిపివేస్తాడు మరియు బదులుగా మనకు ఉత్తమమైనదని తనకు తెలిసిన వాటిని అనుగ్రహిస్తాడు. మనం దేవుని మార్గాలను అర్థం చేసుకోకపోయినప్పటికీ, దేవుని మంచితనం మరియు జ్ఞానాన్ని విశ్వసించే అవకాశాలు ఇవి.

మత్తయి 6:24 - 34 చదవండి. దేవుడు ఆకాశ పక్షులను, పొలాలలోని గడ్డిని శ్రద్ధగా చూసుకొన్నట్లయితే, దేవుడు తన ప్రియమైన పిల్లలను ఖచ్చితంగా చూసుకుంటాడని మనం విశ్వసించాలి. ఈ తాత్కాలిక విషయాల గురించి చింతించవద్దని మనము ఆజ్ఞాపించ బడ్డాము. 32వ వచనంలో, ఇది అంతా అన్యజనుల చింత అని మనం నేర్చుకుంటాము, ఇది దేవుణ్ణి ఎరుగని వారిని సూచిస్తుంది.

మీకు ప్రస్తుతం ఏమైనా ఆందోళనలు, చింతలు లేదా శ్రద్ధలు ఉన్నట్లయితే అవి ఏమిటి?

________________________________________________________

________________________________________________________

మత్తయి 6:33 ప్రకారం, చింతించుటకు నివారణ ఏమిటి?

________________________________________________________

________________________________________________________

మనం దేవుణ్ణి వెదకాలి మరియు ఆయనతో మన వ్యక్తిగత సంబంధాన్ని మన మొదటి ప్రాధాన్యతగా చేసుకోవాలి. దేవునికి ప్రతీదానిని అప్పగించడం మరియు అన్ని విషయాలలో దేవుణ్ణి విశ్వసించే అలవాటును పెంపొందించుకోవడం ద్వారా, చింతించే పాపపు అలవాటును అధిగమించడానికి దేవుడు మనకు సహాయం చేస్తాడు.

| మూలాధార సత్యం |
|---|
| ఆయన మృదువైన సంరక్షణలో మన పరలోకపు తండ్రి మన అవసరాలన్నిటినీ తీరుస్తాడు. |

**దేవుని భద్రత యొక్క వాగ్దానం**

భయపడవద్దు అని బైబిలులో 365 ఆజ్ఞలు ఉన్నాయి. సర్వ శక్తిమంతుడైన దేవుని పిల్లలముగా, మనం దేవునిలో సురక్షితంగా విశ్రాంతి తీసుకోవచ్చు. ఈ క్రింది లేఖనాల నుండి దేవుని భద్రతను గురించి మీరు ఏమి నేర్చుకొంటున్నారు?

యెషయా 54:17

________________________________________________________

________________________________________________________

కీర్తన 91:1-12

________________________________________________________

________________________________________________________

కీర్తన 121:5-8

________________________________________________________

________________________________________________________

మన పరలోకపు తండ్రి తన క్రమశిక్షణ, కాపుదల మరియు ఏర్పాటు గురించి మనకు నిశ్చయత ఇవ్వడానికి దేవుని వాక్యంలో చాలా వచనాలను మనకు చెప్పాడు. మనం విశ్వాసంతో ప్రతిస్పందించాలి, మన జీవితాలను మరియు మన ఆందోళనలన్నింటినీ దేవుని సంరక్షణకు అప్పగించాలి. దేవుని మహిమ, శక్తి మరియు సార్వభౌమాధికారం ఆయన సృష్టిలో ప్రదర్శించబడియుండగా

| మూలాధార సత్యం |
|---|
| **ఆయన మృదువైన సంరక్షణలో మన పరలోకపు తండ్రి మనలను కాపాడుతాడు, భద్రపరుస్తాడు.** |

**దేవుని దైవత్వ స్వభావం యొక్క లోతు ఆయన పితృత్వంలో కనుపరచబడుతుంది. దేవుని ప్రేమ, సహనం, దయ, కరుణ మరియు మంచితనం దేవుని పిల్లలమైన మనతో దేవుని సంబంధంలో వెల్లడి చేయబడ్డాయి.**

**ఈ క్రింది వచనముల నుండి మీరు దేవుని స్వభావం గురించి ఏమి తెలుసుకొంటున్నారు?**

**1 యోహాను 3:1**

______________________________________________________________________

______________________________________________________________________

**2 పేతురు 3:9**

______________________________________________________________________

______________________________________________________________________

**ఎఫెసీ 1:3-6**

______________________________________________________________________

______________________________________________________________________

**2 కొరింథీ 1:3-4**

**దేవుని దత్తపుత్రులమైన మనం దేవుడు కలిగి ఉన్నదానంతటికీ వారసులం అవుతాము. మన వారసత్వ సంపద గురించి ఈ క్రింది వచనాలు ఏమి చెపుతున్నాయి?**

**కీర్తన 50:10-12**

______________________________________________________________________

______________________________________________________________________

**హగ్గయి 2:8**

______________________________________________________________________

______________________________________________________________________

**1 పేతురు 1:3-4 చదవండి. మన వారసత్వం ఎక్కడ ఉంది?**

______________________________________________________________________

______________________________________________________________________

**మీరు దేవుని చేత దత్తత తీసుకోబడిన బిడ్డ అనే వాస్తవం మిమ్మల్ని మీరు చూసుకొనే విధానాన్ని ఏవిధంగా ప్రభావితం చేయాలి?**

______________________________________________________________________

______________________________________________________________________

**ఈ అధ్యాయం మీ పరలోకపు తండ్రిగా దేవుని గురించి మీరు అవగాహనను మరింత లోతుగా కలిగియుండడానికి సహాయపడిందని నేను ఆశిస్తున్నాను. తదుపరి అధ్యాయం దేవుని నుండి వచ్చిన మరొక వరము మీద మన దృష్టిని తీసుకొని వెళ్తుంది. ప్రత్యేకంగా పశ్చాత్తాపపడి క్రీస్తు యేసును రక్షకునిగా స్వీకరించేవారి కోసం ప్రత్యేకించబడిన వరం - పరిశుద్ధాత్మ.**

**అధ్యాయం 3**

# పరిశుద్ధాత్మ

క్యాథలిక్ ఆరాధనలో కూర్చుని, యాజకుడు పరిశుద్ధాత్మ గురించి ప్రస్తావించడం నాకు జ్ఞాపకం ఉంది. అది ఏమిటో నాకు తెలియదు, అయితే "ఇది" ఏదో ఒక విధంగా ముఖ్యమైనదని నాకు తెలుసు. ఆత్మ చుట్టూ ఉన్న రహస్యం నా జీవితంలోని తరువాతి పదిహేనేళ్ల వరకు అలాగే ఉండిపోయింది. నేను క్రీస్తును ప్రభువుగా స్వీకరించినప్పుడు పరిశుద్ధాత్మతో శక్తివంతమైన సమావేశాన్ని అనుభవించిన తరువాత కూడా, దాని గురించి నాకు ఇంకా స్పష్టమైన అవగాహన లేదు. విచారంగా సంఘంలో పరిశుద్ధాత్మ విషయం మీదా చాలా గందరగోళం ఉంది. "ఇది" దేవుని నుండి వెలువడే ఒక ప్రభావం లేదా క్రైస్తవులకు దేవుడు అందించే శక్తి-ఒక విధమైన నక్షత్ర యుద్ధాల "శక్తి" అని అనేక మంది నమ్ముతారు. ఆత్మ గురించి బైబిలు ఏమి బోధిస్తుందో నేను నేర్చుకోవడం ప్రారంభించినప్పుడు, ఆయన ఎవరు అని నేను త్వరలోనే గ్రహించాను

## పాఠం 1 - పరిశుద్ధాత్మ ఎవరు?

పరిశుద్ధాత్మ కూడా యేసు వలె దేవునిలో ఒక భాగమే, శక్తిలోనూ మరియు మహిమలోనూ సమానమైనవాడు., వారు పరిశుద్ధ తత్వముగా కలిసి కార్యాన్ని జరిగించేటప్పుడు జరిగిస్తారు. ఆత్మ ద్వారానే దేవుడు తన గురించి తాను పిల్లలకు తెలియ చేస్తాడు, మనుష్యుల హృదయంలోని లోతైన పాపాలను బహిర్గతం చేస్తాడు. తండ్రి మరియు కుమారుని వలె, పరిశుద్ధాత్మ శాశ్వతమైనవాడు, ఆయన సర్వవ్యాపి (అన్ని ప్రదేశాలలోనూ, అన్ని సమయాలలోనూ ఉండు వాడు), సర్వశక్తి మంతుడు (సమస్త శక్తి కలిగినవాడు), మరియు సర్వజ్ఞుడు (అన్నీ తెలిసినవాడు).

**మూలాధార సత్యం**

పరిశుద్ధాత్మ అస్పష్టమైన విశ్వ శక్తి లేదా కేవలం ప్రభావం కాదు, ఆయన ఒక దైవిక వ్యక్తి. ఆయన దేవుడు

**పరిశుద్ధాత్మ గురించి ఈ క్రింది లేఖనాలు ఏమి చెపుతున్నాయి?**

హెబ్రీ 9:14. పరిశుద్ధాత్మ ______________________

కీర్తన 139:7-10. పరిశుద్ధాత్మ అంటే ________________

లూకా 1:35. పరిశుద్ధాత్మ ______________________

1 కొరింథీ 2:10-11. పరిశుద్ధాత్మ అంటే ________________

ఆయన ఈ క్రింది లేఖనాలలో వెల్లడి చేయబడిన నిర్వచించబడిన వ్యక్తిత్వ లక్షణాలను కూడా కలిగి ఉన్నాడు:

- ఆయనకు చిత్తం ఉంది (1 కొరింథీ 12:11).
- ఆయన ప్రేమిస్తాడు (రోమా 15:30).
- ఆయన దుఃఖిస్తాడు (ఎఫెసీ 4:30).
- ఆయనకు మనుషులు అబద్ధం చెప్పగలరు (అపొ.కా. 5:3).
- ఆయన అపేక్షతో మనలను కోరుకుంటాడు (యాకోబు 4:5).
- ఆయన మనలో చురుకుగా పనిచేయకుండా ఆపవచ్చు. లేదా అణచివేయబడవచ్చు (1 థెస్స 5:19).
- రక్షణను మనిషి తిరస్కరించడం ద్వారా ఆయన అవమానించ బడతాడు. (హెబ్రీ 10:29).
- ఆయన మనతో మాట్లాడతాడు (1 తిమోతి 4:1).
- ఆయనే సత్యం (1 యోహాను 5:6).

## పాఠం 2 - పరిశుద్ధాత్మ కార్యం - పరిశుద్ధాత్మ కొత్త జన్మనిస్తాడు

క్రీస్తులో నూతన జీవితాన్ని పొందే మార్గాలను పరిశుద్ధాత్మ అందిస్తాడు. తన అనుచరులు ఆత్మ యొక్క పునర్జన్మ కార్యమును అర్థం చేసుకోవాలని యేసు కోరుకున్నాడు. యోహాను 3:1-8 చదవండి.

దేవుని రాజ్యాన్ని చూడాలంటే ఏం చేయాలని యేసు నీకొదేముతో చెప్పాడు?

______________________________________________

______________________________________________

ప్రతి పురుషుడు మరియు స్త్రీ పరలోకానికి వెళ్ళడానికి రెండు జన్మలు అనుభవించాలని యేసు బోధించాడు - భౌతిక జన్మ (నీరు) మరియు ఆత్మీయ జన్మ (ఆత్మ ద్వారా). నీకొదేము పరిశుద్ధాత్మను అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి, యేసు ఆయననూ మరియు ఆయన కార్యాన్నీ 8వ వచనంలో గాలితో పోల్చాడు.

______________________________________________

______________________________________________

గాలి అది కోరుకున్న చోట వీస్తుంది, అదే విధంగా ఆత్మ సార్వభౌమాధికారి మరియు స్వతంత్రుడు, మరియు ఎవరూ పరిశుద్ధాత్మను నియంత్రించలేరు. పరిశుద్ధాత్మ తన ఇష్టానుసారం కార్యం చేస్తాడు.

- గాలి కనిపించదు, అయితే అది శక్తివంతమైనది. మీరు గాలిని చూడలేరు, అయితే దాని ప్రభావాలు కనిపిస్తాయి. అదేవిధంగా పరిశుద్ధాత్మ అదృశ్యమైన వాడు, అయితే ఆయన శక్తికి సంబంధించిన రుజువు వ్యక్తి జీవితంలోనూ మరియు వారి పరిస్థితిలోనూ కనిపిస్తుంది.
- చివరగా, గాలి జీవాన్ని ఇచ్చే విధంగా, పరిశుద్ధాత్మ కూడా జీవాన్ని అనుగ్రహిస్తాడు.

ఈ క్రింది వచనముల నుండి మన జీవితాలలో పరిశుద్ధాత్మ యొక్క కార్యం గురించి మీరు ఏమి నేర్చుకుంటారు?

యోహాను 6:63

______________________________________________

______________________________________________

తీతు 3:5

______________________________________________

______________________________________________

**పరిశుద్ధ ఆత్మ మన జీవితాలను మారుస్తాడు**

పరిశుద్ధాత్ముడు అదృశ్యమైన మరియు శక్తివంతమైన దేవుడు  ఆయన విశ్వాసులందరి హృదయాలలో నివసించడానికి మరియు కొత్త జీవితాన్ని అందించడానికి వస్తాడు. మనం ఆయనను చూడలేము, అయినప్పటికీ ఆయన సన్నిధి యొక్క ప్రభావాలు మన జీవితాలలో కనిపిస్తాయి. ప్రతి విశ్వాసిని క్రీస్తు స్వరూపంలోకి మార్చడమే ఆయన కార్యం. ఈ క్రింది లేఖనాల నుండి మీరు ఆత్మ గురించి ఏమి నేర్చుకుంటారు?

2 పేతురు 1:3-4

______________________________________________

______________________________________________

యెహెజ్కేలు 36:26-27

______________________________________________

______________________________________________

**1 కొరింథీ 2:12-16**

______________________________________________________________________

______________________________________________________________________

దేవుడు మనలను మనం సంస్కరించుకోమని గానీ లేదా మెరుగు పరచుకోవాలని గానీ అడగడు అనేది క్రైస్తవ విశ్వాసంలోని శుభవార్త యొక్క ఒక ప్రాముఖ్యమైన అంశం. మనలో నివసించే పరిశుద్ధాత్మ ద్వారా, దేవుడు మనలను లోపలి నుండి వెలుపలికి మారుస్తాడు! మనం ప్రతి దినం ఆయనతో సాన్నిహిత్యాన్ని కోరుతూ మరియు ఆయన పరిశుద్ధాత్మ శక్తితో ఆయన క్రమశిక్షణకు సహకరించడం ద్వారా ఈ పరివర్తన ప్రక్రియలో పాల్గొంటాము. మనము వ్యక్తిగత సమర్పణతో దేవునికి సమీపస్థులమైనప్పుడు ఆయన మనకు తన హృదయాన్నీ, మనస్సునూ మరియు స్వభావాన్నీ ఇస్తాడు. మనం ప్రతీ దినం సమర్పించు కోవాలి, విధేయులమవ్వాలి, మరియు ఆయనకు సహకరించాలి.

**మూలాధార సత్యం**

మనలో నూతన జీవాన్ని ఇవ్వడానికి, మనలను క్రీస్తు స్వారూప్యం లోనికి మార్చడానికి ప్రతీ విశ్వాసిలో నివసించడానికి పరిశుద్ధాత్మ వస్తాడు

**సమర్పించుకోవడం** - అధికారానికి లొంగి పోవడం లేదా మరొకరికి స్వాధీనం అవడం విరమించుకోవడం సంపూర్ణంగా ఇచ్చివేసుకోవడం.

**లోబడడం** - కింద పెట్టడానికి లేదా ఉంచడానికి మరొకరి విచక్షణకు లేదా తీర్పుకు కట్టుబడి ఉండడం

**సహకరించు** - మరొకరితో సంయుక్తంగా పని చెయ్యడం, లేదా నిర్వహించడం

## పాఠం 3 - పరిశుద్ధ ఆత్మ మనకు సహాయకుడు

యేసు బంధించబడటానికి కొన్ని గంటల ముందు, ప్రభువు రాత్రి భోజనంలో పాల్గొనడానికి తన శిష్యులను మేడ గది మీదకు తీసుకొని వెళ్ళాడు. యోహాను 13-17 వచన భాగం క్రీస్తు సిలువ వేయబడక ముందు వారు ప్రభువు రాత్రి భోజన సమయంలో ఉన్నప్పుడు వారికి బోధించిన వాటన్నిటి గురించి వివరిస్తుంది. ఆయన తన శిష్యులకు పరిశుద్ధ ఆత్మ గురించి చెప్పాడు, ఆయన పరలోకానికి ఆరోహణమైన తరువాత పరిశుద్ధాత్మను వారికి పంపుతానని చెప్పాడు. కింది వచన భాగాల నుండి మీరు పరిశుద్ధ ఆత్మ గురించి ఏమి తెలుసుకున్నారు?

**యోహాను 14:16-27**

______________________________________________________________________

______________________________________________________________________

**యోహాను 15:26**

______________________________________________________________________

______________________________________________________________________

**యోహాను 16:7-15**

______________________________________________________________________

______________________________________________________________________

పరిశుద్ధాత్మ మరొక సహాయకుడిగా ఉంటాడని, ఆయన వారితో ఉంటాడు మరియు వారిలో ఉంటాడని ప్రభువైన యేసు తన శిష్యులకు చెప్పాడు.

పరిశుద్ధాత్మ మనకు ఏ విధంగా సహాయం చేస్తాడు?పరిశుద్ధాత్మ మనకు సహాయం చేస్తాడు ______________(రోమా 8:26-27).

పరిశుద్ధాత్మ మన ____________________________(రోమా 8:14; యోహాను 16:13).

పరిశుద్ధాత్మ మన ________________________(1యోహాను2:27;

యోహాను 14:26).

పరిశుద్ధాత్మ మనకు _______________________________ బోధిస్తాడు (లూకా 12:11-12).

## పాఠం 4 - ఆత్మ యొక్క సంపూర్ణత

మనం పరిశుద్ధాత్మకు లోబడినప్పుడు, ఆయన మనలను నింపుతాడు. ఎఫెసీయులు 5:18లో, ఈ "నింపబడడం" మత్తులో ఉండడంతో పోల్చబడింది. ఒక వ్యక్తి మద్యము సేవించినందున, వారు మద్యం ద్వారా ప్రేరేపించబడతారు మరియు ప్రభావితులౌతారు. అదే విధంగా, మనం పరిశుద్ధాత్మకు సమర్పించుకొన్నప్పుడు, ఆయన మన జీవితాలను ప్రేరేపిస్తాడు మరియు ప్రభావితం చేస్తాడు. ఆయన మన ఆలోచనలు, ఉద్దేశాలు మరియు కోరికలను శుద్ధి చేస్తాడు, ఫలితంగా మన ప్రవర్తనలో మార్పు వస్తుంది.

యోహాను 7:37-39 చదవండి. 37వ వచనంలో, ఆత్మీయంగా దాహంతో ఉన్నవారిని ఏ రెండు విషయాలు చేయమని యేసు అడిగాడు?

____________________________________________________________________

____________________________________________________________________

అప్పుడు వారి జీవితాల నుండి ఏమి ప్రవహిస్తుంది (వచనం 38)?

____________________________________________________________________

____________________________________________________________________

మన అవసరాన్ని (దాహాన్ని) గుర్తించి, యేసును విశ్వసిస్తూ, ఆయన నుండి (పానీయం) స్వీకరించినప్పుడు, పరిశుద్ధాత్మ మనలను పొంగిపొర్లేలా నింపుతాడు. యేసు జీవితం మనలో నింపుతాడు మరియు మనలో పొంగిపోతుంది!

యిర్మీయా 2:13 ప్రకారం, ఇశ్రాయేలీయులు ఏ రెండు చెడులు చేసారు?

____________________________________________________________________

____________________________________________________________________

వాటిని నింపడానికి మరియు వారి అవసరాలను తీర్చడానికి దేవుణ్ణి విశ్వసించే బదులు, ఇశ్రాయేలీయుల పిల్లలు ఆయనను విడిచిపెట్టారు, సంతృప్తి మరియు నెరవేర్పు యొక్క ఇతర వనరులను వెదకుతున్నారు.

మీరు సృష్టించుకున్న స్వీయ- నిర్మిత నీటి తొట్టెల గురించి మీకు తెలుసా? మీరు క్రీస్తు నుండి కాకుండా నెరవేర్పును కనుగొనడానికి ఏ విధంగా ప్రయత్నిస్తున్నారో వివరించండి.

____________________________________________________________________

____________________________________________________________________

____________________________________________________________________

____________________________________________________________________

**ఆత్మ యొక్క ఫలము**

పరిశుద్ధ ఆత్మ ఆపేక్షతో మన సమర్పణను కోరుకుంటాడు. ఆయన ఒక మృదువైన వ్యక్తి మరియు మన ఇష్టాన్ని అతిక్రమించడు లేదా మన విధేయతను బలవంతం చేయడు. మన పాపాల కోసం ప్రభువైన యేసు స్వచ్ఛందంగా తనను తాను బలిగా అర్పించుకున్నాడు. ప్రతిగా, పశ్చాత్తాపపడిన, క్షమించబడిన పాపులు స్వచ్ఛందంగా ఆయనకు లోబడియుండడం ద్వారా ప్రతిస్పందించాలి. మనం ప్రతిరోజూ ఆత్మకు లోబడినట్లయితే, ఆయన మనలను పొంగిపొర్లేలా నింపుతాడు. పరిశుద్ధాత్మ జీవజలము లోపలి నుండి ప్రవహిస్తుంది మరియు మన జీవితాలలో ఫలాలను ఇస్తుంది.

ఈ ఫలం గలతీ 5:22-23లో వివరించబడింది. దీనిలోని ఫలాలను ఈ క్రింద జాబితాగా రాయండి.

______________________________________________

______________________________________________

మీ జీవితంలో ఆత్మ యొక్క ఏ నిర్దిష్ట ఫలం లేదు అని మీరు గుర్తించారు?

______________________________________________

______________________________________________

______________________________________________

మన జీవితంలో ఆత్మ యొక్క ఫలం యొక్క పరిమాణం నేరుగా ఆయన మీద ఆధారపడే స్థాయికి సంబంధించినది. పండ్ల చెట్టుకు సూర్యరశ్మి, నీరు మరియు ఆరోగ్యకరమైన నేల ఫలాలను ఉత్పత్తి చేయడానికి అవసరమైనట్లుగా, దేవుని బిడ్డ తన ఫలాలను ఫలించడానికి పరిశుద్ధ ఆత్మ మీద పూర్తిగా ఆధారపడి ఉండాలి. మీ జీవితంలోని అన్ని రంగాలలో ఆయన మార్గాన్ని కలిగి ఉండమని మరియు మీ హృదయాన్ని ఆత్మ ఫలాలతో నింపమని ఇప్పుడే దేవుడిని అడగండి.

**ఆత్మ యొక్క వరాలు**

పరిశుద్ధ ఆత్మ దేవుడు మన జీవితాలలో ఆత్మ యొక్క ఫలాన్ని ఉత్పత్తి చేయడమే కాదు, మనకు ఆత్మీయ వరాలను కూడా అనుగ్రహిస్తాడు. ఆత్మ యొక్క వరాలు సంపాదించబడవు. అవి నమ్మకమైన సేవ చెయ్యడం ద్వారా అనుగ్రహించబడేవి కాదు. అవి మన సహజ సామర్థ్యాలు, వ్యక్తిత్వాలు లేదా స్వభావం లక్షణాలకు సంబంధించినవి కావు. ఈ వరాలు దేవుని కృప ద్వారా మాత్రమే క్రీస్తు శరీరానికి అనుగ్రహించబడ్డాయి. క్రొత్త నిబంధన యొక్క మూడు అధ్యాయాలు వివరముల బోధనకు ప్రత్యేకంగా నిర్దేశించబడ్డాయి.

1 కొరింథీ 12-14 చదవండి.

______________________________________________

______________________________________________

1 కొరింథీ 12:7 మరియు 11 ప్రకారం, క్రీస్తు శరీరంలోని ఏ సభ్యులకు పరిశుద్ధాత్మ ఆత్మీయ వరాలను అనుగ్రహిస్తాడు?

______________________________________________

______________________________________________

ఆత్మీయవరముల సాధనకు ప్రధాన లక్ష్యం ఏమిటి? (1 కొరింథీ 14:12,26 చూడండి.)

______________________________________________

______________________________________________

ఆత్మ యొక్క వరాలు గర్వంతోనూ మరియు స్వార్థంతోనూ లేదా సహోదరుల మీద ప్రేమ లేకుండా ఉపయోగించినప్పుడు ఫలితం ఏమిటి? (1 కొరింథీ 13:1-2 చూడండి.)

---

---

ఆత్మ యొక్క వరాలను ఉపయోగించడంలో సాధ్యపడగల దుర్వినియోగం కారణంగా, అనేక క్రైస్తవ సంఘములు ఈ అంశాన్ని పూర్తిగా తప్పించాయి. వరముల గురించి 1 కొరింథీ 12:1లో పౌలు ఎటువంటి హెచ్చరిక మాటలు చెపుతున్నాడు?

1 కొరింథీ 12:8-10, 28లో కనుగొనబడిన ఆత్మ యొక్క వరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి, ప్రతి ఒక్కదానికి అదనపు లేఖనాలు జత చెయ్యబడ్డాయి:

- జ్ఞానపు మాటలు (1 కొరింథీ 1:5; రోమా 15:14)
- ప్రత్యేక విశ్వాసం (అపొ.కా. 3:1-16)
- స్వస్థత వరాలు (మార్కు 6:13; యాకోబు 5:14-16)
- అద్భుతల కార్యము (అపొ.కా. 5:12-15; హెబ్రీ 2:4)
- ప్రవచనం (నిర్గమ 7:1,2; యిర్మీయా 1:9; 1 కొరింథీ 14:1-5, 24, 25, 39)
- ఆత్మల వివేచన (అపొ.కా. 13:9-11; హెబ్రీ 5:14)
- భాషలు (1 కొరింథీ 14:1-5; అపొ.కా. 2:3-11; రోమా 8:26, 27)
- భాషల అర్థం చెప్పడం (1 కొరింథీ 14:13,27,28)
- సహాయాలు (అపొ.కా. 20:35)
- దేవుని ప్రభుత్వాలు (1 తిమోతి 5:17)

**క్షేమాభివృద్ధి** - పెంపొందింపజేయడం, నైతిక, మానసిక లేదా ఆత్మీయ అభివృద్ధి, హెచ్చరిక

**మూలాధార సత్యం**

మనం పరిశుద్ధాత్మకు సమర్పించుకొన్నప్పుడు ఆయన మనలో ఆత్మీయ ఫలాన్ని ఉత్పత్తి చేస్తాడు, మరియు మన ఆత్మీయ వరాలు వ్యక్తమవుతాయి

క్రీస్తు శరీరంలోని ప్రతి సభ్యునికి ఆత్మ యొక్క వరాలు అనుగ్రహించబడతాయి. మీకు అవగాహన ఉంటే, మీ ఆత్మీయ వరాలు ఏమిటి?

---

---

**పాఠం 5 - పరిశుద్ధాత్మ చేత శక్తితో నింపబడడం**

1 కొరింథీయులు 6:17-20 సంక్షిప్త పరచండి.

---

---

---

---

మనం యేసును ప్రభువుగా స్వీకరించినప్పుడు, పరిశుద్ధాత్మ మనలో నివాసం చేస్తున్నందుకు మనం ఆయనతో ఆత్మలో ఒకటి అవుతాము! మన ఆలోచనలు, మాటలు మరియు క్రియలలో దేవుణ్ణి మహిమపరచడానికి శక్తిని పరిశుద్ధాత్ముడు మనకు

అందించినప్పుడు మన శరీరాలు ఆత్మ యొక్క నివాస స్థలంగానూ లేదా దేవాలయం అవుతాయి. ఇది ఆత్మతో నింపబడడం లేదా పరివర్తన చెందినప్పుడు ఆత్మను స్వీకరించడం అని పిలువబడుతుంది.

లేఖనాలలో, పరివర్తన కలిగిన సందర్భంలో పరిశుద్ధాత్మను పొందడం మరియు పరిశుద్ధాత్మ చేత బాప్తీస్మము పొందడం మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని మనం చూస్తాము. అవి రెండూ ఒకే మూలం నుండి కలిగాయి, పరిశుద్ధాత్మ ద్వారా, అయితే ఆ రెంటికీ రెండు వేరు వేరు ఉద్దేశాలు ఉన్నాయి.

లూకా 1:15 పరిశుద్ధాత్మ గురించి బాప్తీస్మమిచ్చు యోహాను గురించి ఏమి చెపుతుంది?

---

---

మనకు పరివర్తన జరిగిన సందర్భంలో మనం ఏ విధంగా నింపబడ్డామో అదే విధంగా యోహాను కూడా పరిశుద్ధాత్మతో నిండి ఉన్నాడు. లూకా 3:16లో, ప్రభువైన యేసు వచ్చినప్పుడు ఏమి సంభవిస్తుందని యోహాను చెప్పాడు?

---

---

అపొ.కా. 1:4-8లో పరిశుద్ధాత్మ రాకడ లేదా బాప్తీస్మము గురించి యేసు తన శిష్యులకు ఏమి బోధించాడు?

---

---

అపొ.కా. 2:3-47 ప్రకారం జరిగిన పెంతెకొస్తు దినము గురించి యేసు మాట్లాడుతున్నాడు.

**కింది సంఘటనలను వివరించండి.**

అపొ.కా. 2:3-13

---

---

అపొ.కా. 2:1-36

---

---

అపొ.కా. 2:37-41

---

అపొ.కా. 2:42-47

---

---

అపొస్తలుడైన పేతురు ఉన్నప్పుడు కైసరయలోని అన్యజనుల మీద ఆత్మ యొక్క బాప్తీస్మము జరిగినప్పుడు మరొకసారి గ్రంథస్తం చేశాడు. అపొ.కా. 11:15-16లో ఆత్మ గురించి పేతురు ఏమి చెప్పాడు?

---

---

అన్యజనుల మీద కుమ్మరించబడిన ఆత్మ మరియు పెంతెకొస్తు దినాన సంభవించిన ఆత్మ యొక్క బాప్తీస్మము మధ్య ఎటువంటి వ్యత్యాసాన్ని పేతురు పేర్కొనలేదని గమనించండి. అవి రెండూ ఒకటే. పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మము అనేది అద్భుతమైన మార్గాలలో ఆత్మ యొక్క శక్తి కుమ్మరించబడడం. దీనిని అసాధారణమైన రీతిలో స్వీకరించబడేది అయినప్పటికీ, ఇది భయపడాల్సిన విషయం కాదు. సాధారణం అనేది దేవుని లక్షణం కాదు.

ఆత్మ యొక్క బాప్తిస్మం కూడా నొక్కి చెప్పవలసిన విషయం కాదు. మనం ప్రభువైన యేసును ఆరాధించాలి మరియు ఆయనను మహిమపరచాలి అయితే ఆయన శక్తి యొక్క వ్యక్తీకరణ కోసం వెదకకూడదు. మరో మాటలో చెప్పాలంటే, మనం దాతను ప్రేమించవలసి ఉంది మరియు వరాలను కాదు. కైసరయలోని అన్యజనుల మీద పరిశుద్ధాత్మ కుమ్మరింపు జరగాలని పేతురు ప్రణాళిక చెయ్యలేదు లేదా అడగలేదు. అలా జరగడం దేవుని ఉద్దేశ్యం మరియు మహిమ కోసం దేవుని ప్రణాళిక. మీ హృదయ ఉద్దేశాలను ఎల్లప్పుడూ పరిశీలనలో ఉంచుకోండి.

## పాఠం 6 - ఆత్మ పరిచర్య

యేసుక్రీస్తు తన భూసంబంధమైన పరిచర్య సమయంలో తన శిష్యుల అవసరాలను తీర్చిన విధముగానే సమర్పించుకొన్న ప్రతీ విశ్వాసికి పరిశుద్ధ ఆత్మ ఆచరణాత్మక మార్గాలలో పరిచర్య చేస్తాడు. ఈ పాఠం మన జీవితాలలోని పరిశుద్ధాత్మ పరిచర్య మీద దృష్టిని సారించేలా సహాయం చేస్తుంది. అంటే ఆయన మనకు ఓదార్చువాడుగానూ, సహచరుడిగా, ఒప్పించువానిగా, మరియు ఆలోచనకర్త గానూ ఉంటాడు అనే అంశాల మీద బోధ చేస్తుంది.

### ఓదార్పుదేవుడు

ఆయన మీతో కలకాలం ఉండేలా మరొక ఆదరణకర్తను మీకు ఇస్తాడు (యోహాను 14:16).

పరిశుద్ధాత్మ అందించే ఆదరణకు రెండు భాగాలు ఉన్నాయి. మనం గాయపడినప్పుడు లేదా అవసరతలో ఉన్నప్పుడు ఆయన మనకు తల్లి యొక్క అనంతమైన మృదుత్వాన్ని అందిస్తాడు, అయితే జీవితంలోని శోధనలు మరియు నిరాశలను తట్టుకోడానికి ధైర్యంతో కూడిన శక్తిని మనకు ఇస్తాడు. ఆదరణ అనే పదం ఫోర్టిస్ అనే లాటిన్ పదం నుండి వచ్చింది, దీని నుండి మనకు ఫోర్టిఫై (దృఢపరచుట) అనే పదం వచ్చింది.

పరిశుద్ధాత్మ యొక్క మృదువైన లేదా బలపరిచే ఓదార్పు మీకు తెలిసిన వ్యక్తిగత అనుభవం గురించి వ్రాయండి.

____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

### సహచరుడు

యుగాంతం వరకు కూడా నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను. (మత్తయి 28:20)

క్రైస్తవులముగా, మనం ఎప్పుడూ ఒంటరిగా లేము. అయితే, మన జీవితంలోని పరిస్థితులు తరచుగా మన మీదకు ఒత్తిడిని తీసుకొని వచ్చి, ఒంటరిగా ఉన్నామనే అనుభూతిని కలిగిస్తాయి. ఈ సమయాలలో, శత్రువుల దాడుల విషయంలో మనం చాలా దుర్బలంగా మారుతుంటాము. మనం దేవునికి దగ్గర కావాలి, ప్రేమపూర్వకమైన, శ్రద్ధగల ఆయన సన్నిధికి సంబంధించిన వాగ్దానాన్ని విశ్వసిస్తూ, ఆయన వాక్యాన్ని అనుసరించి, మన భావోద్వేగ అవసరాలను తీర్చడానికి ఆయన సహవాసాన్ని అనుమతించాలి.

యాకోబు 4:7-10 చదవండి. ఒంటరితనం, నిరాశ లేదా భవిష్యత్తులో శత్రువుల దాడులకు మీరు ఏ విధంగా స్పందించగలరు?

____________________________________________

____________________________________________

**ఒప్పించువాడు**

మరియు పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, పాపం గురించి లోకాన్ని ఒప్పిస్తాడు (యోహాను 16:8).

ఆత్మ దేవుడు పరిశుద్ధుడు కాబట్టి, ఆయన తన పరిశుద్ధ ఆత్మను మనలో పునరుత్పత్తి చేస్తాడు. పరిశుద్ధత అంటే దేవుని వైపుకు ప్రత్యేక పరచబడడం అని అర్థం. మన జీవితంలో పవిత్రమైనది కాని ఏదైనా అది ఆలోచన గానీ లేదా ఏదైనా క్రియ గానీ మనలో నివశిస్తున్న పరిశుద్ధాత్మను దుఃఖింపచేస్తుంది.

కృతజ్ఞతగా, ఆయన మన అపవిత్రతలో మన నుండి దూరంగా ఉండడు, బదులుగా, ఆయన మన మనస్సాక్షి ద్వారా మనలను శిక్షిస్తాడు మరియు మాట్లాడతాడు.

మన మనస్సాక్షి అనేది మన అంతర్గత న్యాయనిర్ణేత, ఇది మనం ఆలోచిస్తున్నప్పుడు లేదా పాపంలో పాల్గొంటున్నప్పుడు మనం ఆత్మ యొక్క దుఃఖాన్ని అనుభవించేలా హెచ్చరిస్తుంది మరియు అనుమతిస్తుంది. నిర్మలమైన మనస్సాక్షిని కలిగియుండాలని బైబిలు మనలను ప్రోత్సహిస్తుంది. ఆత్మ దేవుడు మనలను తడుతూ ఉన్నప్పుడు ఆ సంజ్ఞకు మనం విధేయతతో మరియు పశ్చాత్తాపంతో త్వరగా స్పందించడం నేర్చుకొన్నట్లయితే ఆయన మనలను పాపం నుండి కాపాడతాడు.

**మూలాధార సత్యం**

పరిశుద్ధాత్మ మన కష్టాలలో మన ఆదరణకర్త, మన నిత్య సహచరుడు, శోధనసమయాలలో మనలను ఒప్పించువాడు, మనకు మార్గదర్శకత్వం మరియు జ్ఞానం అవసర మైనప్పుడు ఆయన మనకు ఆలోచన కర్త.

మీరు పరిశుద్ధ ఆత్మ యొక్క విశ్వాసాన్ని అనుభవించిన సమయాన్ని వివరించండి. మీరు లోబడిపోయారా? అవును/ కాదు**ఆలోచనకర్త**

మరియు ఆయన పేరు ఆశ్చర్యకరుడైన ఆలోచనకర్త అని పిలువబడుతుంది. (యెషయా 9:6)

దేవుడు తన వాక్యం ద్వారా, దైవభక్తిగల మనుష్యుల ద్వారా మరియు తన పరిశుద్ధ ఆత్మ యొక్క అంతర్గత మార్గదర్శకత్వం ద్వారా మనకు ఆలోచనలు ఇస్తాడు. మనం దేవుని సన్నిధిలో సమయాన్ని వెచ్చిస్తున్నప్పుడు, ఆయన స్వరాన్ని వినడం మరియు ఆయన చిత్తాన్ని గుర్తించడం నేర్చుకుంటాం. చాలా మంది క్రైస్తవులు దైనందిన ఆరాధనల ద్వారా దేవునితో తమ సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవడాన్ని నిర్లక్ష్యం చేస్తారు మరియు పరిశుద్ధ ఆత్మ యొక్క మార్గదర్శకత్వం మరియు ఆలోచనలను కోల్పోతూ జీవితంలో పొరపాట్లు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమశిక్షణను ప్రారంభించడానికి సిఫారసు చేయబడిన పుస్తకాల కోసం అనుబంధం బి చూడండి.

మీకు దేవుని జ్ఞానం అవసరమయ్యే ఎటువంటి పరిస్థితిని ఈ దినం మీరు ఎదుర్కొంటున్నారు?

_______________________________________________

_______________________________________________

యాకోబు 1:5-6లో దేవుడు ఏ వాగ్దానాన్ని ఇచ్చాడు?

_______________________________________________

_______________________________________________

దేవుని కుమారుడైన దేవుడు, తండ్రియైన దేవుడు మరియు పరిశద్ధాత్మ దేవుడు అనే మూడు దేవుని స్వరూపాల గురించి మీకు ఇప్పుడు మంచి అవగాహన ఉంది. వారు కలిసి పరిశుద్ధ త్రిత్వమును, ముగ్గురు వ్యక్తులలో ఒకే దేవుడు, శక్తి మరియు ఘనతలలో సమానంగా ఉంటారు. తదుపరి అధ్యాయంలో, క్రీస్తు యొక్క పవిత్రీకరణ (పరిశుద్ధ పరచబడడం) కార్యం మీ జీవితంలో ప్రభావం చూపుతుంది కాబట్టి పరిణతి చెందిన క్రైస్తవుడిగా ఎదగడం అంటే ఏమిటో మీరు నేర్చుకుంటారు.

**అధ్యాయం 4**

# ఆత్మీయ ఎదుగుదల మరియు పరిణత

నేను పదమూడు సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు, నా స్నేహితుడు తన బేస్ బాల్ జట్టులో చేరమని నన్ను ఒప్పించాడు, అయినప్పటికీ నేను ఏ వ్యవస్థీకృత క్రీడలో ఎప్పుడూ పాల్గొనలేదు మరియు నా ఏకైక అనుభవమే పాఠశాల ఆట స్థలంలో అప్పుడప్పుడు పోటీ చేయడం. మొదటి రోజు అభ్యాసంలో, నేను రెండు విషయాలు నేర్చుకున్నాను: నేను సరిగా రాణించలేకపోయాను. కానీ జట్టులోని ప్రతి ఒక్కరూ నిజంగా మంచి ఆటగాళ్ళు.

తదుపరి కొన్ని వారాల అభ్యాసంలో, నేను చేయాలనుకున్నది ఆటలో నుండి నిష్క్రమించడమే. నాకు శారీరక సామర్థ్యం ఉంది అయితే ఆట విషయంలో నాకు ఎటువంటి వృద్ధి చెందిన నైపుణ్యాలు లేవు. నేను సరిపోలేనని దృఢంగా భావించాను, అయితే నా స్నేహితుడు నన్ను అక్కడ ఉండమని ప్రోత్సహించాడు. కాలక్రమేణా, నేను బంతిని పట్టుకోవడం, బంతిని నిలపడం, మరింత సులభంగా కొట్టడం ఆరంభించాను. ఆ క్రీడా ముగింపు సమయంలో "అత్యంత మెరుగైన క్రీడాకారుడు" విభాగంలో ఒక ప్రత్యేక బహుమతిని కూడా అందుకున్నాను మరియు జట్టులో అత్యధిక బ్యాటింగ్ సగటును కలిగి ఉన్నాను.

ఆత్మీయంగా ఎదగడం మరియు దేవునితో విధేయతతో నడవడం అనేవి కూడా నేర్చుకున్న క్రమశిక్షణలే. ఆత్మీయంగా ఏ విధంగా పరిణతి చెందాలో తెలియకుండా లేదా ప్రక్రియను నిర్లక్ష్యం చేయడం ద్వారా, ఒక క్రైస్తవుడు దేవుడు కోరుకునే పరివర్తననూ మరియు ఉద్దేశ్యాన్నీ ఎన్నడూ పూర్తిగా అనుభవించడు.

**పాఠం 1 పౌలు ఉదాహరణ**

బైబిలు ఒక నూతన విశ్వాసిని క్రీస్తులో శిశువుగా వర్ణిస్తుంది. ఒక ఆరోగ్యవంతమైన శిశువు యుక్త వయస్సు రాకముందే వివిధ దశల ఎదుగుదలని అనుభవించిన విధముగానే, క్రైస్తవ శిశువు కూడా ఆత్మీయ పరిణత వైపు క్రమంగా పురోగమించాలి. ఒక శిశువు ఎదిగి, మరియు ఆరోగ్యంగా మారడం, పరిణతి చెందిన వయోజనుడిగా మారడంలో విఫలమైనప్పుడు అది అత్యంత విషాదకరం. ఒక క్రైస్తవుడు ఆత్మీయ పరిపూర్ణత మరియు పరిణతకు చేరుకోలేకపోవడం కూడా వేదనకరంగా ఉంటుంది. మన పరలోకపు తండ్రి తన పిల్లలందరూ విశ్వాసంతో కూడిన పరిణతి చెందిన పురుషులు మరియు స్త్రీలుగా యెదగాలని కోరుకుంటున్నాడు.

ఆత్మీయ పరిణత కోసం మనం ఏ విధంగా ముందుకు వెళ్ళడానికి అపొస్తలుడైన పౌలు జీవితం ఒక గొప్ప ఉదాహరణగా ఉంటుంది.

పౌలు తన యవ్వనం నుండి మతపరమైన వ్యక్తిగా ఉన్నాడు, అయితే అతడు తన జీవితంలో చాలా కాలం వరకు క్రీస్తులో విశ్వాసం ఉంచలేదు. కింది లేఖనాల నుండి పౌలుజీవితం గురించి మీరు ఏమి నేర్చుకుంటారు?

**అపొ.కా. 22:3**

________________________________________

________________________________________

**అపొ.కా. 23:6**

________________________________________

________________________________________

**అపొ.కా. 26:4 – 5**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

**గలతీయులు 1:14**

______________________________________________________________________________

______________________________________________________________________________

**ఫిలిప్పీ 3:4-6**

______________________________________________________________________________

______________________________________________________________________________

**క్రైస్తవ సంఘమును హింసించడంలో యూదుల మతం మరియు దాని ధర్మశాస్త్రం పట్ల పౌలు యొక్క ఉత్సాహం చాలా స్పష్టంగా ప్రదర్శించబడ్డాయి. క్రీస్తు అనుచరులను హింసించడం అంటే దేవునికి చేసే సేవ అని అతడు నమ్మాడు, కాబట్టి అతడు దానిని స్పష్టమైన మనస్సాక్షితో చేసాడు. విశ్వాసుల పట్ల పౌలు చేసిన చర్యలను క్రింది లేఖనాలలో సంక్షిప్త పరచండి. (గమనిక: పౌలు క్రీస్తు లోనికి మారడానికి ముందు, అతనిని సౌలు అని పిలిచేవారు.)**

**అపొ.కా. 7:54-60, 8:1-3**

______________________________________________________________________________

______________________________________________________________________________

**గలతీ 1:13**

______________________________________________________________________________

______________________________________________________________________________

**అపొ.కా. 22:4; 22:19; 26:9 – 11**

______________________________________________________________________________

______________________________________________________________________________

**ఆదిమ సంఘమును నాశనం చెయ్యడానికి దాని ప్రయత్నానికి వెనుక ఉన్న ప్రధానమైన బలం మరియు క్రైస్తవుల హింసకు ప్రేరణ పౌలు మాత్రమే. దీని కారణంగా, అతడు క్రైస్తవ్యంలోనికి పరివర్తన చెందడం సంఘ చరిత్రలో గొప్పది మరియు ముఖ్యమైన సంఘటనలలో ఒకటి అని అనేక మంది అంగీకరిస్తున్నారు. అపొ.కా. 9:1-22 లోని వృత్తాంతాన్ని చదవండి మరియు మీ స్వంత మాటలలో కథనాన్ని క్లుప్తంగా తిరిగి వ్రాయండి.**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

**పౌలు మొదట ఆదిమ సంఘానికి నిరంకుశుడిగా ఉన్నాడు, అయితే ప్రభువైన యేసు క్రీస్తుతో అతని కలయిక అతనిని పూర్తిగా మార్చివేసింది. 1 తిమోతి 1:12-16లో అతని సాక్ష్యాన్ని చదివి, కొన్ని ముఖ్యాంశాలను వ్రాయండి.**

______________________________________________________________

______________________________________________________________

______________________________________________________________

______________________________________________________________

**పౌలు యొక్క బాప్తిస్మం**

అపొ.కా. 9:18 పౌలు చూపు పొందిన వెంటనే బాప్తిస్మం తీసుకున్నాడని చెపుతుంది. క్రైస్తవ బాప్తిస్మం అనేది సంఘము కోసం ప్రభువైన యేసు స్థాపించిన మూడు శాసనాలలో ఒకటి. మత్తయి 28:19-20 చదవండి మరియు ప్రభువైన యేసు ఇచ్చిన మూడు ఆజ్ఞలను వ్రాయండి.

1.______________________________________________

2.______________________________________________

3.______________________________________________

ఈ హెచ్చరికలను గొప్ప ఆజ్ఞ అని పిలుస్తారు. ఇది క్రీస్తు శరీరంలోని ప్రతి సభ్యుని బాధ్యత. శిష్యుడైన అననీయ ప్రభువు హెచ్చరికలకు నమ్మకంగా ప్రతిస్పందించాడు మరియు పౌలును శిష్యునిగా చేయడం ద్వారా, అతనికి బాప్తిస్మం ఇవ్వడం ద్వారా మరియు అతని విశ్వాసంలో పరిణతి చెందడానికి మరియు ఎదగడానికి బోధించడం ద్వారా ఈ నియామకానికి లోబడి ఉన్నాడు.

బాప్తిస్మం అనేది భౌతిక, బహిరంగ వ్యక్తీకరణ లేదా హృదయంలో జరిగిన దాని యొక్క బాహ్య ప్రకటన. నీటి అడుగున మునిగిపోవడం అనేది క్రీస్తుకు దూరంగా ఉన్న పాత జీవితం యొక్క మరణాన్ని సూచిస్తుంది మరియు నీటిలో నుండి ఆరోహణ అనేది క్రీస్తుతో పాటు నూతన జీవితంలో జన్మించి శుద్ధి చేసుకోవడాన్ని సూచిస్తుంది. ఒక క్రైస్తవుడు క్రీస్తు మాటకు విధేయతతో బాప్తిస్మం పొందాలని ఎంచు కున్నప్పుడు, యేసు వారి పాపాల కోసం మరణించాడని, సమాధి చెయ్యబడి, మృతులలో నుండి లేచాడని బహిరంగ ప్రకటన. బాప్తిస్మం రక్షణకు తప్పనిసరి చర్య కాదని అర్థం చేసుకోవడం ముఖ్యం, అయితే ఇది ఇప్పటికే జరిగిన రక్షణకు ప్రతిస్పందించే విధేయత. బాప్తిస్మం ముఖ్యం ఎందుకంటే యేసు ఆజ్ఞాపించాడు.

**మూలాధార సత్యం**

బాప్తిస్మం అనేది హృదయంలో జరిగిన దానికి భౌతికమైనది, బహిరంగ వ్యక్తీకరణ లేదా ప్రకటన. మనకు మన సొంతంగా కలిగియున్న ఎటువంటి సుగుణం కారణంగా దేవుడు దత్తత తీసుకోవడానికి ఎంచుకోడు, ఇది కేవలం ఆయన కృప చేత మాత్రమే మనం ఎంపిక చెయ్యబడ్డాము

**పౌలు పరిచర్య**

పౌలు అపొస్తలుడయ్యాడు మరియు దేవుని చేతిలో ఒక సాధనంగా ఉన్నాడు. అతడు గొప్ప విషయాలను సాధించడానికి పరిశుద్ధాత్మ ద్వారా పంపబడ్డాడు, ఉద్రేకంతో మరియు శక్తివంతం అయ్యాడు.

- ప్రత్యేక పరిచర్యకై పంపబడినవాడు మరియు సంఘాలను నాటినవాడు - ప్రభువు పౌలును మూడు ప్రత్యేక పరిచర్య ప్రయాణాలకు గతంలో సువార్త బోధించని ప్రాంతాలకు పంపాడు. అతడు క్రీస్తును రక్షకునిగా ప్రకటించాడు మరియు ఈ ప్రాంతాలలో అనేక సంఘములను స్థాపించాడు. పౌలు యొక్క ప్రత్యేక పరిచర్య ప్రయాణాలు, అపొస్తలుల కార్యములు 13-21లో నమోదు చేయబడ్డాయి.

**అపొస్తలుడు** ఒక సందేశకుడు, ఒక కార్యం మీద పంపబడినవాడు, తనను పంపిన వానినుండి అధికారము పొందిన వాడు.

- బోధకుడు మరియు ఉపదేశకుడు-ముందుగా చెప్పబడినట్లుగా, పౌలు అన్యజనులకు, రాజులకు మరియు ఇశ్రాయేలు పిల్లలకు క్రీస్తును బోధించాడు. అనేక మంది క్రీస్తును విశ్వసించారు, మరికొందరు ఆయనను వెక్కిరించారు మరియు హింసించారు. పౌలు ప్రసంగాల ఉదాహరణలు అపొ.కా. 13:16-41 మరియు అపొ.కా. 17:22-34లో నమోదు చేయబడ్డాయి.
- రచయిత. నూతన నిబంధనను రూపొందించిన ఇరవై ఏడు పుస్తకాలలో, పౌలు పదమూడు, బహుశా పద్నాలుగు పుస్తకాలకు రచయిత. ఈ పుస్తకాలు అతడు తన ప్రత్యేక పరిచర్య ప్రయాణాలలో స్థాపించిన సంఘములకు వ్రాసిన లేఖలు, పత్రికలు అని పిలుస్తారు.

**మూలాధార సత్యం**

మన గత తప్పులతో లేదా వైఫల్యాలు, సంబంధం లేకుండా ప్రతీ విశ్వాసి దేవునితో వ్యక్తిగత సంబంధం కలిగియుండాలనీ, ఇతరులను సేవించడం ద్వారా సేవ చెయ్యాలనీ దేవుని పిలుపు, దేవుని ఉద్దేశమూ అయి ఉంది.

గర్వించే మత నాయకుడు మరియు క్రైస్తవులను హింసించే వ్యక్తి నుండి సర్వశక్తిమంతుడైన దేవుని వినయపూర్వకమైన సేవకుని జీవితం వరకు, పౌలు జీవితం విశ్వాసులందరికీ ఒక ఉదాహరణగా ఉంది. కొన్ని జీవితాలు అటువంటి విపరీతాలను అనుసరిస్తున్నప్పటికీ, పౌలు వలె క్రైస్తవులందరూ చీకటి నుండి వెలుగులోకి వెళ్లారు అహంకారంతో దేవుని సత్యాన్ని ధిక్కరించడం నుండి కృప ద్వారా ఆయన రక్షణ వరమును వినయంగా స్వీకరించడం వరకు.

ఎఫెసీ 2:10లోని విశ్వాసులందరికీ దేవుడు ఏ అద్భుతమైన వాగ్దానాన్ని ఇస్తాడు?

________________________________________

________________________________________

దేవుడు మీ జీవితానికి ఒక ప్రణాళిక మరియు ఉద్దేశం కలిగి ఉన్నాడని మీరు నమ్ముతున్నారా?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

**పాఠం 2 - పరిశుద్ధ పరచబడడం (పవిత్రీకరణ)**

క్రైస్తవ పరిణత ప్రక్రియకు బైబిలు పదం పరిశుద్ధపరచబడడం. ఈ పదాని పవిత్రంగా మారే ప్రక్రియగా కూడా నిర్వచించవచ్చు. పరిశుద్ధత అనేది ఒక అనుభూతి లేదా అనుభవం కాదు, అయితే విశ్వాసి యొక్క దైనందిన జీవితంలో దేవుని కుమారుని స్వభావం వృద్ధి చెంది జీవించే జీవనశైలి.

1 పేతురు 1:14-16 చదవండి మరియు క్రింది వచనాలను వ్రాయండి.

________________________________________

________________________________________

పరిశుద్ధపరచబడడం ప్రక్రియ మూడు విభిన్న అంశాలను కలిగి ఉంటుంది: ప్రారంభ, క్రమమైన రీతిలో మరియు అంతిమంగా పరిశుద్ధపరచబడడం.

**మూలాధార సత్యం**

శుద్ధి చేయబడి ఉన్న స్థితి, మానవుల యొక్క అనురాగాలు పవిత్రీకరణ (పరిశుద్ధ పరచబడడం) పాపం నుండి దేవుని యొక్క సర్వోన్నత ప్రేమకు, నీతికి హెచ్చించబడానికి దేవుని కృప యొక్క ప్రక్రియ.

**ప్రారంభ పవిత్రీకరణ**

ప్రారంభ పరిశుద్ధపరచబడడం అనేది ప్రతి విశ్వాసికి దేవుడు అనుగ్రహించే స్థానం. ఈ స్థానానికీ ప్రవర్తనకూ ఎలాంటి సంబంధం లేదు. విశ్వాసులందరూ మారుమనస్సు సమయంలో క్రీస్తు రక్తం ద్వారా విమోచించబడ్డారు, శుద్ధిచేయబడ్డారు, క్షమించబడ్డారు, నీతిమంతులుగా తీర్చబడ్డారు మరియు నీతిమంతులుగా చేయబడ్డారు. బైబిలు క్రైస్తవులను పరిశుద్ధులని పిలుస్తుంది, వారు దోషరహితులు లేదా పాపరహితులు కాబట్టి కాదు, అయితే యేసు వారి అపరాధాన్ని సిలువపై తనపైకి తీసుకున్నందున, దేవుని ముందు వారిని నిర్దోషులుగా మార్చాడు.

మీరు క్రీస్తును మీ రక్షకునిగా స్వీకరించినట్లయితే, మీరు పరిశుద్ధపరచబడ్డారు.

**ప్రవిత్రీకరణ క్రమం**

పరిశుద్ధపరచబడడంలో పురోగమించడం అనేది పూర్తిగా క్రీస్తులో నిలిచి యుండి ఆయన శక్తిని పొందాలనే విశ్వాసి యొక్క దైనందిన నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. కొనసాగుతున్న ఈ ప్రక్రియలో క్రైస్తవులు నిరంతరం పాల్గొనడం అవసరం. వారు ఇష్టపూర్వకంగా దేవునికి విధేయత చూపాలి. వారు తమ జీవితాల కోసం ఆయన చిత్తాన్ని కోరుకోవాలి మరియు ఆయన శిక్షణా పద్ధతులకు సహకరించాలి.

ప్రతిసారీ మనం పూర్తి అవగాహనతో దేవునికి అర్పించుకోవడం లేదా సమర్పించుకోవడం, పైనున్న సంగతుల మీద మన మనస్సులను ఉంచడం మరియు పరిశుద్ధాత్మ శక్తితో నడుస్తున్న ప్రతిసారీ, మనలను మనం దేవుని వైపుకు ప్రత్యేకపరచుకొంటున్నాము. మరియు ఆ కారణంగా పరిశుద్ధ పరచబడడంలో పురోగమిస్తున్నాము. మన స్వంత నిస్సహాయత మరియు మన జీవితాలలో దేవుని సంపూర్ణ శక్తి గురించి మనం తెలుసుకునేటప్పుడు ఈ క్షణ క్షణం విజయం నిరంతరం పెరుగుతూ ఉండాలి.

**అంతిమ పవిత్రీకరణ**

విశ్వాసులు యేసుక్రీస్తు రెండవ రాకడలో ఆయన స్వరూప సంపూర్ణతకు అనుగుణంగా ఉన్నప్పుడు మాత్రమే ఈ సంపూర్ణమైన మరియు అంతిమ పవిత్రీకరణ సంభవిస్తుంది. క్రైస్తవులు భూసంబంధమైన శరీరంలో ఉన్నంత కాలం, వారు పాపానికి గురయ్యే పతన స్వభావాన్ని కలిగి ఉంటారు. అయినప్పటికీ, వారు ఈ జీవితాన్ని విడిచిపెట్టి, ఆయన సన్నిధిలో మేల్కొన్నప్పుడు వారు క్రీస్తు యొక్క ప్రతిరూపానికి పూర్తిగా అనుగుణంగా ఉంటారు.

**పరిశుద్ధపరచబడడం (పవిత్రీకరణ) యొక్క ఉదాహరణ**

ఒక చక్కటి ఇత్తడి నిపుణుడు నగర శివార్లలోని వ్యర్థ పదార్థాల కుప్పలో వెతుకుతున్నప్పుడు అతడు అకస్మాత్తుగా దెబ్బతిన్న పాత ఇత్తడి కుండను కనుగొన్నాడు. ఇది మురికిగా ఉంది, తడిసినది మరియు కొట్టబడింది, అయితే అతను సాధన చేసే కన్ను ఒక విలువైన విషయాన్ని గుర్తించింది. అతడు వ్యర్థపదార్థాల గుండా వెళ్ళాడు మరియు పాత కుండను ఎంచుకొని దానిని స్వయంగా వేరు చేశాడు. అలా చేయడం ద్వారా, అతడు ఆ స్వభావమును పవిత్రం చేశాడు. ఇది దాని ప్రారంభ అన్వయములో పరిశుద్ధ పరచబడడం. వాస్తవానికి అతడు పాత కుండను శుభ్రపరచడం, పునర్నిర్మించడం మరియు మెరుగుపరచడం కోసం చాలా గంటలు గడపాలి, అది తన బల్లను అలంకరించడం అందానికి సంబంధించిన అంశం అవుతుంది. ఈ ప్రక్రియ దాని రెండవ అన్వయములో పరిశుద్ధ పరచబడడం.

**సన్నిహితం** - వ్యక్తిగత సంబంధంలో లేదా సమాజ సంబంధంలో సన్నిహితం, బాగా తెలిసిన, దగ్గరగా ఐక్యం కావడం, అంతరంగానికి సంబంధించినది

**మీ స్వంత మాటలలో పరిశుద్ధ పరచబడడం యొక్క వివరణను వ్రాయండి.**

______________________________________________________________________

______________________________________________________________________

యేసు క్రీస్తు ప్రతి జీవితాన్ని విలువైనదిగా చూస్తాడు, అంతిమంగా మానవాళిని నాశనం నుండి రక్షించడానికి ఆయన అంతిమ మూల్యం చెల్లించాడు. రక్షించే విశ్వాసంతో ఆయన త్యాగానికి ప్రతిస్పందించే వారు ఆయన కోసం లోకం నుండి ప్రత్యేకించబడతారు. ఆ తరువాత ప్రతి ఒక్కరినీ శుద్ధి చెయ్యడానికీ, పునర్నిర్మించడానికీ మరియు వారిలో ప్రతిఒక్కరినీ మెరుగు పరచడానికి, ఆయన మహిమ కోసం అంతంగా ఉన్న ఒక వస్తువుగా చెయ్యడానికి ఆయన వాగ్దానం చేస్తున్నాడు. ప్రభువైన యేసు మన ప్రతి ఒక్కరి జీవితంలో ప్రారంభించిన కార్యాన్ని సంపూర్తి చేయడానికి నమ్మదగినవాడుగా ఉన్నాడు. ప్రతి దినమూ ఆయనకు లోబడియుండడం మన వంతు. మనం ఆయనలో మరియు ఆయన వాక్యంలో నిలిచి మరియు ఆయన చిత్తానికి నమ్మకంగా విధేయత చూపించినట్లయితే, మన జీవితాలలో పరిశుద్ధ పరచే ఆయన హస్తాన్ని మనం అనుభవిస్తాము మరియు మన కోసం ఆయన కలిగి ఉన్నదంతా అనుభవిస్తాము.

**మూలాధార సత్యం**

మనం క్రీస్తును రక్షకునిగా మరియు ప్రభువుగా స్వీకరించినప్పుడు దేవుడు మనలను పరిశుద్ధ పరుస్తాడు. మనం ప్రేమలోనూ, విధేయతలోనూ మనం ఆయనతో నడుస్తూ ఉండగా ఆయన మనలను పరిశుద్ధ పరుస్తూ ఉంటాడు. ఒక రోజున ఆయన మనలను తన సన్నిధికి మనలను స్వాగతిస్తాడు, ఆ క్షణంలో మనలను పరిశుద్ధ పరచే కార్యం పూర్తి అవుతుంది.

ఫిలిప్పీ సంఘమునకు రాసిన లేఖలో, పౌలు పరిశుద్ధ పరచబడడం ప్రక్రియ పట్ల ప్రభువు యొక్క నమ్మదగిన తీర్మానం మీద తన విశ్వాసాన్ని వ్యక్తం చేశాడు. ఫిలిప్పీ 1:6 చదివి, క్రింద ఉన్న వచనం మళ్లీ వ్రాయండి.

**పరుగెత్తండి** - ప్రయత్నాన్ని ఉపయోగించడానికి కష్టపడటానికి ఒకరి మార్గాన్ని బలవంతం చేయడం లేదా నెట్టడం లేదా ముందుకు నెట్టడం. **గట్టిగా పట్టుకోండి** - చెరపట్టడం, పట్టుకోవడం, గ్రహించడం. ముందుకు చేరుకోండి. ప్రయత్నాన్ని చెయ్యడం కోసం ఒకని వెనుక శ్రమ పడడం

**పాఠం 3 - పౌలు యొక్క పవిత్రీకరణ (పరిశుద్ధ పరచబడడం)**

పౌలు రక్షింపబడ్డాడు మరియు యేసు క్రీస్తు ద్వారా సేవ కోసం ప్రత్యేకించబడ్డాడు. తన రక్షకునితో సహవాసం కలిగి ఉండడం మరియు ఆత్మీయంగా ఎదగడం, మరింత ఎక్కువగా యేసులా మారడం అతని హృదయ కోరిక. ఫిలిప్పీ 3 చదవండి.

**పౌలు ఎందుకు ఇష్టపూర్వకంగా అన్నిటినీ కోల్పోయాడు? (వచనాలు 7-8)**

______________________________________________________________________

______________________________________________________________________

**పౌలు హృదయపూర్వక కోరిక ఏమిటి? (10వ వచనం)**

______________________________________________________________________

______________________________________________________________________

**కేవలం దేవుని గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పౌలుకు లేదు. అతడు ఆయనను సన్నిహితంగా తెలుసుకోవాలనుకున్నాడు.**

**మనం ఒక వ్యక్తిని సన్నిహితంగా ఏ విధంగా తెలుసుకోవాలి?**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

**నిర్గమ 33:13లో మోషే దేవుణ్ణి ఏమి అడిగాడు?**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

**పౌలు మోషే హృదయాన్ని పంచుకున్నాడు మరియు దేవుని గురించి మరియు ఆయన మార్గాల గురించి లోతైన జ్ఞానాన్ని పొందాలని కోరుకున్నాడు. మీరు దేవుని గురించి మరింత సన్నిహితంగా ఏ విధంగా తెలుసుకోవచ్చు అని మీరు అనుకుంటున్నారు?**

ఫిలిప్పీ 3:12—14లో, తాను ఇంకా పూర్తిగా పరిణతి చెందలేదని పౌలు అంగీకరించాడు. అతడు తనను తాను ఒక పందెంలో పరుగెత్తుచున్న క్రీడాకారుడుతో పోల్చుకున్నాడు. ఆత్మీయ పురోగతిని సాధించడానికి తన ప్రయత్నాలను వివరించడానికి అతడు మూడు వివరణాత్మక పదబంధాలను ఉపయోగించాడు:

> **అడ్డగించడం** వెనుక ఉంచబడడం లేదా వెనుక ఉండడం ఆరంభించకుండా లేదా ముందుకు కదలకుండా అడ్డగించడం

- "ముందుకు వెళ్ళడం'' (సమర్పణ)
- "గట్టిగా పట్టుకొని యుండడం" (ఓర్పు)
- ముందుకు చేరుకోండి (వ్యక్తిగత ప్రయత్నం)

పౌలు ఒక క్రైస్తవుడిని క్రీడాకారుడుతో పోల్చడం అంటే అది ఆత్మీయ పరిణతను తీర్మానం మరియు క్రమశిక్షణ యొక్క ఫలితం అని తెలియపరుస్తుంది. పశ్చాత్తాపపడి క్రీస్తును స్వీకరించే వారందరికీ రక్షణ ఉచితంగా అనుగ్రహించబడుతుంది. అయినప్పటికీ, పరిణత అనేది ప్రయత్నం మరియు త్యాగం అవసరమయ్యే దైనందిన ఎంపిక. సాధారణ క్రీడాకారులు తమ క్రీడలలో రాణించలేనట్లే, సాధారణ క్రైస్తవులు కనిష్ట పెరుగుదల మరియు పరివర్తనను మాత్రమే కలిగి ఉంటారు.

> **మూలాధార సత్యం**
>
> ఆత్మీయ పెరుగుదల మరియు పరిపక్వతలకు నిబద్ధత, ఓర్పు మరియు వ్యక్తిగత ప్రయత్నం అవసరం

### పాఠం 4 - ఆత్మీయ ఎదుగుదలకు ఆటంకాలు

పరుగెత్తువారు పరుగు పందెమును బలంగా పూర్తి చేయడానికి, వారు ముగింపు రేఖ నుండి దృష్టి మరల్చడానికి దేనినీ అనుమతించకూడదు. వారి వెనుక వైపుకూ, పరుగెత్తుచున్న ఇతరుల మీద లేదా తమ మీద తాము దృష్టిని కేంద్రీకరించడం అనేది వారి తుది లక్ష్యాన్ని చేరుకునే సామర్థ్యాన్ని అడ్డుకుంటుంది.

ఫిలిప్పీయులు 3లో, పౌలు ఆత్మీయ ఎదుగుదలకు ఆటంకం కలిగించే మూడు ప్రమాదాలను ప్రస్తావించాడు.

**వెనక్కి తిరిగి చూసే ప్రమాదం**

ఫిలిప్పీయులు 3:13 ప్రకారం, పౌలు ఏ రెండు పనులు చేశాడు?

______________________________________________________________________________

______________________________________________________________________________

**ఈ అధ్యాయంలో పౌలు గురించి మీరు నేర్చుకున్న దాని ఆధారంగా, అతని గతంలో జరిగిన ఏ సంఘటనలను అతడు మరచిపోవాలని మీరు అనుకుంటున్నారు?**

మరచిపోవడం అంటే, ఈ కోణంలో, జ్ఞాపకం ఉంచుకోవడం నిలిపి వెయ్యడం అని కాదు, అయితే బదులుగా దానిని వెనుకకు ఉంచడానికి ఎంచుకోవడం ముఖ్యం. గత పాపాలు లేదా గాయపూరితమైన జ్ఞాపకాలు మన వర్తమానం మీద ఆధిపత్యం చెలాయించడానికి మరియు మన భవిష్యత్తును దోచుకోవడానికి మనం అనుమతించకూడదు. మనం వాటిని మన వెనుక ఉంచి, దేవుని యొక్క కృప, క్షమాపణ మరియు శక్తితో ముందుకు సాగాలి.

1 కొరింథీ 15:9-10లో, పౌలు తనను తాను ఏ విధంగా వర్ణించుకుంటున్నాడు మరియు క్రీస్తు తన కోసం ఏమి చేసాడు?

పౌలు దేవుని యొక్క కృప మీద కాకుండా తన గత వైఫల్యాలు మరియు పాపాల మీద తన దృష్టి నిలిపినట్లయితే ప్రభువుకు చేసే సేవ ఏ విధంగా ప్రభావితమై ఉంటుందని మీరు అనుకుంటున్నారు?

తన గతం గురించి సిగ్గుపడినప్పటికీ, దాని నుండి తన స్వేచ్ఛ సిలువ మీద ప్రభువైన క్రీస్తు సంపూర్తి కార్యం మీదనూ, దేవుని యెదుట పశ్చాత్తాపం మరియు తండ్రి కృపలో నిరంతరం నడవడం ద్వారా కనుగొనబడిందని పౌలుకు తెలుసు. అతడు గతాన్ని మరచిపోయి, యేసు యొక్క నీతిని ధరించి ముందుకు సాగగల్గుతున్నాడు.

పందెములో సమర్థవంతంగా పరుగెత్తుటను మీ జీవితంలో ఏది అడ్డుకుంటుంది?

బహుశా మీకు సిగ్గును కలిగించే జ్ఞాపకాలను లేదా ప్రస్తుత పరిస్థితులను బహిర్గతం చేయడానికి దేవుడు ఈ అధ్యాయాన్ని ఉపయోగిస్తూ ఉండవచ్చు. అది మీకు వ్యతిరేకంగా ఎవరైనా చేసిన పాపం కావచ్చు లేదా మీరు చేసిన పాపం కావచ్చు. రెండూ దేవుని ప్రేమ మరియు క్షమాపణకు మీరు అనర్హులని భావించి, సిగ్గుతో కూడిన చెరలో జీవించేలా చేస్తాయి. మీ పరలోకపు తండ్రి మీకు అవమానం నుండి విముక్తిని అందిస్తున్నారు. మీ జీవితంలోని పాపం మరియు అవమానాన్ని బహిర్గతం చేయడానికి మరియు ఆయన మార్గదర్శకత్వం మరియు స్వస్థత పొందేందుకు మీ గతాన్ని ఆయనకు అప్పగించమని ఆయన మిమ్మలను అడుగుతున్నాడు, తద్వారా మీరు మీ గతం యొక్క బంధాల నుండి విముక్తి పొందగలరు.

ఈ విషయాలను మీ సలహాదారు, జవాబుదారీ వ్యక్తి లేదా ప్రార్థన భాగస్వామితో పంచుకోండి. ఈ సవాలుకు మీరు ఏ విధంగా స్పందిస్తారు?

## పాఠం 5 - ఇతరులపై దృష్టి సారించడం ప్రమాదం

ఫిలిప్పీ 3:2,18-19లో పౌలు తన జీవితంలోని కొంతమంది వ్యక్తులను ఏ విధంగా వివరించాడు?

________________________________________________________________________

________________________________________________________________________

మనం నేర్చుకున్నట్లుగా, పౌలు తన పూర్వ జీవితంలో సిలువకు శత్రువు. మరోసారి, అపొ.కా. 7:54-60 చదివి, పౌలు చూసిన దృశ్యాన్ని వివరించండి.

________________________________________________________________________

________________________________________________________________________

తనను హింసించేవారితో స్తెఫను ఏ విధంగా స్పందించాడు?

________________________________________________________________________

________________________________________________________________________

2 తిమోతి 4:14-17 చదవండి. తనకు హాని చేసి, తనను విడిచిపెట్టిన వారితో పౌలు ఏ విధంగా స్పందించాడో వివరించండి.

________________________________________________________________________

________________________________________________________________________

2 కొరింథీ 11:23-33 చదవండి. పౌలుకు వ్యతిరేకంగా జరిగిన ఇతర నేరాలను సంక్షిప్త పరచండి.

________________________________________________________________________

________________________________________________________________________

పౌలు తన పరిచర్యలో అనేక శ్రమలను భరించాడు, అయినప్పటికీ అతడు తన మీద దాడి చేసినవారిని క్షమించాడు. స్తెఫను తనపై రాళ్లతో కొట్టి చంపిన వారిని క్షమించడాన్ని చూసినందుకు అతడు చాలా ప్రభావితమయ్యాడని నేను ఊహించాను. ముఖ్యంగా స్తెఫనును హింసించడంలో అతనే పాత్రను పోషించాడని పరిగణనలోకి తీసుకుంటారు.

ప్రార్థించమని తన శిష్యులకు బోధిస్తున్నప్పుడు, క్షమాపణ యొక్క ప్రాముఖ్యత గురించి యేసు వారికి బోధించాడు. మత్తయి 6:9-15లో మీరు నేర్చుకున్న వాటిని సంక్షిప్త పరచండి.

________________________________________________________________________

________________________________________________________________________

_మార్కు 11:25 - 26 నుండి మీరు ఏమి నేర్చుకుంటున్నారు?

________________________________________________________________________

________________________________________________________________________

వేరొకరిపై నేరం మోపడం అనేది ఋణపడివున్న అప్పులాంటిదని బైబిలు బోధిస్తుంది. మనస్తాపం చెందిన వ్యక్తి ఎదుటి వారి రుణాన్ని క్షమించవచ్చు లేదా చెల్లించాలని గట్టిగా అడుగవచ్చు. ఈ క్షమాపణ అపరాధి యొక్క యోగ్యత లేదా క్షమించబడాలనే కోరికపై ఆధారపడి ఉండదు, అయితే, క్షమించకూడదని ఎంచుకుంటే దాని పర్యవసానం కఠినంగా ఉంటుంది, ఇది హృదయాన్ని విషపూరితం చేస్తుంది. పాపులుగా, మనం చెల్లించలేని అపారమైన రుణం దేవుని పట్ల కలిగి ఉన్నాము. మనము క్రీస్తును మన రక్షకునిగా

స్వీకరించినప్పుడు, మన ఋణం కృపతో క్షమించబడింది, ఆ ఋణానికి శిక్ష క్రీస్తు మీద ఉంచబడింది. ఇంత ఋణం క్షమించబడిన మనం మన నేరస్తులను క్షమించడానికి ఏ విధంగా నిరాకరిస్తాం?

**మూలాధార సత్యం**

ఆత్మీయ పురోగతి సాధించడానికి, మనం క్రీస్తుతో సాన్నిహిత్యం మరియు ఆత్మీయ పరిణత యొక్క లక్ష్యం మీద దృష్టి నిలపాలి.

దేవుడు ప్రతిరోజూ మనలను క్షమించడం కొనసాగిస్తూనే ఉన్నాడు మరియు మనలను బాధపెట్టేవారిని క్షమించమని ఆయన ఆజ్ఞాపిస్తున్నాడు. క్రింద లూకా 6:35 వ్రాయండి.

## పాఠం 6-మన మీదనే మనం దృష్టిని నిలపడంలోని ప్రమాదం

ఫిలిప్పీయులకు తన లేఖలో, పౌలు తన స్వంత సాఫల్యలత మీద నమ్మకం కలిగి ఉన్నాడని ఒప్పుకున్నాడు. ఫిలిప్పీ 3:3-6 చదవండి మరియు పౌలు వ్యక్తపరిచినట్లు మీరు నమ్ముతున్నదానిని వ్రాయండి.

ఆధిక్యతా భావనలో అసమంజసమైన అహంకారం

భక్తి పరుడైన యూదుడిగా, పౌలు తాను మంచి వాడిననీ మరియు నీతిమంతుడననీ నమ్మాడు. ఫిలిప్పీ 3:6 లో, అతడు తన పాత జీవితం మరియు మతం యొక్క ప్రమాణాల ప్రకారం తాను నిర్దోషిని అని పేర్కొన్నాడు. అతడు క్రీస్తు అనుచరుడిగా మారినప్పుడు, అతడు తన పతన స్థితి యొక్క వాస్తవికతను అర్థం చేసుకున్నాడు మరియు తన మీద గానీ లేదా తన స్వంత మంచితనం మీద గానీ విశ్వాసం ఉంచడం నిలిపి వేసాడు.

***ఆత్మవిశ్వాసం*** *- ఒకని సొంత శక్తి లేదా బలం* యొక్క ఆత్మవిశ్వాసం, స్వావలంబన.

**అహంకారం** - ఒకరి స్వంత విలువ గురించిన భావం లేదా క్రింద ఉన్నదాని పట్ల లేదా అయోగ్యమైన దాని పట్ల అసహ్యం. ఆత్మ విశ్వాసానికి మరో పదం అహంకారం.

సామెతలు 16:18 ప్రకారం, అహంకారం వలన ఎల్లప్పుడూ ఎలాంటి ఫలితం ఉంటుంది?

స్వీయ దృష్టిని కలిగి ఉండడంలో అనేక శాఖోపశాఖలు ఉన్నాయి: స్వీయ-కేంద్రీకృతత, స్వీయ-సేవ, స్వీయ-అహంకారం, స్వీయ-వంచన, స్వీయ-భోగం, స్వీయ-కోరిక, స్వావలంబన, స్వార్థం మరియు అంతిమంగా స్వీయ-ఆరాధన.

యాకోబు 3:13-16 చదవండి. ఈ వచనాల నుండి స్వార్థ ఆశయం గురించి మీరు ఏమి నేర్చుకుంటారు?

లూకా 9:23 - 24 ప్రకారం, ప్రతి విశ్వాసి ఏమి చేయాలని ప్రభువైన యేసు చెప్పాడు?

మిమ్ములను మీరు తిరస్కరించడం అంటే ఏమిటి అని మీరు అనుకుంటున్నారు?

### పాఠం 7 పాపం యొక్క బరువు

ఒక పరుగు పందెంలో ఒక క్రీడాకారుని అధిక బరువు, వారి వేగాన్నీ మరియు ఓర్పునూ అడ్డుకుంటుంది అని అతనికి తెలుసు. అలాగే, క్రైస్తవులు తమ జీవితాలలో పాపం యొక్క అధిక బరువు యొక్క అవరోధం గురించి నిరంతరం తెలుసుకోవాలి. మనం ఆత్మీయంగా ఎదగకుండా పాపం మనలను అడ్డుకొంటుంది ఎందుకంటే ఆత్మీయ పరిణత లక్ష్యం నుండి అది మనలను దారి తప్పిస్తుంది, మన పరలోకపు తండ్రితో సహవాసం మరియు సాన్నిహిత్యం నుండి మనలను వేరు చేస్తుంది మరియు మన జీవితాలలో పరిశుద్ధాత్మ శక్తిని చల్లార్చుతుంది.

హెబ్రీ 12:1 మరియు సామెతలు 5:21-22 పాపాన్ని ఏ విధంగా నిర్వచించాయి?

దేవుడు పాపం యొక్క చిక్కులను తీసివేయడానికి మరియు పక్కన పెట్టడానికి అవసరమైన ప్రతి ఏర్పాటును చేసాడు- సమాధానపరచడము ద్వారా ఆయనతో సరైన సంబంధాన్ని పునరుద్దరించడం.

**సమాధాన పరచడం-** సామరస్యాన్ని లేదా స్నేహాన్ని పునరుద్ధరించడం

**దేవునితో సమాధానపరచబడడానికి దశలు**

**1 వ దశ: ఒప్పుకోలు**

మీ పాపాలను ఒప్పుకోవడం అంటే "ఏదైనా రహస్యం, దాచిన లేదా హాని కలిగించే విషయాన్ని తనకు తానుగా అంగీకరించడం."

దేవుడు పాపం అని పిలుస్తున్నది నిజానికి పాపమేనని అంగీకరించడం. మీ చర్యలు నిజంగా ఆయన చిత్తానికి మరియు మార్గాలకు విరుద్ధంగా ఉన్నాయని మీరు ఆయనతో ఏకీభవించాలని దేవుడు కోరుకుంటున్నాడు.

1 యోహాను 1:9 ప్రకారం తమ పాపాలను వినయంగా ఒప్పుకునే వారి పట్ల దేవుని ప్రతిస్పందన ఏమిటి?

**దశ 2: పశ్చాత్తాపపడడం**

పశ్చాత్తాపపడటం అంటే "దుఃఖాన్ని అనుభవించడం లేదా విచార పడడం" గతం విషయంలో గానీ లేదా గతంలో ఉద్దేశించిన చర్యలకు సంబంధించిగానీ ఒకని మనస్సు లేదా ఒకని హృదయాన్ని మార్చడం." ఒకరు చేసిన దానికీ లేదా చేయడానికి విస్మరించబడిన దానికీ పశ్చాత్తాపం చెందడం. దేవుని క్షమాపణను అభ్యర్థించడం అంటే మీ చర్యలు ఆయనకు వ్యతిరేకంగా ఉన్నాయని మరియు ఆయనతో మీ హృదయ సహవాసానికి అవి ఆటంకం కలిగించాయని మీరు విచ్ఛిన్నమై ఉండడం, విచారపడడం మరియు పశ్చాత్తాపం చెందడం.

కీర్తన 25:18లో దావీదు దేవునితో ఏమి చెప్పాడు?

మీరు వేరొక వ్యక్తిని బాధపెట్టినట్లయితే లేదా వారికి వ్యతిరేకంగా పాపం చేసినట్లయితే, మత్తయి 5:23 - 24 ప్రకారం మీరు ఏమి చేయాలని ప్రభువైన యేసు చెప్పాడు?

______________________________________________________________________

______________________________________________________________________

**దశ 3: విశ్వసించండి మరియు స్వీకరించండి**

ఈ చివరి దశ కీలకం. మీరు ఏ విధంగా భావిస్తున్నారనే దానితో సంబంధం లేకుండా, ఆయన మీ ఒప్పుకోలు మరియు పశ్చాత్తాపాన్ని అంగీకరించాడని మరియు ఆయన క్షమాపణను పూర్తిగా స్వీకరించాడని మీరు నమ్మాలి. ఆయన క్షమించడానికి నమ్మదగినవాడు అని ఆయన వాక్యంలో మీకు నిశ్చయత ఉంది, కాబట్టి ఆయనతో మీ సహవాసం పునరుద్ధరించబడుతుందని మీరు పూర్తి విశ్వాసంతో ముందుకు సాగవచ్చు.

మత్తయి 21:22లో యేసు ఏమి చెప్పాడు?

______________________________________________________________________

______________________________________________________________________

మనలో మనం బలహీనంగా ఉన్నాము మరియు మన విషయంలో బలహీనంగా ఉన్నాము మరియు దేవుని పరిశుద్ధత యొక్క ప్రమాణానికి అనుగుణంగా జీవించడంలో క్రమంగా విఫలమవుతాము. మనం ఇతరుల పట్ల సంపూర్ణ ప్రేమ, దయ, సహనం మరియు క్షమాపణల విషయంలో లోపం కలిగి ఉంటున్నాము. మన గురించి ఎక్కువగా ఆలోచించడానికీ మరియు ఇతరుల గురించి తక్కువగా ఆలోచించడానికీ మరియు మన జీవితాలలో మనం సాధించలేని ఒక ప్రమాణానికి వ్యక్తులను నిర్బంధించటం - ఇతరులను బాధపెట్టడం మరియు సులభంగా బాధపెట్టబడడానికి సామర్థ్యంతో స్వార్థం వైపుకు సహజంగా అభిలాష కలిగియున్నాము. - మన గురించి ఎక్కువగా ఆలోచించడం. కాబట్టి, మనం ప్రతిరోజూ ఈ దశలను సాధన చేయాలి.

**మూలాధార సత్యం**

అనవసరమైన బరువు క్రీడాకారిడిను వేగాన్ని తగ్గిస్తున్న విధముగా మన జీవితంలో పాపం మన ఆత్మీయ పురోగతిని అడ్డుకుంటుంది. దేవుని పరిపూర్ణ తర్ఫీదు ప్రణాళికకు మనం సహకరించడానికి ఎంచుకోవాలి

## పాఠం 8 - విశ్వాసి యొక్క లక్ష్యాలు

ఫిలిప్పీయులు 3 అంతటా, పౌలు తన వ్యక్తిగత లక్ష్యం మరియు అతని జీవితం మరియు ఉనికి కోసం ఉద్దేశ్యాన్ని ఇతివృత్తంగా వర్ణించాడు. 14వ వచనంలో, అతడు తన లక్ష్యం మరియు ఉద్దేశ్యాన్ని "క్రీస్తు యేసులో దేవుని యొక్క ఉన్నతమైన పిలుపు"గా వివరించాడు, దీనిని రెండు పదాలలో సంగ్రహించవచ్చు: క్రీస్తు మరియు పరలోకము.

మీరు ఫిలిప్పీ 3లోని ఈ క్రింది వచనాలను చదివినప్పుడు, మీ స్వంత వ్యక్తిగత లక్ష్యాలు మరియు జీవిత ఉద్దేశం గురించి మీతో మాట్లాడేందుకు ప్రభువును అనుమతించండి. మీ ఆలోచనలను వ్రాయండి.

క్రీస్తును తెలుసుకోవడం (వచనం 8)

______________________________________________________________________

______________________________________________________________________

క్రీస్తులో కనిపించడం (వచనం 9)

______________________________________________________________________

______________________________________________________________________

క్రీస్తు శక్తిని తెలుసుకోవడం (10వ వచనం)

______________________________________________________________________

______________________________________________________________________

క్రీస్తు లాగా మారడం (10వ వచనం)

______________________________________________________________________

______________________________________________________________________

పరలోకము (వచనాలు 11, 20-21)

______________________________________________________________________

______________________________________________________________________

పౌలు ఇష్టపూర్వకంగా తన హృదయాన్ని తన పాఠకులకు బహిర్గతం చేశాడు. అతడు ఒప్పుకున్నాడు మరియు అతని తప్పులు మరియు బలహీనతలను వివరించాడు మరియు క్రీస్తు పట్ల తనకున్న ప్రేమను మరియు పరిశుద్ధత మరియు ఆత్మీయ పరిణత పట్ల అతని అభిరుచిని ధైర్యంగా ప్రకటించాడు. అతని జీవిత కథ మన ప్రోత్సాహం కోసం నమోదు చేయబడింది మరియు మనం అనుసరించడానికి ఒక ఉదాహరణ.

మీ ఆత్మీయ ఎదుగుదలను ప్రోత్సహిస్తూ మరియు మిమ్ములను జవాబుదారీగా ఉంచే పరిణతి చెందిన  నాయకుణ్ణి కనుగొని అతని యొద్ద శిష్యత్వ లక్షణాలను నేర్చుకోవడం. ఈ రకమైన ప్రామాణికమైన సంబంధానికి మీరు బహిరంగంగా, నిజాయితీగా మరియు ఆటంకం  కలిగించకుండా ఉండాలి.

**జవాబుదారీతనం** — బాధ్యతగా ఉండడానికి పిలవబడిన వారు బాధ్యత, తమ   ప్రవర్తన విషయమై జవాబుదారుగా ఉండటం.

మీ జీవితంలో ఇలాంటి వారు ఇప్పటికే లేకుంటే, చురుకుగా ఒకరిని వెతకండి. మీ దగ్గరకు ఒకటి తీసుకురావాలని దేవుడిని అడగండి. మీ కాపరి లేదా ఇతర సంఘము నాయకుడిని సంప్రదించండి మరియు ఈ రకమైన ప్రోత్సాహం మరియు జవాబుదారీతనం కోసం మీ కోరికను తెలియజేయండి.

మీకు శిష్యులుగా ఉండేందుకు ఇష్టపడే ఒకరిద్దరు వ్యక్తుల గురించి మీరు ఆలోచించగలరా? వారి పేర్లను క్రింద వ్రాయండి.

1.____________________________________________________________

2.____________________________________________________________

మీరు వారిని ఎప్పుడు సంప్రదిస్తారు?

______________________________________________________________________

______________________________________________________________________

లక్ష్యం వైపు నడవడానికి'' దేవుడు మిమ్ములను ఏమి చేయమని ప్రోత్సహించాడు?

______________________________________________________________________

______________________________________________________________________

క్రీస్తుతో మీ ఆత్మీయ నడకలో ఎదగడం మరియు పరిపక్వం చెందడం ఏ విధంగా ఉంటుందో మీకు ఇప్పుడు ప్రాథమిక అవగాహన ఉంది. ప్రతిరోజూ దేవునితో సాన్నిహిత్యాన్ని ఏ విధంగా పెంపొందించు కోవాలో వివరించడానికి అనుబంధం-ఎ ని చూడండి. తరువాతి అధ్యాయం క్షమాపణ మరియు సమాధానం యొక్క బైబిలు సూత్రాలపై లోతైన అధ్యయనాన్ని అందిస్తుంది. క్రీస్తు మీ హృదయానికి ప్రసాదించాలని కోరుకునే స్వస్థతను పొందేందుకు ఇది మీ హృదయాన్ని తెరవాలని నా ప్రార్థన.

**అధ్యాయం - 5**

# క్షమాపణ, సమాధానపరచబడడం

నేను యేసును ప్రభువుగా స్వీకరించిన కొద్దికాలానికే, నా తండ్రి పట్ల నేను కలిగి ఉన్న తీవ్ర ద్వేషాన్ని ఆయన నాకు వెల్లడించాడు. నేను మరిన్నింటిని పంచుకునే ముందు, నన్ను మరియు నా మరో ఏడుగురు తోబుట్టువులను పెంచడానికి మా నాన్న మంచి వ్యక్తి అని మరియు ఆయన తన సంపూర్ణమైన ప్రయత్నాన్ని చేశారని నేను స్పష్టం చేయాలను కుంటున్నాను. అతనికి నా పట్ల ఎలాంటి దురుద్దేశం లేదా నన్ను బాధపెట్టాలనే ఉద్దేశం లేదని నాకు ఇప్పుడు తెలిసింది. అతడు ఉద్దేశ పూర్వకంగా ఒక తండ్రిగా నాకు కావాల్సినవి ఇవ్వకుండా ఉండలేదు. అతడు ఎంత ప్రయత్నించినప్పటికీ, అతడు చేసినవి, చేయనివి మరియు నాలో బాధ కలిగించేవి, చివరికి అతని పట్ల ద్వేషంగా పెరిగాయి. నేను నా తండ్రి వద్దకు వెళ్లి ఆయనను క్షమించాలని ప్రభువు నాకు చాలా స్పష్టంగా తెలియజేశాడు.

చాలా కథలు నా తరహాలోనే ఉన్నాయి. తల్లిదండ్రుల నుండి వివరించలేని విరోధము లేదా ఆగ్రహము ఒక సాధారణ కారణం. దేవుడు ప్రతి బిడ్డకు నిర్దిష్ట మానసిక మరియు శారీరక అవసరాలను తల్లిదండ్రులు ఇద్దరూ తీర్చేలా రూపొందించాడు. వాటిలో ఏదైనా లేదా అన్నింటికీ రాజీ పడినప్పుడు, పిల్లల జీవితంలో శూన్యాలు సృష్టించబడతాయి, అది భావోద్వేగ గాయాల వలె వ్యక్తమవుతుంది. ఉదాహరణకు, ఒక తండ్రి తన భార్యాపిల్లల పట్ల దైవిక నాయకత్వాన్ని మరియు ప్రేమపూర్వకమైన త్యాగాన్ని అందించాలి. తల్లి ప్రేమను, పెంపొందించే వాతావరణాన్ని అందించడం మరియు తన భర్తను గౌరవించడం మరియు తీర్చిదిద్దడం. తల్లిదండ్రులు ఇద్దరూ తమ పిల్లలకు ప్రేమ, సరైన ఆప్యాయత మరియు దైవిక క్రమశిక్షణను అందించాలి. వారి తల్లిదండ్రుల నుండి అజ్ఞానం లేదా తిరుగుబాటు, దుర్వినియోగం లేదా విడాకుల గాయం కారణంగా పిల్లలు ఈ విషయాలను స్వీకరించకపోతే, వారి మానసిక శ్రేయస్సు మరియు ఆత్మీయ అభియెదుగుదలపై ప్రభావం చూపుతుంది.

మన కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగులు, పొరుగువారు మరియు అపరిచితులు కూడా ఉద్దేశపూర్వకంగా లేదా అనుకోకుండా గాయాలను చేయవచ్చు. దురదృష్టవశాత్తూ, మనం ఎక్కువగా ఇష్టపడే వ్యక్తులు పెద్ద మచ్చలను వదిలివేయగలరు. అయితే మనము ఎల్లప్పుడూ బాధితులం కాదు. ఇతరులను కూడా బాధించగల సామర్థ్యం మనకు ఉంది. తప్పు ఎవరిది? ఇది మీరా? వాళ్లేనా? దేవుడా? ఈ అధ్యాయంలో, వ్యక్తులు మిమ్మలను బాధపెట్టినప్పుడు లేదా మీరు ఇతరులను బాధపెట్టినప్పుడు ఏమి చేయాలో మనము కనుగొంటాము.

### పాఠం 1-దేవుని సార్వభౌమాధికారం

కీర్తనలు 139:1-18 దేవుడు మనలో ప్రతి ఒక్కరికి సన్నిహితంగా తెలుసునని మరియు మన రోజులన్నీ ఆయనచే రూపొందించబడినవి మరియు నియమించబడినవని బోధిస్తుంది.

యెషయా 46:9-10 నుండి మనం దేవుని గురించి ఏమి నేర్చుకుంటాం?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

వాక్యం ప్రకారం, దేవుడు సర్వశక్తిమంతుడు మరియు అన్నీ తెలిసినవాడు. మరో మాటలో చెప్పాలంటే, ఆయన సర్వాధికారి మరియు సర్వజ్ఞుడు.

ఈ సత్యాన్ని అంగీకరించడం కష్టంగా ఉంటుంది, ప్రత్యేకించి అనేక కష్టాలను భరించి, ఇతరుల చేతులలో బాధపడేవారికి. సర్వశక్తిమంతుడు మరియు సర్వం తెలిసిన దేవుడు తన పిల్లలను బాధ పెట్టడానికి ఎందుకు అనుమతిస్తాడు? ఈ ప్రశ్న చాలా మంది వ్యక్తుల హృదయాలను వేధిస్తుంది మరియు

**సార్వభౌమాధికారం**

అధికారంలో సర్వోన్నతమైన లేదా అత్యున్నతమైన స్థానం, అందరికంటే ఉన్నతమైన స్థానం, సంతంతమెన లేదా

సులభంగా దేవుని పట్ల అపనమ్మకం మరియు విరోధముకు దారి తీస్తుంది. అన్నింటికంటే, ఆయనకు ప్రతిదీ తెలుసు మరియు ఏదైనా చేయగలిగితే, జరిగే ప్రతిదానికీ ఆయన బాధ్యత వహించడు?

ఈ ప్రశ్న మీ మదిలో మెదులుతూ ఉంటే, మీ దృక్పథం నుండి ఒక్క క్షణం వెనక్కి తీసుకోండి. మీరు పైనుండి భూమిని చూస్తున్నారని ఊహించుకోండి. దేవుడు మరియు ఆయన మంచితనం గురించి మీరు నేర్చుకున్న వాటిని గుర్తు చేసుకోండి. మీరు ఆయనను విశ్వసిస్తున్నారా?

దేవుడు ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛా సంకల్పం అనే వరమును ఇచ్చాడు. మానవజాతి ఆయనను అనుసరించి మంచి చేయవచ్చు లేదా ఆయనను తిరస్కరించవచ్చు మరియు చెడు చేయవచ్చు. ప్రతి ఎంపిక ఫలాలను ఇస్తుంది, మంచి లేదా చెడు కోసం విశ్వాసులు మరియు అవిశ్వాసులు ఇద్దరూ తమ సొంత ఎంపికలు మరియు వారి చుట్టూ ఉన్న వారి ఎంపికల ప్రభావాలను అనుభవిస్తారు. మన స్వంత చెడు ఎంపికల పర్యవసానాలను అంగీకరించడం కష్టం కాదు, అయితే వేరొకరి చెడు ఎంపిక కారణంగా మనం శ్రమలను అనుభవించినప్పుడు దాని గురించి ఏమిటి? లేక ఎక్కడా లేని విధంగా బాధను అనుభవించాలా?

దేవుడు మధ్యవర్తిత్వం వహించి, చెడును ఎంచుకునే మానవజాతి సామర్థ్యాన్ని ఆపినట్లయితే, అప్పుడు స్వేచ్ఛా సంకల్పం ఇక ఉండదు. అలాగే, దేవుడు తనను విశ్వసించే వారిని చెడు నుండి కాపాడి, మంచిని మాత్రమే వారి జీవితాలను తాకడానికి అనుమతించినట్లయితే, అవిశ్వాసులు నొప్పి లేని జీవితానికి నిశ్చయత ఇవ్వడానికి మాత్రమే ఆయన వైపు తిరిగేందుకు ప్రేరేపించబడతారు. అందుకే మీరు ఆయన వైపు తిరిగారా? దేవుడు మీకు సులభమైన జీవితాన్ని ఇస్తాడని మరియు అన్ని చెడుల నుండి మిమ్ములను రక్షించాలని మీరు ఆశించారా?

**మనిషి యొక్క బాధ**

బైబిలులో యోబు అనే వ్యక్తికి అనుకూలమైన జీవితం ఉంది. అతడు భార్య, పిల్లలు మరియు చాలామంది ఉద్యోగులతో విజయవంతమైన వ్యాపారాన్ని కలిగి ఉన్నాడు.

**యోబు 1:8 చదవండి. దేవుడు అతన్ని ఏ విధంగా చూశాడు?**

________________________________________

________________________________________

**యోబు 1:9-11 చదవండి. యోబు గురించి సాతాను దేవునితో ఏమి చెప్పాడు?**

________________________________________

________________________________________

**12వ వచనంలో దేవుడు ఏ విధంగా స్పందించాడు?**

________________________________________

________________________________________

దేవుడు సాతాను ద్వారా యోబు తన ఆస్తులన్నింటినీ కోల్పోవడం, అతని ఉద్యోగులు మరియు పిల్లలు చనిపోవడం మరియు చివరకు అతని ఆరోగ్యం క్షీణించడం ద్వారా అతనిపై కీడును తీసుకురావడానికి దేవుడు అనుమతించాడు. దేవుడు తనని అంతగా బాధపెట్టడానికి ఎందుకు అనుమతిస్తున్నాడో యోబుకు అర్థం కాలేదు. అన్నింటికంటే, అతడు ప్రభువుకు భయపడి, నీతిగా జీవించాడు. ఖచ్చితంగా, అతడు అలాంటి బాధకు అర్హమైనదిగా ఏమీ చేయలేదు.

యోబు 7:20లో యోబు దేవుణ్ణి ఏమి అడిగాడు?

____________________________________________________________

____________________________________________________________

మనం అనేక అధ్యాయాలలో చూడగలిగినట్లుగా, యోబు ప్రశ్నపై వేదన చెందాడు, ఎందుకు? అతడు దేవునికి మొరపెట్టాడు మరియు అతని స్నేహితుల నుండి సలహా కోరాడు. దేవుడు కొంత సేపు మౌనంగా ఉండి చివరికి స్పందించాడు.

యోబు 38:1-3లో దేవుడు ఏమి చెప్పాడు?

____________________________________________________________

____________________________________________________________

యోబు ప్రశ్నకు దేవుడు ఎప్పుడూ సమాధానం చెప్పలేదు. బదులుగా, అతడు యోబు దృష్టిని ఆయన సృష్టిలో ప్రదర్శించబడిన ఆయన శక్తి మరియు మహిమ వైపు మళ్లించడానికి ప్రశ్నలు అడిగాడు. దేవుని ప్రశ్నలు యోబు దృష్టిని తనపై మరియు అతని పరిస్థితుల నుండి తీసివేసాయి మరియు అతనికి దేవుని సార్వభౌమాధికారం గురించి విస్తృత దృక్పథాన్ని ఇచ్చాయి. యోబు 40:3-5 మరియు 42:1-6లో యోబు ఏ విధంగా స్పందించాడు?

మన శ్రమలకు వివరణ కోరడం సహజ ప్రతిస్పందన. ఎందుకు అని అడుగుతున్న యోబులాగా మనం కూడా దేవునికి మొరపెట్టుకుంటాం. అయితే యోబు నుండి మనం నేర్చుకునే అనేక పాఠాలలో ఒకటి, ఎందుకు తప్పు ప్రశ్న. బదులుగా మనం దేవుణ్ణి అడగాలి, మీరు నాకు ఏమి బోధించాలనుకుంటున్నారు? ఈ శ్రమల కాలంలో నా పట్ల నీ సంకల్పం ఏమిటి?

దేవుడు మన జీవితాలలో చెడును తీసుకురాని ప్రేమగల తండ్రి. అయినప్పటికీ, ఆయన తన ఉద్దేశ్యం కోసం మరియు మన అంతిమ మంచి కోసం చెడుచే తాకబడటానికి ఆయన అనుమతిస్తాడు. ఆయనను విశ్వసించే విశ్వాసం కోసం దేవుడిని అడగండి. ఆయన మీ ప్రార్థనకు జవాబిస్తాడు.

## పాఠం 2-శోధనలు మరియు శ్రమ

యోహాను 16:33 చదవండి. పరీక్షలు మరియు కష్టాల గురించి యేసు తన అనుచరులకు ఏమి బోధించాడు?

____________________________________________________________

____________________________________________________________

మనకు కష్టము మరియు బాధ వాగ్దానం చేయబడ్డాయి. శ్రమలను తప్పించు కోవడానికి మనం ఏమీ చేయలేము, అయితే మనం వాటికి ఏ విధంగా ప్రతిస్పందిస్తామో దానికి మనము బాధ్యత వహిస్తాము.

మలాకీ 3:3 చదవండి. మన పరీక్షల ద్వారా దేవుడు ఏమి చేస్తాడు?

____________________________________________________________

____________________________________________________________

మన బాధను దేవుని మరియు ఇతరుల పట్ల మన హృదయాలను కఠినతరం చేయడానికి లేదా మన పరిస్థితులను దేవునికి అప్పగించడానికి మనం అనుమతించవచ్చు, పరీక్షల ద్వారా మన హృదయాలను శుద్ధి చేయడానికి ఆయనను అనుమతించవచ్చు. హృదయాన్ని శుద్ధి చేయడం బంగారాన్ని శుద్ధి చేసినట్లే. బంగారాన్ని నిప్పుతో వేడి చేయడం వల్ల, మలినాలను ఉపరితలంపైకి లేపడం వల్ల వాటిని తొలగించవచ్చు. దేవుడు మనలో ప్రతి ఒక్కరిని శ్రమలను సహించటానికి అనుమతిస్తాడు కాబట్టి మనం శుద్ధి చేయబడి, క్రీస్తు యొక్క స్వరూపంలోకి మార్చబడతాము.

**మహా శ్రమ** - అణచివేత లేదా ఇబ్బందుల నుండి కలిగే వేదన లేదా శ్రమ ఒక విచారణ.

మన పరీక్షల గురించి 1 పేతురు 1:6-7 ఏమి చెపుతోంది?

________________________________________

________________________________________

మనం ఎంత ఎక్కువ పరీక్షలను అనుభవిస్తామో, అంత శుద్ధి అవుతాము. మన హృదయ స్థితిని పరీక్షించడానికి పరీక్షలే ఏకైక మార్గం. బంగారం ఉపరితలంపై స్వచ్ఛంగా కనిపించవచ్చు, అయితే అది కనిపించని అంతరంగంలో మలినాలతో నిండి ఉండవచ్చు. మన పరీక్షలు మన హృదయాల లోతులలో ఏముందో తెలియజేస్తాయి. ఈ ప్రక్రియలో మనం దేవుణ్ణి విశ్వసిస్తే, మన జీవితాలు యేసు క్రీస్తు ప్రేమ, నిరీక్షణ మరియు విశ్వాసంతో నిండిపోతాయి.

రోమా 8:28 - 29 వ్రాయండి.

________________________________________

________________________________________

________________________________________

28వ వచనం స్పష్టంగా ''అన్ని మేలు కోసం కలిసి పనిచేస్తాయి'' అని చెపుతుంది. ప్రధానమైనది విశ్వాసం. మనం దేవుని వాగ్దానాలను విశ్వసించి, మన పరీక్షలు మరియు కష్టాల మధ్య ఆయనను విశ్వసిస్తే, మనం విజయం సాధిస్తాము మరియు దేవుడు మహిమపరచబడతాడు. మన పరీక్షల ద్వారా మన ప్రవర్తనను చూసే వారు మన జీవితంలో క్రీస్తు పనిని చూడగలరు మరియు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా, వారు మనలో ఆయన ప్రతిబింబాన్ని చూడవచ్చు.

యోబు తన శ్రమల సమయంలో నమ్మకమైన సేవకుడిగా మిగిలిపోయాడు, దీని ఫలితంగా మరింత నమ్మకం, గొప్ప విశ్వాసం మరియు దేవునితో లోతైన సాన్నిహిత్యం ఏర్పడింది.

యోబు 42:11-16 చదవండి. యోబు శ్రమలకు దేవుడు ఏ విధంగా ఓదార్పునిచ్చాడు? (11వ వచనం)

________________________________________

________________________________________

యోబు జీవిత అంతం ఏ విధంగా ఉంది? (12-16 వచనాలు)

________________________________________

________________________________________

యోబు తన శ్రమలకు దేవుణ్ణి నిందించడానికి నిరాకరించాడు మరియు అతని శ్రమల ద్వారా ఆయనను విశ్వసించాడు. దేవునిపై యోబుకున్న విశ్వాసం అతని హృదయంలో ద్వేషం స్థిరపడడానికి చోటు లేకుండా పోయింది. యోబు విశ్వాసం తన కుటుంబం మరియు స్నేహితుల ద్వారా తన పరలోక తండ్రి నుండి ఓదార్పును పొందేలా చేసింది. దేవుడు కూడా యోబు విశ్వసనీయతకు

అంతకు ముందున్న దానికంటే రెండింతలు బహుమానం ఇచ్చాడు. అన్ని బాధలు సమృద్ధిగా భూసంబంధమైన ఆశీర్వాదాలకు దారితీస్తాయని దీని అర్థం కాదు. దీనికి విరుద్ధంగా, ఈ జీవితంలో నిశ్చయత ఇచ్చేది కష్టమే. అయితే ప్రస్తుతం మనం ఎలాంటి బాధలు, పరీక్షలు లేదా కష్టాలు అనుభవించినా, ఇక కన్నీళ్లు లేదా బాధలు ఉండని దేవుని సన్నిధిలో నిత్యత్వం గడిపే వాగ్దానం మనకు ఉంది.

2 కొరింథీ 1:3-4 చదవండి. ఇతరులకు సహాయం చేయడానికి మీ అనుభవాలు ఏ విధంగా ఉపయోగించబడతాయి?

________________________________________________________________________________

________________________________________________________________________________

దేవుడు మీ నుండి చీకటిని తొలగించని సమయాలు ఉంటాయి, అయితే ఆయనను విశ్వసించండి అని యేసు చెప్పాడు. దేవుడు దయలేని స్నేహితుడిలా కనిపిస్తాడు, అయితే ఆయన దయలేనివాడు కాదు, ఆయన అసహజ తండ్రిలా కనిపిస్తాడు, అయితే ఆయన అటువంటి కాదు, ఆయన అన్యాయమైన న్యాయమూర్తిలా కనిపిస్తాడు, అయితే ఆయన అన్యాయస్తుడు కాదు. అన్ని విషయాల వెనుక దేవుని మనస్సు యొక్క తలంపును బలంగా ఎదుగుతూ ఉండనివ్వండి. దేవుని చిత్తం లేకుండా ఏమీ జరగదు, కాబట్టి మీరు ఆయనపై సంపూర్ణ విశ్వాసంతో విశ్రాంతి తీసుకోవచ్చు. - ఆస్వాల్డ్ ఛాంబర్స్

దేవునికి శాశ్వతమైన ప్రణాళిక ఉంది: మంచి విజయం సాధిస్తుంది మరియు అన్ని చెడులు, బాధలు మరియు దుఃఖం నిలిచిపోతాయి. మనకు బాధ కలిగించిన వారి పట్ల మనము ద్వేషాన్ని కలిగి ఉండడాన్ని ఎంచుకోవచ్చు లేదా సార్వభౌమాధికారం గల దేవునిపై మన విశ్వాసాన్ని ఉంచవచ్చు మరియు ఇతరుల నేరాలను మరియు వైఫల్యాలను క్షమించవచ్చు.

మీరు క్రీస్తును రక్షకుడిగా మరియు ప్రభువుగా అంగీకరించి నప్పుడు, మీ శాశ్వతమైన గమ్యం కోసం మీరు దేవునిపై నమ్మకం ఉంచారు. మీరు మీ గత అనుభవాలు మరియు ప్రస్తుత పరిస్థితులతో కూడా ఆయనను విశ్వసించాలి. దేవుడు మాత్రమే మీ పరీక్షలలో మరియు మీ కష్టాల ద్వారా మిమ్మలను ఓదార్చగలడు మరియు వాటికి న్యాయంగా ప్రతిస్పందించడానికి మీకు బలాన్ని కూడా ఇస్తాడు. ఆయన మాత్రమే చెడు నుండి మంచి చేయగలడు మరియు విచ్ఛిన్నమైన సంబంధాలను పునరుద్ధరించగలడు. మీ శ్రమల మధ్య దేవుని వాక్యం పట్ల మీ విధేయత మీకు సమాధానమును తెస్తుంది మరియు ప్రభువైన యేసు క్రీస్తుకు స్తోత్రము, ఘనత మరియు మహిమను తెస్తుంది.

1 పేతురు 1:3-7 చదవండి. ఈ వచనం మీ పరిస్థితులకు ఏ విధంగా వర్తిస్తుంది?

________________________________________________________________________________

________________________________________________________________________________

________________________________________________________________________________

## పాఠం 3 ఎందుకు క్షమించాలి?

నేను నా తండ్రిని క్షమించాలని ప్రభువు నా హృదయంపై ఆకట్టుకున్నాడని నేను భావించినప్పుడు, నేను వెంటనే ప్రతిఘటించాను. నేను చాలా వారాలపాటు దేవునితో కుస్తీ పట్టాను, నా విరోధమును విడిచిపెట్టకూడదనుకున్నాను. నేను అతనిని ఎందుకు క్షమించాలి? అతడు నాకు ఎప్పుడూ క్షమాపణ చెప్పలేదు. అతడు నా క్షమాపణకు అర్హుడా?

**మూలాధార సత్యం**

దేవుడు మనలను తన స్వారూప్యంలోనికి మార్చడానికి మరియు అటువంటి అనుభవాలతో ఉన్నవారిని ఓదార్చడం, మనలను సిద్ధపరచ డానికి ఆయన ఈ కష్టాలనూ, శ్రమలను వినియోగిస్తాడని బైబిలు చెపుతుంది.

ఋణం క్షమించబడినప్పుడు, చెల్లింపు హక్కులు సమర్పించ బడతాయి. నాకు అన్యాయం చేసిన వారిని నేను క్షమించినట్లయితే, వారిపట్ల కోపంగా మరియు పగనుతో విడిచిపెడతాను. నేను ప్రతీకారం తీర్చుకునే

స్వేచ్ఛను కూడా విడిచిపెడతాను. నేను నా స్వంత శక్తిని వదులుకుంటాను మరియు నష్టాన్ని నేనే గ్రహిస్తాను. నిజమైన క్షమాపణ అనర్హమైనది, అర్హత లేనిది మరియు ఉచితం. ఇది న్యాయమైనది లేదా సరియైనది కాదు. కాబట్టి ఎందుకు క్షమించాలి?

**దేవుడు క్షమించమని ఆజ్ఞాపిస్తాడు. లూకా 6:35-37లో యేసు ఏమి చెప్పాడు?**

____________________________________________________________________________

____________________________________________________________________________

**కొలస్సీ 3:12-13లో దేవుడు ఎన్నుకున్న ప్రజల లక్షణాలు ఏమిటి?**

____________________________________________________________________________

____________________________________________________________________________

మన పరలోకపు తండ్రికి విధేయత చూపడం ఐచ్ఛికం కాదు. మన స్వంత కోరికల ఆధారంగా దేవుని ఆజ్ఞలను పాటించాలని మనం ఎన్నుకుని, ఎంచుకుంటే, మనం ఫలించని, పనికిరాని మరియు ఆత్మీయంగా బంజరు జీవితాలను జీవిస్తాము.

**క్షమించేవారు క్రీస్తు రూపాన్ని ధరిస్తారు. లూకా 23:34లో యేసు ప్రార్థన ఏమిటి?**

____________________________________________________________________________

____________________________________________________________________________

క్రైస్తవులుగా, క్రీస్తు నామాన్ని నశించిన వారి యొద్దకు తీసుకువెళ్లే హక్కు మరియు పిలుపు మనకు ఉంది. క్రైస్తవుడు అనే పదానికి "చిన్న క్రీస్తు" అని అర్థం. ఆయన నడిచినట్లే మనం కూడా నడవడానికి సిద్ధంగా ఉండాలి. అపరాధులకు క్షమాపణ తీసుకురావడానికి క్రీస్తు ఈ భూమిపైకి వచ్చాడు, సిలువపై క్షమాపణ యొక్క అంతిమ చర్యను ప్రదర్శించాడు. లోకానికి క్షమాపణ ప్రకటించడాన్ని కొనసాగించాలని ఆయన సంఘమును ఆదేశించాడు. మనం ఆయన పేరును ధరించాలంటే, మనలను బాధపెట్టిన వారిని క్షమించాలి. క్షమాపణ యొక్క ప్రయోజనం ఏమిటి?

> **క్షమించడం-** వదులుకోవడం, రాజీనామా చేయడం, చేసిన తప్పుకు వ్యతిరేకంగా క్రోధాన్ని అనుభవించడం మాని వేయడం, విమోచించడం, మన్నించడం

**క్షమాపణ నిందలు మరియు శ్రమల చక్రాన్ని విచ్ఛిన్నం చేస్తుంది.**

మనం మనతో నిజాయితీగా ఉంటే, వారి నేరాలకు ఎవరైనా నిరంతరం నిందలు వేయడం ఎంత బాధాకరమైనదో మనం అంగీకరిస్తాము. ఇది చర్చనీయంగా నేరం కంటే చాలా బాధాకరమైనది. నేరస్థుడికి కూడా ఇది బాధాకరమైనది, ప్రత్యేకించి వారు సవరణలు చేయాలనుకుంటే. క్షమాపణను విస్తరించడం కష్టంగా ఉంటుంది ఎందుకంటే ఇది నింద మరియు న్యాయబద్ధత యొక్క అన్ని ప్రశ్నలను పరిష్కరించదు, హాస్యాస్పదంగా, క్షమాపణ పొడిగించిన తరువాత అటువంటి ప్రశ్నలు అసంబద్ధం అవుతాయి. క్షమాపణ కలహాల నుండి బయటపడే మార్గాన్ని అందిస్తుంది మరియు సంబంధాన్ని మళ్లీ ప్రారంభించడానికి అనుమతిస్తుంది.

ఆది 37-45లో నమోదు చేయబడిన యోసేపు జీవితం క్షమాపణ శక్తికి ఒక అందమైన ప్రదర్శనను అందిస్తుంది. మీరు యోసేపు కథను చదవకపోతే, నేను మీకు సలహా ఇస్తున్నాను. యోసేపు తన సొంత సహోదరులచే తప్పుగా అర్థం చేసుకోబడ్డాడు, తప్పుగా ప్రవర్తించబడ్డాడు, ద్రోహం చేయబడ్డాడు, విడిచిపెట్టబడ్డాడు మరియు బానిసగా విక్రయించబడ్డాడు. అతడు భరించిన ప్రతిదానితో సంబంధం లేకుండా, అతడు తన జీవితంలో విరోధము యొక్క మూలాన్ని పట్టుకోవడానికి నిరాకరించాడు. విడిపోయిన సంవత్సరాల తరువాత, తన సహోదరులతో తిరిగి కలవడానికి కొంతకాలం ముందు, అతడు తన మొదటి కుమారుడికి మనష్షే మరియు అతని రెండవ కుమారుడకు ఎఫ్రాయిము అని పేరు పెట్టడం ద్వారా దేవుడు తన జీవితంలో చేసిన స్వస్థత కార్యానికి సాక్ష్యమిచ్చాడు.

**ఆదికాండము 41:51-52 చదవండి. ఈ రెండు పేర్లకు అర్థం ఏమిటి?**

____________________________________________________________________________

____________________________________________________________________________

**మూలాధార సత్యం**

**ప్రతి ఒకరూ క్షమించాలని దేవుడు అందరికీ ఆజ్ఞాపిస్తున్నాడు. విధేయత చూపేవారు ఆయన కుమారుని పోలికను భరిస్తారు, మరియు ఆరంభించ డానికి స్వస్థతనూ, సమాధానపరచబడడాన్ని అనుమతిస్తారు.**

**మరచిపోవడమంటే, ఈ కోణంలో, జ్ఞాపకం ఉంచుకోవడం మానేయడం కాదు, అయితే వదిలివేయడం-బాధకరమైన విషయాల జ్ఞాపకశక్తి మీ ప్రస్తుత జీవితాన్ని నియంత్రించనివ్వడం మానేయడం. యోసేపు తన సహోదరుల కారణంగా భయంకరమైన పరిస్థితులను భరించాడు. వారిపట్ల ద్వేషం కనబరచడానికి బదులు, అతడు ఐగుప్తులో ఒంటరిగా గడిపిన సుదీర్ఘ సంవత్సరాలలో తన విరిగిన హృదయాన్ని స్వస్థపరిచేలా దేవుడు అనుమతించాడు. యోసేపు యొక్క ఫలవంతం నేరుగా అతని మతిమరుపుకు సంబంధించినది. అతడు తన భావాలు, భావోద్వేగాలు మరియు తన గతంతో దేవుణ్ణి విశ్వసించాలని ఎంచుకున్నాడు. అవకాశం దొరికినప్పుడు, అతడు తన సహోదరులకు ప్రేమ, క్షమాపణ మరియు కృపను అందించాడు.**

**ఆది 45:5 – 8 చదవండి. యోసేపు తన సహోదరులతో ఏమి చెప్పాడు?**

______________________________________________

______________________________________________

**ఆది 45:15 చదవండి. యోసేపు ఏమి చేసాడు?**

______________________________________________

______________________________________________

**యోసేపు వారిని నిందించలేదు లేదా వివరణ కోరలేదు. అతడు కేవలం వారికి కరుణ మరియు క్షమాపణ అందించాడు. క్షమాపణ యోసేపు మరియు అతని సహోదరులు తిరిగి కలుసుకోవడానికి మరియు నూతన సంబంధాన్ని ప్రారంభించడానికి మార్గం సుగమం చేసింది.**

**క్షమాపణ నేరస్థుడిలోని అపరాధ భారాన్ని తగ్గిస్తుంది.**

**ఆదికాండము 50:15 చదవండి. యోసేపు సహోదరులు దేనికి భయపడ్డారు?**

______________________________________________

______________________________________________

**ఆది 50:19-21లో యోసేపు ఏ విధంగా స్పందించాడు?**

______________________________________________

______________________________________________

**సహోదరులు తమ దుఃఖాన్ని మరియు అపరాధాన్ని వారి సమాధుల వద్దకు తీసుకువెళ్లారు, అయితే యోసేపు వారికి క్షమాపణలు చెప్పాడు. సంపాదించని మరియు అర్హత లేని, అతని క్షమాపణ వారి అపరాధాన్ని తొలగించి వారి సంబంధాన్ని పునరుద్ధరించింది. ఇది తెలిసినట్లుగా అనిపిస్తుందా?**

పాపం లోకంలోనికి ప్రవేశించినప్పుడు, మనం నిత్యత్వం కోసం మన అపరాధం మరియు అవమానంతో జీవించడం విచారకరం. అయితే దేవుడు మన అపరాధాన్ని తొలగించడానికి మరియు ఆయనతో మన సంబంధాన్ని పునరుద్ధరించడానికి క్రీస్తును పంపడం ద్వారా క్షమాపణలో తన చేతిని విస్తరింప చేశాడు. క్రీస్తు ద్వారా మీరు పొందిన క్షమాపణకు మీరు అర్హులా?

## పాఠం 4 - క్షమించకపోవడం యొక్క మూల్యం

క్షమాపణ ఉచితం అయితే, ప్రత్యామ్నాయం ఖరీదైనది. క్షమాపణ ఇవ్వడానికి నిరాకరించడం అంటే చేసిన తప్పులకు చెల్లింపును గట్టిగా అడిగే హక్కును కొనసాగించడం. క్షమించటానికి ఇష్టపడకపోవటం వలన విరోధము మరియు పగ ఏర్పడుతుంది.

పగ గతాన్ని అంటిపెట్టుకుని ఉంటుంది, పదే పదే దానిని పునశ్చరణ చేస్తుంది. పొట్టును తీయడం వలె, ఆగ్రహం గాయాలను నయం చేయకుండా నిషేధిస్తుంది. విరోధము అనేది ఎదురయ్యే ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసే విషం. మీ హృదయంలో విరోధము ఉంటే, అది ప్రభావితం చేసింది మరియు మీరు కలిగి ఉన్న ప్రతి సంబంధాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటుంది. క్షమాపణ ఒక్కటే విరుగుడు.

**మూలాధార సత్యం**

క్షమించకపోవడం ఆగ్రహానికి దారితీస్తుంది, ఇతర సంబంధాలను అపవిత్రం చేస్తుంది మరియు మానవ హృదయాన్ని ఇబ్బంది పెడుతుంది.

**విరోధము గురించి హెబ్రీయులు 12:15 ఏమి చెపుతుంది?**

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

విరోధము అనేది హృదయంలో వేళ్ళూనుకొని, కష్టాలను కలిగించే, బంధాలను అపవిత్రం చేసే మరియు దేవుడు మన జీవితాలలో ఉత్పత్తి చేయాలనుకున్న మంచి ఫలాల పెరుగుదలకు ఆటంకం కలిగించే విరోధము ఫలాలను ఉత్పత్తి చేయడానికి పెరుగుతుంది.

ఎఫెసీ 4:31 చదవండి. విరోధమును అంటిపెట్టుకుని ఉన్న వ్యక్తి హృదయంలో ఏ సాక్ష్యం ఉంది?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

### క్షమించలేనితనం యొక్క ఫలం

క్రింది లక్షణాలలో ఏవైనా మీ జీవితంలో స్పష్టంగా కనిపిస్తున్నాయా? మీరు గుర్తించిన వాటి పక్కన తనిఖీ గుర్తు ఉంచండి.

- అహంకారం
- స్వనీతి స్వీయ జాలి
- భావోద్వేగ అస్థిరత
- ఆందోళన, ఉద్రిక్తత మరియు ఒత్తిడి
- ఆరోగ్య సమస్యలు
- తినడం విషయంలో సమస్యలు
- సంబంధాలపై నమ్మకం లేకపోవడం
- వివాహంలో సాన్నిహిత్యం లేకపోవడం
- లైంగిక పనిచేయకపోవడం
- ఇతరులపై తీర్పు మరియు విమర్శనాత్మక
- అతి సున్నితమైన, సులభంగా మనస్తాపం చెందడం
- సమాధానం మరియు ఆనందం లేకపోవడం
- యేసుతో విరిగిన సహవాసం

**క్రోధం** - కఠినంగా నిందలు వేసే స్థితిలో ఉండడం, శత్రుత్వం లేదా క్రూరత్వంతో కూడిన స్వభావం,

**ఆగ్రహం** - భావోద్రేక అనుభూతి స్థితి భావోద్వేగం - ఏదైనా ఒక తప్పు, అవమానం, తరచుగా క్రూరత్వంతోనూ, శత్రుత్వంతోనూ ద్వేషంతోనూ కూడుకొన్నవి,

**ఉగ్రత** - హింసాత్మక కోపం లోతైన మరియు చెడ్డమాటలు - బాధించే మాటలు, దుర్నీతి, దౌర్జన్యపూరితమైన, అసహ్యకరమైన విపత్తును ఉత్పత్తి చేయడం, దుఃఖం, బాధ.

**కల్మషం** - దుష్ట చిత్తం, చట్టవిరుద్ధమైన చర్య జరిగించాలనే ఉద్దేశ్యంతో వ్యక్తీకరించబడిన మానసిక స్థితి, హానికరం

క్షమించడానికి నిరాకరించే వారి పర్యవసానాల గురించి యేసు తన శిష్యులతో ఒక ఉపమానాన్ని పంచుకున్నాడు. మత్తయి 18:21 - 35 చదవండి.

27వ వచనంలో తన సేవకుని పట్ల యజమాని మనోవైఖరి ఏమిటి?

______________________________

______________________________

28వ వచనంలో సేవకుడు తన తోటి సేవకుడితో ఏ విధంగా ప్రవర్తించాడు?

______________________________

______________________________

34వ వచనం ప్రకారం, తన సేవకుడు క్షమించడానికి ఇష్టపడనందుకు యజమాని ఏ విధంగా స్పందించాడు?

______________________________

______________________________

35వ వచనంలో యేసు ఏమి హెచ్చరించాడు?

______________________________

______________________________

సిలువపై వ్రేలాడిన క్రీస్తు నుండి మనకు లభించిన క్షమాపణ మరియు రక్షణ గురించి ఆలోచించండి. ఇతరులకు క్షమాపణ చెప్పడానికి నిరాకరిస్తే మనం ఏ విధంగా ఆయన నుండి క్షమాపణను పొందగలము.

ఈ ఉపమానం తిరిగి జన్మించిన దేవుని బిడ్డ క్షమించటానికి ఇష్టపడకపోతే అతడు లేదా ఆమె శాశ్వతమైన నాశనాన్ని అనుభవిస్తారని బోధించదు అయితే, వారి క్షమించరానితనం కారణంగా వారు ఖైదు చేయబడతారని ఇది బోధిస్తుంది - గత బాధను తిరిగి పొందే స్థిరమైన చక్రంలో చిక్కుకుపోతుంది. మనం మరియు ఇతరుల వల్ల కలిగే బాధ నుండి విముక్తి పొందడం సాధ్యమేనా? పాపం మరియు విచ్ఛిన్నతతో నిండిన లోకంలో మనం ఇతరులతో ఏ విధంగా సామరస్యంగా జీవించాలి?

## పాఠం 5 - ఒకరితో ఒకరు ఏ విధంగా సంబంధం కలిగి ఉండాలి

### నీ పొరుగువారిని ప్రేమించు

మనం ఒకరితో ఒకరు ఏ విధంగా ఉండాలో బైబిలు స్పష్టమైన సూచనలను అందిస్తుంది.

మత్తయి 22:37-40 చదవండి. యేసు ప్రకారం, రెండు గొప్ప ఆజ్ఞలు ఏమిటి?

---

---

ఇతరుల పట్ల మనకున్న ప్రేమ ఎంత ముఖ్యమో ఆయన పట్ల మనకున్న ప్రేమ కూడా అంతే ముఖ్యమైనదని యేసు స్వయంగా చెప్పాడు. మీరు ఏది సులభంగా కనుగొంటారు? వాస్తవానికి ఆ ప్రశ్న అలంకారికమైనది. మొదట మిమ్మలను సంపూర్ణంగా మరియు బేషరతుగా ప్రేమించే వ్యక్తిని ప్రేమించడం, మీ స్థానంలో అతని జీవితాన్ని వదులుకోవడం కష్టం కాదు. అయితే మిమ్మలను స్థిరంగా విఫలమయ్యే, షరతులతో మరియు అసంపూర్ణంగా ప్రేమించే మరియు అనుకోకుండా లేదా ఉద్దేశపూర్వకంగా మీకు బాధ కలిగించే వ్యక్తులను ప్రేమిస్తున్నారా? అది సులభమా?

1 యోహాను 4:19-21 సంక్షిప్త పరచండి.

---

---

మనం నేర్చుకున్న మొదటి విషయం, దేవుని పట్ల మనకున్న ప్రేమ మన పట్ల ఆయనకున్న ప్రేమకు ప్రతిస్పందన. రెండవ అంశం ఏమిటంటే, దేవుణ్ణి ప్రేమించడంలో ఇతరులను ప్రేమించడం కూడా ఉంటుంది. ఆయన మీ జీవితంలో ఉంచిన వ్యక్తులను కూడా ప్రేమించకుండా మీరు దేవుని పట్ల ప్రేమను పొందలేరు.

రోమా 13:8-10 చదవండి. ఈ వచనాలలో మీకు ఏది ప్రత్యేకంగా నిలుస్తుంది?

---

---

క్రైస్తవునిగా, మీరు మీ పొరుగువారికి ప్రేమ విషయంలో మీరు రుణపడి ఉంటారు. మీరు దానిని పరిగణించారా? మీరు ఇకపై మీరు మీ పాపాల విషయంలో రుణపడి లేరు, మీ పాపాలకు క్రీస్తు ఆ ఋణాన్ని సిలువపై చెల్లించాడు. అయితే ఆయన రక్షణను అంగీకరించడం చేత మీరు మీ పొరుగువారిని ప్రేమించే రుణంపై చర్య తీసుకుంటారు. ఖచ్చితంగా నా పొరుగువాడు ఈ వ్యక్తిగా లేడు లేదా ఆ వ్యక్తిగా లేడు, నిజానికి వారు నాకు ఏమి చేసారో చూడండి, అని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు

**మత్తయి 5:43 - 48 సంక్షిప్తపరచండి**

______________________________________________________________________________
______________________________________________________________________________
______________________________________________________________________________

మీరు మీ ప్రేమను ఎవరి నుండి నిరోధించగలరు? సమాధానం ఎవరూ కాదు. అందరినీ ప్రేమించడం నీ ఋణం. ఎందుకు? క్రింద 1 కొరింథీ 6:20 వ్రాయండి.

______________________________________________________________________________
______________________________________________________________________________

మీరు ఎటువంటి మినహాయింపులు లేకుండా ప్రతి ఒక్కరికీ క్రీస్తును మహిమపరచాలి మరియు ప్రతిబింబించాలి. ప్రేమ లేని లేదా క్రీస్తులాగా లేని ఇతరుల పట్ల దీర్ఘకాలిక ఆలోచనలు లేదా ప్రవర్తనలు క్షమించరానివి మరియు దేవుని పట్ల మరియు వ్యక్తి పట్ల పశ్చాత్తాపం అవసరం.

**మత్తయి 5:23 - 24లో యేసు ఏమి బోధించాడు?**

______________________________________________________________________________
______________________________________________________________________________

మనం బలిపీఠానికి ఎప్పుడు వెళ్తాము? ఇది యేసుతో మన సహవాసాన్ని సూచిస్తుంది - ప్రార్థన మరియు ఆరాధనలో మన సమయాన్ని మరియు ఆయన పేరు మీద చేసే ఏదైనా సేవ. ఇతరులతో మనకున్న సంబంధాలు ఆయనకు ఎంత ముఖ్యమైనవో యేసు బోధించాడు. ఇది ఆయన తేలికగా తీసుకునే విషయం కాదు, మనం కూడా చేయకూడదు. మీకు క్షమాపణ కావాల్సిన వారు ఎవరైనా ఉన్నట్లయితే, లేదా ఎవరైనా క్షమించాల్సిన అవసరం ఉన్నట్లయితే, ఈ క్షణంలోనే వారితో సమాధానపడమని యేసు మీకు ఆదేశిస్తున్నాడు.

> **సమాధానపరచడం** – స్నేహాన్ని పునరుద్ధరించడానికి, సమాధానం, లేదా తిరిగి దయ చూపించడం, సామరస్యంలోనికి తిరిగి తీసుకు రావడం, తిరిగి పొందుటకు సహవాసాన్ని పునరుద్ధరించడం.

**సమాధానపరచబడడం**

మానవజాతి పతనం నుండి విచ్ఛిన్నమైన వాటన్నింటినీ పునరుద్ధరించాలని దేవుని హృదయం కోరుకుంటుంది. క్రీస్తు ఈ భూమిపైకి రావడానికి కారణం అదే-దేవునికి మరియు పాపం వల్ల ఏర్పడిన ఆయన సృష్టికి మధ్య ఉన్న అగాధాన్ని తొలగించడానికి. క్రీస్తు ద్వారా, దేవుడు మరియు మానవజాతి మధ్య సంబంధం సమాధానపడుతుంది.

దేవునితో సమాధానపడిన సంబంధమే మనకు లభించే గొప్ప వరము మరియు దేవుని హృదయం యొక్క గొప్ప కోరిక, అయితే ఈ పునరుద్ధరణ ప్రారంభం మాత్రమే. ఎఫెసీ 4:31,32 చదవండి. ఇతరులతో మన సంబంధాల పట్ల దేవుని కోరిక ఏమిటి?

చాలామంది క్రైస్తవులు ఒకరిపట్ల ద్వేషం, పగ లేదా క్షమించరాని భావం కలిగి ఉంటారు. ఈ భావాలు వారు పొందిన నొప్పికి తార్కిక భావోద్వేగ ప్రతిస్పందన అని నిర్ధారించడం సులభం. బహుశా వారిని బాధపెట్టిన వ్యక్తి వారు చేసిన దానికి తగినంతగా బాధపడలేదు లేదా వారి ప్రవర్తనకు తగినంత బాధ్యత తీసుకోలేదు. వారు తమ గాయపడిన పరిస్థితిని సమర్థించుకోవడానికి

ప్రయత్నించవచ్చు మరియు వారు అనుభవించిన కష్టాలకు ఇతరుల నుండి సానుభూతిని పొందవచ్చు. మీరు సంబంధం కలిగి ఉండగలరా?

*నేను ఎంత మేరకు ఇతరులను క్షమించడానికి ఇష్టపడుతున్నాను అనేది నా తండ్రియైన దేవుడు నా పట్ల చూపిన క్షమాపణను వ్యక్తిగతంగా అనుభవించాను అనేదానికి స్పష్టమైన సూచన. - ఫిలిప్ కెల్లర్*

మీ జీవితంలోని గత మరియు ప్రస్తుత సంబంధాలను పరిగణించండి. మీతో రాజీపడని వారు ఎవరైనా ఉన్నారా? మీరు ఎవరినైనా బాధపెట్టారా ? మిమ్మలను బాధపెట్టిన లేదా బాధపెట్టిన ఎవరైనా? ఎవరు గుర్తుకు వస్తారు?

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

మీ హృదయంలో విరోధము, పగ లేదా క్షమించరానితనం ఉన్నట్లు మీకు అనిపిస్తే, అయితే మీకు మూలం ఖచ్చితంగా తెలియకపోతే, మీ ఆలోచనలను క్రింద వ్రాయండి.

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

క్షమాపణ మరియు సమాధానము రెండు వేర్వేరు విషయాలు అని అర్థం చేసుకోవడం ముఖ్యం. మీకు బాధ కలిగించిన ఎవరికైనా క్షమాపణ ఇవ్వవచ్చు, అయితే గతంలో విచ్ఛిన్నమైన సంబంధాల కోసం దైవిక సమాధానము ఉంటుంది. అపరిచితులతో లేదా సాధారణ పరిచయస్తులతో సమాధానపడాల్సిన అవసరం లేదు.

తెలివైన సరిహద్దులు అవసరమయ్యే కొన్ని సమాధానపడిన సంబంధాలు కూడా ఉన్నాయి. క్షమాపణ మరియు సమాధానము మీ పట్ల అగౌరవంగా లేదా కఠినంగా వ్యవహరించే స్వేచ్ఛను అవతలి వ్యక్తికి ఇవ్వదు. మిమ్మలను బాధపెట్టిన కొందరు వ్యక్తులు మీరు వారిని క్షమించిన తరువాత కూడా మానసిక లేదా శారీరక నొప్పిని కలిగిస్తూ ఉండవచ్చు. మీ మానసిక మరియు శారీరక శ్రేయస్సు కోసం సరిహద్దులను ఏర్పరచడం చాలా అవసరం. విజయవంతమైన సమాధానము సమాధానం మరియు దయతో కూడి ఉంటుంది, అయితే అవివేకమైన సమాధానము మరింత బాధ మరియు గందరగోళానికి దారి తీస్తుంది. మీకు అవసరమైతే, మీ సమాధానము సంబంధాల కోసం తెలివైన సరిహద్దులను ఏర్పరచడంలో సహాయపడటానికి మీ కాపరి లేదా పరిణతి చెందిన క్రైస్తవ స్నేహితుడి నుండి సలహా తీసుకోండి.

**పాఠం 6 - క్షమించే దశలు**

**మీరు క్షమించబడవలసిన అవసరం ఉన్న యెడల**

మీ పాపం ద్వారా ప్రభావితమైన మీ జీవితంలో ఏవైనా రాజీపడని సంబంధాలను మీకు వెల్లడించమని పరిశుద్ధాత్మను అడగండి. మీరు ఇతరులకు ఏ విధంగా బాధ కలిగించారో ప్రస్తుతం మీకు తెలియకపోవచ్చని గుర్తుంచుకోండి. పరిశుద్ధాత్మ మీ పాపాన్ని ఏదైనా మీ సంబంధాలలో గతంలో, వర్తమానంలో లేదా భవిష్యత్తులో ఏదో ఒక సమయంలో బహిర్గతం చేసినట్లయితే-మీరు మిమ్మలను మీరు తగ్గించుకొని ఈ దశలను అనుసరించాలి.

**దశ 1వ మీ పాపాన్ని దేవుని వద్ద ఒప్పుకొని, మిమ్మలను క్షమించమని అడగండి.**

1 యోహాను 1:9 చదవండి. మన పాపాలను ఆయనతో ఒప్పుకున్నప్పుడు దేవుడు ఏ విధంగా స్పందిస్తాడు?

______________________________________________________________________________

______________________________________________________________________________

**కీర్తన 103:12 చదవండి. ఆయన మన పాపాన్ని ఏమి చేస్తాడు?**

మీ నిర్దిష్ట పాపాన్ని క్షమించమని కోరుతూ, దేవునికి మొర పెట్టడానికి ఒక్కక్షణం వెచ్చించండి. విశ్వాసం ద్వారా, దేవుని సంపూర్ణ క్షమాపణ మరియు ప్రక్షాళనను అంగీకరించండి. ఆయన ప్రేమతో మీ హృదయాన్ని నింపమని మరియు తదుపరి దశకు లోబడి ఉండటానికి బలాన్ని మరియు సుముఖతను అందించమని పరిశుద్ధాత్మను అడగండి.

**మూలాధార సత్యం**

ఎవరినైనా మనం గాయపరచినట్లయితే వారి దగ్గరికి వెళ్ళమని దేవుని వాక్యం మనకు ఆజ్ఞాపిస్తుంది, మరియు వినయంగా క్షమించమని అడగండి

**దశ 2: మీరు తప్పు చేసిన వ్యక్తికి వినయంగా క్షమాపణలు చెప్పండి మరియు వారి క్షమాపణ కోసం అడగండి.**

ఆంగ్ల భాషలోని అత్యంత శక్తివంతమైన పదబంధాలలో ఒకటి "నేను తప్పు చేశాను. దయచేసి నన్ను క్షమించండి" మీరు చేయగలిగితే, ఈ పదాలను ముఖాముఖిగా పంచుకోమని నేను మిమ్మలను ప్రోత్సహిస్తున్నాను. ఇది మరింత కష్టం కావచ్చు, అయితే అది సాధారణంగా మరింత ప్రభావ వంతంగా ఉంటుంది. అయితే, వ్యూహరచన కారణంగా, మీరు వాటిని ఫోన్ లేదా వ్రాతపూర్వకంగా ఏదైనా సముచితమైన ఆధునిక సమాచారము బయటకుపోయే మార్గం ద్వారా భాగస్వామ్యం చేయాల్సి రావచ్చు. మీ గర్వం, పరధ్యానం లేదా ఇతర అడ్డంకులు ఈ విధేయత చర్యను ఆలస్యం చేయనివ్వవద్దు. మరింత మద్దతు కోసం, మీతో కలిసి ప్రార్థించమని మరియు మీరు అన్యాయం చేసిన వారితో సమాధానపడేందుకు మీకు జవాబుదారీగా ఉండమని నమ్మదగిన క్రైస్తవ స్నేహితుడిని అడగండి.

**ఒకవేళ మీరు క్షమించాల్సిన అవసరం ఉన్నట్లయితే**

మీ జీవితంలో మీరు ఎవరి పట్ల ద్వేషాన్ని కలిగి ఉంటారో వారిని బహిర్గతం చేయమని పరిశుద్ధాత్మను అడగండి. మీ హృదయానికి స్వస్థత తీసుకురావడానికి దేవుణ్ణి అనుమతించడానికి, మిమ్ములను మీరు తగ్గించుకోవాలి మరియు ఈ దశలను అనుసరించాలి.

**దశ 1వ విధేయతతో క్షమించే శక్తి కోసం దేవుడిని అడగండి.**

1 యోహాను 5:14 మరియు మత్తయి 21:22 నుండి మీరు ఏమి నేర్చుకుంటారు?

మీరు విశ్వాసంతో "ఆయన చిత్తానుసారంగా ఏదైనా" అడిగితే, మీరు దానిని స్వీకరిస్తారని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. క్షమాపణ హృదయం అనేది దేవుడు మీకు ఇవ్వాలని కోరుకునే లక్షణం, అయితే మీరు దాని కోసం అడగాలి. ఇది సహజంగా రాదు మరియు కొన్ని సమయాలలో చాలా కష్టంగా ఉంటుంది, అయితే మీరు పాటించాల్సిన బలాన్ని మీకు ఇస్తానని దేవుడు తన వాగ్దానానికి నమ్మకంగా ఉంటాడు.

**2వ దశ: మీ క్షమాపణను తెలియజేయండి.**

క్షమించు అనే పదం ఒక క్రియ, అంటే దానికి చర్య అవసరం. ఇది ఏకాంతంలో చేసే నిష్క్రియ, శబ్ద వ్యక్తీకరణ కాదు. భౌతిక వరమును ఇచ్చినట్లుగా ఒక నిర్దిష్ట వ్యక్తికి ఇది తప్పక ఇవ్వాలి. ఎవరికైనా పెన్సిల్ ఇచ్చినట్లుగా ఆలోచించండి. నాకు నేను చెప్పుకుంటే, నేను పీటర్‌కి ఈ పెన్సిల్ ఇస్తాను, అయితే నేను భౌతికంగా పీటర్కి పెన్సిల్ ఇవ్వను, నేను పీటర్‌కి పెన్సిల్ ఇచ్చానా? ఖచ్చితంగా కాదు. పీటర్‌కి పెన్సిల్ ఇవ్వమని నేను భావించే వరకు నేను వేచి ఉండాల్సిన అవసరం లేదు. నేను పెన్సిలు అతనికి ఇచ్చే ముందు అతడు దానికి అర్హుడని నేను భావించే వరకు నేను వేచి ఉండాల్సిన అవసరం లేదు. వాస్తవం ఏమిటంటే, నేను పీటర్‌కి పెన్సిల్ ఇవ్వాలని దేవుడు ఆజ్ఞాపించాడు. పూర్తిగా విధేయతతో జీవించడానికి విరోధమును కొనసాగించడానికి బంతి నా కోర్టులో ఉంది.

క్షమించడం అంత తేలికైన విషయం కాదు కాబట్టి, మీరు ఒంటరిగా నిలబడటానికి ప్రయత్నించకూడదు. క్షమించమని దేవుని ఆజ్ఞకు విధేయతతో లొంగిపోవడానికి పరిణతి చెందిన క్రైస్తవ స్నేహితుని మద్దతు మరియు జవాబుదారీతనం కోసం వెతకండి.

*క్షమాపణ అనేది భావోద్వేగం కాదు, క్షమాపణ అనేది సంకల్పం యొక్క చర్య, మరియు హృదయ ఉష్ణోగ్రతతో సంబంధం లేకుండా సంకల్పం పని చేస్తుంది. - కోరీ టెన్ బూమ్*

**దశ 3వ విరోధమును కలిగి ఉన్నందుకు క్షమించమని అడగండి.**

మీకు వ్యతిరేకంగా చేసిన పాపం క్షమాపణను సమర్థించదు. క్షమించడానికి నిరాకరించడం, మీ హృదయంలో విరోధము మరియు ఆగ్రహాన్ని కలిగి ఉండటం పాపంతో సమానం మరియు ప్రామాణికమైన సమాధానము కోసం పశ్చాత్తాపపడాలి.

కొన్ని సందర్భాలలో, వ్యూహరచన, ప్రయాణ ఖర్చు, మీకు భద్రత లేదా అవతలి వ్యక్తి మీరు చెప్పాలనుకున్నది చెప్పేంత సేపు నిశ్శబ్దంగా ఉండగల సామర్థ్యం కారణంగా, ఉత్తరం, ఇమెయిల్ లేదా టెలిఫోన్ కాల్ ఉత్తమం కావచ్చు. మీ క్షమాపణను తెలియజేయడానికి మీకు మార్గం.

వ్రాతపూర్వకంగా మాట్లాడేటప్పుడు లేదా తెలియచేసేటప్పుడు ఈ అంశాలను గుర్తుంచుకోండి:

1. మిమ్ములను ప్రేమించే మరియు శ్రద్ధ వహించే మీ పరలోకపు తండ్రికి విధేయత చూపుతూ మీరు దీనిని చేస్తున్నారు. మీ హృదయంలోని బాధ మరియు క్షమాపణ ఫలితంగా మీరు అనుభవిస్తున్న బానిసత్వం మరియు అణచివేత నుండి మీరు విముక్తి పొందాలని ఆయన కోరుకుంటున్నాడు.
2. మీకు వ్యతిరేకంగా జరిగిన నేరం యొక్క ప్రతి వివరాలను మీరు తిరిగి చెప్పవలసిన అవసరం లేదు. అది కఠోరమైన పాపమైతే, మీ అపరాధికి వివరాలు ఎక్కువగా తెలిసి ఉండవచ్చు. అపరాధికి వారు కలిగించిన బాధ గురించి తెలియని పరిస్థితులు ఉన్నాయి. తల్లిదండ్రులు మరియు వారి పిల్లల మధ్య సంబంధాలలో ఇది సాధారణం. ఈ పరిస్థితులలో కూడా, క్లుప్తంగా ఉంచండి. మీరు క్షమించవలసిన అన్ని కారణాల యొక్క వివరణాత్మక వివరణను అందించడం ముఖ్యం కాదు.
3. ఇతరులను వారి నేరాలను అంగీకరించమని బలవంతం చేయడానికి ప్రయత్నించవద్దు. దేవుడు మిమ్ములను పిలిచింది విధేయత చూపడాని కానీ విచారణ చేసే న్యాయసలహాదారుగా, న్యాయకర్తగా లేదా న్యాయమూర్తిగా ఉండడానికి కాదు. తమ తప్పులకు బాధ్యత వహించే లేదా బాధ్యత వహించిన వారి వల్ల కాదు కాని మీ విధేయత వలననే మీకు దేవుని నుండి స్వస్థత కలుగుతుంది.
4. అది క్లుప్తంగా ఉంచండి. చాలా సందర్భాలలో, అధిక స్థాయి భావోద్వేగాల కారణంగా, సమావేశం, లేఖ లేదా సంభాషణ యొక్క ఉద్దేశాన్ని దెబ్బతీసే ప్రణాళిక లేని విషయాలను చెప్పడం సులభం.

మీరు క్షమాపణ కోరవలసిన వ్యక్తిని లేదా మీరు క్షమించవలసిన వ్యక్తిని పరిశుద్ధాత్మ మీకు వెల్లడించినట్లయితే, ఇప్పుడే దానిని బహిరంగంగా అడగండి మరియు మీరు వారిని సంప్రదించే తేదీని పేర్కొనండి. క్షమాపణ మరియు సమాధానముపై దేవుని ఆజ్ఞలకు లోబడి ఉండాలనే మీ నిబద్ధతకు మిమ్ములను పట్టుకోవడానికి జవాబుదారీతనం కోరండి.

**మూలాధార సత్యం**

తమను బాధపెట్టిన లేదా తప్పుగా ప్రవర్తించిన ఇతరులను వినయంగా క్షమించాలని దేవుని వాక్యం విశ్వాసులకు ఆజ్ఞాపిస్తుంది

## పాఠం 7 - క్షమించడానికి మీ నిబద్ధతను కొనసాగించడం

క్షమాపణ మరియు సమాధానముపై దేవుని ఆజ్ఞలకు విధేయతతో ప్రతిస్పందించే మీలో, క్షమించే లేదా క్షమాపణ కోరే చర్య నూతనత్వానికి ప్రారంభాన్ని సూచిస్తుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మనం కంప్యూటర్లు కాదు. మన మనస్సులు మరియు ప్రవర్తనల కోసం "రిఫ్రెష్" బటన్ లేదా "నియంత్రణ-ఆల్ట్-తొలగింపు" లేదు. మీ విధేయతను కాపాడుకోవడానికి స్వీయ-నియంత్రణ, క్రమశిక్షణ మరియు అతని పరివర్తన మీ హృదయంలో కొనసాగడానికి దేవుడు మరియు ఆయన వాక్యంపై వినయపూర్వకంగా ఆధారపడటం అవసరం.

**క్షమించబడిన వారికి**

దేవుని ముందు మీ వైఫల్యాలను మరియు మీరు బాధపెట్టిన లేదా అన్యాయం చేసిన వారి ముందు మిమ్ములను మీరు అణగదొక్కుకోవడం మీ జీవితంలో పరిశుద్ధ ఆత్మ యొక్క శక్తికి ఒక అందమైన నిదర్శనం. అయితే దేవుడు ఇంకా మీతో పూర్తి చేయలేదు. మీరు మీ నేరాన్ని పునరావృతం చేయాలనే ప్రేరణను అనుభవించవచ్చు మరియు ఇతరులను బాధపెట్టడం కొనసాగించవచ్చు. అక్కడే మీ పోరాటం ప్రారంభమవుతుంది.

**క్షమించేవారికి**

మీ ద్వేషాన్ని మరియు పగను విడిచిపెట్టడం ద్వారా దేవుని హృదయాన్ని ప్రతిబింబించడం, మిమ్ములను బాధపెట్టిన వారి అపరాధాలను క్షమించడం, పరలోకపు తండ్రికి గౌరవం మరియు కీర్తిని తెస్తుంది. అయితే దేవుడు ఇంకా మీలో తన కార్యాన్ని పూర్తి చేయలేదు. మీ అపరాధి కలిగించిన బాధను గుర్తుంచుకోవడానికి మీరు శోధించబడతారు. పగ మరోసారి మీ హృదయంలో పాతుకుపోవడానికి ప్రయత్నిస్తుంది. అక్కడే మీ ఆత్మీయ పోరాటం ప్రారంభమవుతుంది.

మీరు బాధపెట్టిన వ్యక్తులు లేదా మిమ్ములను బాధపెట్టిన వ్యక్తులు మీ జీవితంలో ఒక సాధారణ భాగంగా కొనసాగవచ్చు. మరియు దేవుడు మీలో పెద్ద విజయాన్ని సాధించినప్పటికీ, వారు మారారని దీని అర్థం కాదు. వారు మీ పట్ల ద్వేషాన్ని మరియు పగను కొనసాగించవచ్చు లేదా వారు మిమ్ములను బాధపెట్టడం కొనసాగించవచ్చు. మీ శరీరము తనకు అలవాటుపడిన అదే గర్వంగా మరియు స్వార్థపూరితంగా స్పందించాలని కోరుకుంటుంది.

అయితే ఎఫెసీ 4:22 - 24 ప్రకారం మన పూర్వపు వ్యక్తులతో మనం ఏమి చేయాలి?

________________________________________________________________________

________________________________________________________________________

మీరు ఒకప్పుడు ఉన్నట్లుగా వ్యక్తులకు ప్రతిస్పందించడం మానేయాలి మరియు చురుకుగా "నూతనత్వాన్ని ధరించండి" దేవుడు మిమ్ములను మార్చే వ్యక్తిగా మారాలి. మీరు నిరంతరం క్షణ క్షణం ఆయనకు లొంగిపోతే, మీ జీవితంలో తన ఫలాన్ని ఉత్పత్తి చేయడానికి అతడు నమ్మకంగా ఉంటాడు. మీ విధేయత వల్ల అవతలి వ్యక్తి మారతాడని కాదని గుర్తుంచుకోండి. మీ విధేయత మీలో దేవుడు చేస్తున్న మార్పుకు ప్రతిస్పందన.

**ఫిలిప్పీ 1:6 వ్రాయండి.**

______________________________________________________________________________

______________________________________________________________________________

**నేను క్షమించే వ్యక్తి సంబంధాన్ని పునరుద్ధరించకూడదనుకుంటే? సమాధానమును కాపాడుకోవడంలో మీ స్వభావం గురించి రోమా 12:18 ఏమి చెపుతుంది.?**

______________________________________________________________________________

______________________________________________________________________________

సమాధానములో మీ భాగానికి మాత్రమే మీరు బాధ్యత వహిస్తారు. మీరు అవతలి వ్యక్తిపై ఎలాంటి అంచనాలు లేదా అవసరాలు ఉంచలేరు. వారి స్థానంతో సంబంధం లేకుండా, మీరు క్షమించమని అడగడం మరియు ఇవ్వడం ద్వారా దేవునికి లోబడాలి. అవతలి వ్యక్తి మీకు క్షమాపణ ఇవ్వడానికి నిరాకరిస్తే, లేదా వారు మీ పట్ల చేసిన తప్పును అంగీకరించకపోతే, దేవుడు ఇప్పటికీ మీ విధేయత కోసం మిమ్ములను ఆశీర్వదిస్తాడు మరియు మీ జీవితంపై తన సమాధానం, కృప మరియు కరుణను కురిపిస్తాడు. అవతలి వ్యక్తి యొక్క ప్రతిస్పందనతో సంబంధం లేకుండా మీ బానిసత్వం నుండి ఆయన స్వేచ్ఛను మీరు ఇప్పటికీ అనుభవిస్తారు.

ఈ ప్రార్థనను మార్గదర్శకంగా ఉపయోగించండి:

*ప్రభువైన యేసు, ఈ పరిస్థితులలో నిన్ను విశ్వసించే శక్తి కోసం నేను ప్రార్థిస్తున్నాను. నేను నీ కోసమే దీన్ని చేస్తున్నాను అని గుర్తుంచుకోవడానికి నాకు సహాయం చెయ్యి. నా జీవితాన్ని నీ చేతులలో పెట్టడం తప్ప నేను దేనికోసం చూడను వారితో సమాధానము కోసం నేను ప్రార్థిస్తున్నాను,*

అయితే నేను నా వంతు మాత్రమే చేయగలనని నాకు తెలుసు. నీవు మహిమపరచబడునట్లు నీకు లొంగిపోవాలని నేను ప్రార్థిస్తున్నాను. సత్ఫలితం కొరకు నేను నిన్ను పూర్తిగా విశ్వసిస్తున్నాను.

*యేసు నామంలో నేను ప్రార్థిస్తున్నాను. ఆమెన్.*

నేను క్షమించవలసిన వ్యక్తి మరణించినట్లయితే ఏమి చేయాలి? నేను ఇంకా వారిని క్షమించగలనా?

మానవ హృదయంలో విరోధము ఆ విరోధము యొక్క వ్యక్తి చనిపోయిన తరువాత చాలా కాలం పాటు జీవిస్తుంది. క్షమాపణ మాత్రమే విరుగుడు మరియు ఎల్లప్పుడూ చర్య అవసరం. సూత్రాలు అలాగే ఉంటాయి. మరణించిన వ్యక్తి కోసం మీ విరోధమును ప్రభువు వద్ద ఒప్పుకోవడం ద్వారా ప్రారంభించండి. మీరు ఇకపై వారి తప్పులను లేదా నేరాలను వారిపై ఉంచడం లేదని ప్రభువుతో చెప్పండి మరియు బదులుగా, వారికి క్షమాపణ ఇవ్వండి. విశ్వసనీయ స్నేహితుడు లేదా కాపరి సమక్షంలో మీ క్షమాపణను బిగ్గరగా చెప్పమని నేను మిమ్ములను ప్రోత్సహిస్తున్నాను.

మీకు మార్గనిర్దేశం చేయడంలో సహాయపడటానికి క్రింది ప్రార్థనను ఉపయోగించండి:

*ప్రభువైన యేసు, సిలువపై మరణించినందుకు మరియు నా పాపాలన్నిటికీ నన్ను క్షమించినందుకు వందనములు. ఈ వ్యక్తి నన్ను బాధపెట్టినందుకు నేను క్షమించాలనే మీ మాటతో నేను ఏకీభవిస్తున్నాను. క్షమాపణతో కూడిన ఈ మాటలకు లోబడి, మాట్లాడే శక్తిని నేను నిన్ను*____________________ అడుగుతున్నాను.

నేను ____________________ క్షమించాను (నిర్దిష్టంగా ఉండండి). ఇంతకాలం ఈ విరోధమును పట్టుకొని ఉన్నందుకు నన్ను క్షమించమని మరియు నా విరోధమును తీసివేయమని నేను మిమ్ములను అడుగుతున్నాను. యేసు నామంలో నేను ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

**ఒక ఆఖరి ఆలోచన**

చివరకు నేను ప్రభువుకు విధేయత చూపి, నా తండ్రిని క్షమించి, అతని పట్ల నా హృదయంలో ఉన్న విరోధమును మరియు ద్వేషాన్ని దేవునికి అప్పగించి, నేను త్వరగా స్వేచ్ఛ మరియు ఆశీర్వాదాన్ని అనుభవించాను. దేవుడు మీనుండి కూడా అదే కోరుకుంటున్నాడు.

ఇతరులను క్షమించడం లేదా ఇతరుల నుండి క్షమాపణ కోరడం అనే దేవుడు మీ పాపాలు క్షమించాడనే అనుభవానికి నేరుగా సంబంధించినది. క్షమించడం మరియు క్షమాపణ పొందడం అనేది మనం నిజంగా పశ్చాత్తాపపడ్డాము, దేవుని క్షమాపణను పొందాము, మన జీవితాలను ఆయనకు సమర్పించుకున్నాము అనే సూచనలో భాగం. దేవునికి లొంగిపోయిన హృదయం ఇతరుల పట్ల కఠిన ఉండదు. దేవుని యెదుట మిమ్ములను మీరు తగ్గించు దైవ క్షమాపణ కొరకు ఆయన ఆజ్ఞలను పాటించండి మరియు అపరాధం మరియు పగ యొక్క బానిసత్వం నుండి విముక్తి పొందండి.

**మూలాధార సత్యం**

ఇతరుల ప్రతిస్పందనలు లేదా చర్యలకు సంబంధం లేకుండా ఆయనకు విధేయతలో కొనసాగాలని దేవుని వాక్యం చెపుతోంది

క్షమించే వ్యక్తి మాత్రమే మొట్టమొదట మరియు తరుచుగా పొందుతారు. మనము ఒక ఖైదీని విడిపించాము మరియు మనము విడుదల చేసిన ఖైదీ మనమే అని తెలుసుకుంటాము. లూయిస్ స్మెడెస్

క్షమాపణ మరియు సమాధానము ద్వారా దేవుడు మీకు ఇవ్వాలని కోరుకునే స్వేచ్ఛను పొందేందుకు ఈ అధ్యాయం మీకు సహాయక మార్గదర్శిగా ఉండాలని నేను ప్రార్థిస్తున్నాను. ఇది అంత సులభం కాదు, ఎందుకంటే మనకు క్రీస్తులో ఉన్న స్వేచ్ఛను అనుభవించకుండా ఉండటానికి అవిశ్రాంతంగా పోరాడే శత్రువు మనకు ఉన్నాడు. తరువాతి అధ్యాయం ఆత్మీయ రాజ్యంలో చెలరేగుతున్న కనిపించని యుద్ధంపై దృష్టి పెడుతుంది మరియు మన శత్రువుతో పోరాడటానికి మీకు అవసరమైన బైబిలు ఆయుధాలను మీకు అందిస్తుంది.

**అధ్యాయం 6**

# ఆత్మీయ యుద్ధం

నేను మరియు నా కుమారులు వారు చిన్న వయస్సులో ఉన్నప్పుడు తరచుగా పెయింట్ బాల్ ఆడేవాళ్ళం. మీకు తెలియకుంటే, రంగు బంతి అనేది రంగుతో నిండిన చిన్న ప్లాస్టిక్ బంతులతో మీ ప్రత్యర్ధిని కాల్చడానికి గాలి తుపాకీని ఉపయోగించే ఆట. ఎవరికి తగిలితే, వారు బయట ఉంటారు. మీ ప్రత్యర్ధులను అధిగమించడానికి మీరు ఉపయోగించగల అనేక యుద్ధతంత్రాలు ఉన్నాయి. అత్యుత్తమ వ్యూహాలలో ఒకటి రహస్యంగా చేయుట-నిశ్శబ్దంగా మీ ప్రత్యర్ధి వెనుక రహస్యంగా, గుర్తించబడకుండా, ఆశ్చర్యకరమైన మూలకాన్ని ఉపయోగించి రంగు బాల్‌తో కొట్టడం. అయితే టీ షర్ట్‌ను మాత్రమే ధరించాలని నిర్ణయించుకున్న వారు తదుపరి ఆటకు చాలా ఎక్కువ రక్షణతో తరచుగా కనిపిస్తారు. అయితే ఆటలో ఒక చిన్నచిన్నదెబ్బల గుర్తులు చాలా ఎక్కువగా వున్నాయంటే? మీరు యుద్ధానికి ఏ విధంగా సిద్ధమవుతారు? సిద్దమవలేరుగదా?

ఈ ప్రవచనం ప్రకారం, క్రీస్తు విరోధి ఇశ్రాయేలు మరియు చుట్టుపక్కల దేశాలతో ఒక విధమైన సమాధానం ఒప్పందాన్ని చేస్తాడు లేదా బలపరుస్తాడు. అయితే ‘‘వారం మధ్యలో అతడు ఒప్పందాన్ని ఉల్లంఘిస్తాడు మరియు ఒక విధమైన అసహ్యానికి పాల్పడతాడు.

ప్రకటన 13:5-8 ప్రకారం, నలభై రెండు నెలల తర్వాత క్రీస్తు విరోధి ఏమి చేస్తాడు?

______________________________________________

______________________________________________

2 థెస్స 2:3-4 క్రీస్తు విరోధి యొక్క చర్యలను ఏ విధంగా వివరిస్తుంది?

______________________________________________

______________________________________________

ఈ మూడు భాగాలు (దానియేలు 9:27, ప్రకటన 13:6, 2 థెస్స2: 4) అన్నీ ఒకే సంఘటన గురించి మాట్లాడుతున్నాయి. మత్తయి 24:15లో యేసు ఈ సంఘటనను ఏమని పిలిచాడు?

______________________________________________

______________________________________________

క్రీస్తు విరోధి దేవాలయంలోకి ప్రవేశించి, తానే దేవుడనని చెప్పుకోవడం నాశనకరమైన హేయవస్తువు. ‘‘వారం మధ్యలో’’ జరుగుతున్న ఈ సంఘటనను దానియేలు ప్రస్తావించగా, ఇది నలభై రెండు నెలల తర్వాత జరుగుతుందని ప్రకటన పేర్కొంది. స్పష్టంగా, దానియేలు ప్రవచనాల్లోని ప్రతి వారం వ్యవధి ఏడు సంవత్సరాలకు సమానం.

ప్రకటన 13:11-17 చదవండి. ఇతర మృగం భూమిని ఏమి చేస్తుంది? (వచనం 12)

______________________________________________

______________________________________________

అబద్ధ ప్రవక్త లోకాన్ని క్రీస్తు విరోధిని (13-14 వచనం) ఆరాధించమని ఏ విధంగా ఒప్పిస్తాడు?

______________________________________________

______________________________________________

క్రీస్తు విరోధి (15వ వచనం) ప్రతిమను పూజించని వారికి ఏమి జరుగుతుంది?

మృగం ప్రతి వ్యక్తిని ఏమి చేయమని బలవంతం చేస్తుంది? (వచనం 16-17)

ప్రకటన 16:13 ఇతర మృగాన్ని ఏ విధంగా సూచిస్తుంది?

దానియేలు 8:23-25లోని ప్రవచనాన్ని చదవండి మరియు క్రీస్తు విరోధి పాలనను వివరించండి.

సాతాను (ఘటసర్పము), క్రీస్తు విరోధి (మృగం), మరియు అబద్ద ప్రవక్త (మరొకమృగం) మహా శ్రమలు అని పిలువబడే సమయంలో ఈ భూమిపై పరిపాలిస్తారు. ఈ కాలం ఏడు సంవత్సరాలు ఉంటుందని దానియేలుగ్రంథము ప్రవచించింది. ఈ సమయంలో జరిగే అసాధారణ సంఘటనల వివరణాత్మక వివరణను ప్రకటనగ్రంథము అందిస్తుంది.

**పాఠం 5 — మహా శ్రమల కాలం**

మత్తయి 24:15-22లో యేసు శ్రమను ఏ విధంగా వర్ణించాడు?

దానియేలు 9:24లో ఉన్న ప్రవచనం శ్రమల ఉద్దేశం గురించి ఏమి చెపుతోంది?

దానియేలు ప్రవచించిన డెబ్బై వారాలు (490 సంవత్సరాలు) మెస్సీయ అయిన యేసు క్రీస్తుతో ఇశ్రాయేలు దేశం యొక్క సమాధానమును సూచిస్తాయి. డెబ్బై వారాల్లో అరవై తొమ్మిది ఇప్పటికే జరిగాయి. ఇశ్రాయేలు ప్రవచించబడిన మెస్సీయగా యేసును తిరస్కరించింది మరియు ఈ రోజు వరకు వారు తమ రక్షకుని రాక కొరకు ఎదురు చూస్తున్నారు. క్రీస్తు విరోధి బహిర్గతం అయిన తర్వాత, చివరి వారం (ఏడు సంవత్సరాలు) ప్రారంభమవుతుంది.

అవిశ్వాస లోకం యొక్క అక్రమం  శిఖర స్థాయికి  నిర్దిష్ట ఏడేళ్ల కాలమే మహా శ్రమలు, ఇశ్రాయేలు దేశం యేసు క్రీస్తును మెస్సీయగా గుర్తించి స్వీకరిస్తుంది మరియు తిరస్కరించిన వారిపై దేవుడు తన కోపాన్ని మరియు తీర్పును కురిపిస్తాడు.. మహా శ్రమ కాలం యొక్క

గొప్ప వివరణ ప్రకటన గ్రంథంలో వివరించబడింది. చాలా మంది క్రైస్తవులు ఈ పుస్తకాన్ని చదవడానికి సంకోచిస్తారు, ఎందుకంటే ఇది అర్థం చేసుకోవడం చాలా కష్టం, అయితే ప్రకటన 1:3 మరియు 22:7 ప్రకారం, ఈ పుస్తకాన్ని చదివే వారికి దేవుడు ఏ వాగ్దానాన్ని ఇస్తాడు?

---

---

మహా శ్రమ కాలంలో జరిగే సంఘటనలు ఈ క్రింది విధంగా ఉంటాయి

**ఏడు ముద్రలు**

ప్రకటన 5:1లో, ఏడు ముద్రలతో మూసివేయబడిన ఒక గ్రంథపు చుట్ట పరిచయం చేయబడింది. అధ్యాయం కొనసాగుతుండగా, ఏడు ముద్రలు ఒక్కొక్కటిగా విప్పబడతాయి మరియు మహా శ్రమల సంఘటనలు వెల్లడించబడతాయి. ప్రతి ముద్ర విప్పబడినప్పుడు, గొప్ప విపత్తులు మరియు దేవుని ఉగ్రత, శక్తి యొక్క ప్రదర్శనలు భూమిపై కుమ్మరించబడతాయి. ప్రకటన 6వ అధ్యాయం ప్రకారం.

- అబద్ధ క్రీస్తు జయించటానికి వస్తాడు (వచనాలు 1-2
- సమాధానం భూమి నుండి తీసుకోబడింది (వచనాలు 3-4)
- కరువు (వచనాలు 5-6)
- ఖడ్గం, కరువు, తెగులు మరియు క్రూరమృగాల వల్ల మరణం (వచనాలు 7-8)
- క్రైస్తవ హతసాక్షులు ప్రతీకారం కొరకు పిలుపు నిచ్చారు (వచనాలు 9-11)
- భీతి మరియు పర్యావరణ విపత్తులు (12-17 వచనములు)

**ఏడు బూరలు**

ప్రకటన 8:1లోని ఏడవ ముద్రను విప్పిన తర్వాత పరలోకంలో నిశ్శబ్దం ఏర్పడుతుంది, తర్వాత ఏడు బూర ధ్వనుల పరంపర. దేవదూతలు మొదటి ఆరు బూరలు ఊదుతున్నప్పుడు, క్రీస్తు రాబోయే పాలనను ప్రకటించే ఏడవ బూర వరకు భూమి దేవుని ఉగ్రతను అనుభవిస్తూనే ఉంటుంది. ప్రకటన 8:2-9:21 మరియు 11:15-19 ప్రకారం.

- భూమిలో మూడింట ఒక వంతు కాలిపోతుంది (8:7)
- సముద్రంలో మూడింట ఒక వంతు రక్తం అవుతుంది (8:8-9)
- నదుల్లో మూడింట ఒక వంతు చేదుగా మారాయి (8:10-11)
- చంద్రుడు మరియు నక్షత్రాలలో మూడింట ఒక వంతు చీకటిగా చేయబడినాయి (8:12–13)
- బాధించే జీవులు పాతాళ అగాధం నుండి విడుదలవుతారు. (9:1-12)
- మానవజాతిలో మూడింట ఒక వంతు దాడిచేయు సైన్యం ద్వారా నిర్మూలించబడ్డారు (9:13-21)
- ఉరుములు, మెరుపులు, భూకంపాలు మరియు వడగండ్ల తుఫానులు (11:15-19)

**ఏడు ఉగ్రత పాత్రలు**

చివరి బూర ఊదినప్పుడు, మరొక వరుస తీర్పులు కురిపించ బడ్డాయి, ఇది ప్రకటన 16లో దేవుని కోపముతో నిండిన ఏడు పాత్రలుగా వర్ణించబడింది. అధ్యాయం ప్రకారం.

- మృగం గుర్తు ఉన్నవారిపై పుండ్లు కనిపిస్తాయి (వచనం 2)
- సముద్రం రక్తం అవుతుంది మరియు అన్ని సముద్ర జీవులు చంపబడతాయి (వచనం 3)

- నదులు మరియు జలధారలు రక్తం అవుతాయి (వచనం 4)
- సూర్యుడు మనుష్యులను అగ్నితో కాల్చాడు (8వ వచనం)
- మృగం యొక్క రాజ్యం చీకటిగా మారుతుంది (వచనం 10)
- రాబోయే యుద్ధానికి సిద్ధం కావడానికి యూఫ్రటీసు ఎండిపోతుంది (12వ వచనం)
- మెరుపులు, ఉరుములు, గొప్ప భూకంపం మరియు వడగండ్ల తుఫాను (వచనాలు 17-21)

**మూలాధార సత్యం**

మరణానంతర సంగతుల అధ్యయనం మరణం, పునరుత్థానం, అక్షయత, యుగాంతం, క్రీస్తు రెండవ రాకడ, తీర్పు, భవిష్యత్తు స్థితి వంటి చివరి లేదా అంతిమ సంగతుల సిద్ధాంతం.

**హార్ మెగిద్దాను యుద్ధం**

దేవుని తీర్పు యొక్క ఆరవ పాత్ర ఖాళీ చేయబడినందున, దేవుని గొప్ప యుద్ధం ప్రారంభమైంది, దీనిని హార్ మెగిద్దోను యుద్ధం అని పిలుస్తారు (16:13-16). ఇశ్రాయేలు మరియు దేవునికి వ్యతిరేకంగా యుద్ధం చేయడానికి క్రీస్తు విరోధి మరియు భూమి యొక్క రాజులు తమ సైన్యాన్ని సమీకరించుకుంటారు.

ప్రకటన 16:17 ప్రకారం, ఏడవ పాత్ర పోయబడినప్పుడు పరలోక దేవాలయం నుండి ఏ మాటలు ప్రకటించబడతాయి?

______________________________________________________________________

______________________________________________________________________

హార్ మెగిద్దోను యుద్ధం ముగియడంతో, చాలా కాలంగా ఎదురుచూస్తున్న యేసు క్రీస్తు రెండవ రాకడ వస్తుంది. ఈ మహిమాన్వితమైన సంఘటన గురించి చర్చించే ముందు, నేను మొదట సంఘము యొక్క ఎత్తబడుట గురించి నిర్దిష్ట మరణానంతర జీవచరిత్ర సంబంధమైన నమ్మకాలలో ఒకదాన్ని పరిచయం చేయాలనుకుంటున్నాను.

## పాఠం 6 - సంఘము ఎత్తబడుట

ఎత్తబడుట అనేది యేసు క్రీస్తు తన సంఘమును భూమి నుండి తీసుకొని తన సన్నిధికి తీసుకువచ్చే సంఘటనను సూచిస్తుంది. ఏమి జరుగుతుందని

1 థెస్స 4:16-17 చెపుతోంది?

______________________________________________________________________

పట్టుకొనబడుట అనే పదబంధం గ్రీకు పదం హార్పాజో, దీని అర్థం లాక్కోవడం. లాటిన్ సమానమైన పదం రాపియో అనే పదం, దీని నుండి ర్యాప్చర్ అనే ఆంగ్ల పదం వచ్చింది.

ఎత్తబడుట ఎప్పుడు జరుగుతుందనే దానిపై క్రీస్తు శరీరం అనబడే సంఘంలో చర్చ జరుగుతోంది. సాధారణంగా మూడు ఆలోచనా విధానాలు ఉన్నాయి:

- శ్రమలకు పూర్వం - ఎత్తబడుట మహా శ్రమ కాలానికి ముందు జరుగుతుంది
- మధ్య శ్రమల మధ్యలో కాలంలో ఎత్తబడుట మహా శ్రమ కాలం మధ్యలో జరుగుతుంది
- శ్రమల తరువాత ఎత్తబడుట మహా శ్రమ కాలం తర్వాత జరుగుతుంది

**మూలాధార సత్యం**

మహా శ్రమల కాలం ఏడు సంవత్సరాల కాలం ఉంటుంది, అప్పుడు దేవుడు తన కుమారుడిని తిరస్కరించిన వారి మీద తన ఉగ్రతను కుమ్మరిస్తాడు.

ఈ అభిప్రాయాలలో ప్రతి ఒక్కటి వారి వాదనలకు మద్దతు ఇవ్వడానికి లేఖనమును ఉపయోగిస్తాయి అయితే భిన్నమైన వివరణలు ఉన్నాయి. అంత్యకాలంలో జరిగే అన్ని సంఘటనలకు బైబిలు స్పష్టమైన కాలక్రమం ఇవ్వకపోవడమే ఈ తేడాలకు కారణం. ఈ విభిన్న కాలక్రమం సిద్ధాంతాలు ఉన్నప్పటికీ, ఎత్తబడుట జరుగుతుందని వారందరూ అంగీకరిస్తున్నారు.

యోహాను 14:1-3లో యేసు ఏమి బోధించాడు?

______________________________________________

______________________________________________

ఇతర రెండు అభిప్రాయాలతో పోలిస్తే పూర్వ శ్రమ అభిప్రాయమునకు ఎక్కువ లేఖనాల మద్దతు ఉందని నేను నమ్ముతున్నాను. ఎత్తబడుట గురించి కింది వచనాలు ఏమి బోధిస్తాయి?

మత్తయి 24:36-44

______________________________________________

______________________________________________

1 థెస్స 1:9-10

______________________________________________

______________________________________________

______________________________________________

1 థెస్స 5:1-11

ప్రకటన 3:10

______________________________________________

______________________________________________

మహా శ్రమకు ముందు ఉన్న దృక్పథం దేవుని లక్షణాన్ని మరియు రాబోయే ఉగ్రత నుండి నీతిమంతులను రక్షించాలనే ఆయన కోరికను ఉత్తమంగా కలిగి ఉంటుందని నేను నమ్ముతున్నాను. ఎత్తబడుట ప్రత్యేకంగా ఎప్పుడు జరిగినా, యేసు క్రీస్తు తిరిగి వచ్చి తన సంఘమును తన సన్నిధిలోకి చేరుస్తాడనేది వాస్తవం.

**మహిమపరచబడిన శరీరము**

యేసు పునరుత్థానం తర్వాత  నుండి సంఘము ఎత్తబడుటకు ముందు వరకూ మరణించే విశ్వాసుల ఆత్మలు వారి భౌతిక శరీరాల నుండి వేరు చేయబడి. వారి ఆత్మలు పరలోకంలో యేసును చేరినప్పుడు వారి భౌతిక శరీరాలు భూమిపై ఉంటాయి. అయితే ఎత్తబడుట జరిగినప్పుడు మహా అద్భుతం జరుగుతుంది.

1 కొరింథీ 15:49-58 చదవండి.

___

విశ్వాసి ఎవరి ప్రతిరూపాన్ని కలిగి ఉంటాడు? (వచనం 49)

___

విశ్వాసికి ఏమి జరుగుతుంది? (వచనాలు 51-52)

___విశ్వాసి ఏమి ధరించాలి? (వచనం 53)

___ఈ రూపాంతరం (వచనం 54) తర్వాత "మ్రింగివేయబడినది'' ఏమిటి?

___ కడబూర వద్ద, పరలోకములో ఉన్న ఆత్మలకు చెందిన శరీరాలు అక్షయులుగా లేపబడతారు మరియు భూమిపై ఇంకా జీవించి ఉన్న వారితో కలిసి, ''రెప్పపాటులో'' రూపాంతరం చెందుతారు మరియు వారి కొరకు సిద్ధం చేయబడిన మహిమాన్వితమైన శరీరాలను పొందు కుంటారు. తాత్కాలికమైన, భూసంబంధమైన శరీరాలు భూమి యొక్క ధూళి నుండి తయారవుతాయి, అయితే మహిమపరచబడిన శరీరాలు క్షయముకానివి మరియు అమర్త్యమైనవి, పరలోకంలో నిత్య జీవానికి సరిపోతాయి.

1 యోహాను 3:2 ప్రకారం మహిమపరచబడిన ఈ శరీరాలు ఏ విధంగా ఉంటాయి?

___

విశ్వాసుల మహిమపరచబడిన శరీరాలు ఆయన పునరుత్థానం తర్వాత యేసు యొక్క మహిమపరచబడిన శరీరం వలె ఉంటాయి. క్రీస్తు శరీరం యొక్క ఏ లక్షణాలు క్రింది భాగాలలో వెల్లడి చేయబడ్డాయి?

లూకా 24:31

___

లూకా 24:36-43

___

యోహాను 20:24-29

___

ఎత్తబడుట మహా శ్రమకు ముందు, అదే సమయంలో లేదా తర్వాత జరిగినా, విశ్వాసులు క్రీస్తు మరోసారి భూమిపైకి దిగేందుకు సిద్ధమవుతున్నప్పుడు వారి కొత్త మహిమాన్వితమైన శరీరాలలో ఆయనతో ఉంటారు.

## పాఠం 7 - యేసు క్రీస్తు రెండవ రాకడ

యేసుక్రీస్తు రెండవ రాకడ అన్ని కాలాలలో అత్యంత నాటకీయ సంఘటనలలో ఒకటిగా ఉంటుంది. భూమిపైకి క్రీస్తు మొదటి రాకడ అణకువతో గుర్తించబడింది-ఒక అస్పష్టమైన గ్రామంలో ఒక పేద కన్యకు ఒక పశువులశాలలో జన్మించాడు మరియు సాధారణ గొర్రెల కాపరులచే ప్రకటించబడింది. ఆయన రెండవ రాకడ ఆయన అద్భుతమైన శక్తి మరియు మహిమ యొక్క పూర్తి ప్రదర్శన. హార్ మెగిద్దోను యుద్ధం రగులుతున్నప్పుడు, క్రీస్తు తనను తాను లోకం మొత్తానికి తెలియజేసు కుంటాడు.

ప్రకటన 19:11-21 చదవండి.

యేసు తిరిగి వచ్చినప్పుడు ఏ విధంగా వర్ణించబడ్డాడు? (11-13 వచనాలు)

____________________________________________________________

____________________________________________________________

క్రీస్తు వెనుక అనుసరించే వారు ఏ విధంగా వర్ణించబడ్డారు (14వ వచనం)?

____________________________________________________________

____________________________________________________________

యేసు దేశాలను దేనితో కొట్టాడు? (15వ వచనం)

____________________________________________________________

____________________________________________________________

యేసు వస్త్రం మరియు తొడపై ఏమి వ్రాయబడింది? (వచనం 16)

____________________________________________________________

____________________________________________________________

క్రీస్తు విరోధి మరియు అబద్ధ ప్రవక్తకు ఏమి జరుగుతుంది? (వచనం 20)

____________________________________________________________

క్రీస్తును తిరస్కరించే వారందరికీ ఏమి జరుగుతుంది? (వచనం 21)

____________________________________________________________

____________________________________________________________

19వ వచనంలో ప్రస్తావించబడిన ''పరలోకంలోని సైన్యాలు గతంలో ఎత్తబడిన మరియు రూపాంతరం చెందిన విశ్వాసులను కలిగి ఉంటాయి.

ప్రకటన 17:14 ప్రకారం, ''ఆయనతో ఉన్నవారిని'' ఏమని పిలుస్తారు?

____________________________________________________________

____________________________________________________________

యూదా 14-15 ప్రకారం, "ప్రభువు" ఎవరితో దిగివస్తాడు?

తనను తిరస్కరించిన వారిపై తుది తీర్పును అమలు చేయడానికి క్రీస్తు తన సంఘముతో భూమిపైకి వస్తాడు. యేసు రెండవ రాకడ గురించి మీరు నేర్చుకున్న వాటిని వ్రాయండి.

మత్తయి 24:27 – 31

____________________________________________________________

____________________________________________________________

అపొ.కా. 1:11

ప్రకటన 1:7

### క్రీస్తు యొక్క వెయ్యేళ్ల పాలన

యేసు తన శత్రువులను జయించిన తర్వాత, ఆయన తన రాజ్యాన్ని భూమిపై ఏర్పాటు చేస్తాడు. ప్రకటన 20:1-6 చదవండి.

సాతానుకు ఏమి జరుగుతుంది? (1-3 వచనాలు)

ఎవరు క్రీస్తుతో జీవించి పరిపాలిస్తారు? (వచనం 4)

ఈ కాలం ఎంతవరకు ఉంటుంది? (వచనాలు 4-6)

### మూలాధార సత్యం

సంఘం ఎత్తబడు సమయంలో క్రీస్తు తన సంఘాన్ని సమీకరించిన తరువాత విశ్వాసులు మహిమపరచబడిన తమ శరీరాలను స్వీకరి స్తారు, ఆయన తన రెండవ రాకడలో భూమి మీదకు వచ్చుచుండగా ఆయనతో కలిసి వస్తారు

యేసు తన పరిశుద్ధులతో భూమిపై వెయ్యి సంవత్సరాలు పరిపాలిస్తున్నప్పుడు సాతాను అగాధంలో బంధించబడి బంధించబడి ఉంటాడు. కింది భాగాల నుండి వెయ్యేళ్ల కాలం గురించి మీరు ఏమి తెలుసుకుంటారు?

యెషయా 2:1-5

యెషయా 11:5 – 10

లూకా 1:31-33లో గాబ్రియేలు దేవదూత మరియకు ఏమి చెప్పాడు?

యేసు యొక్క వెయ్యేళ్ల పాలన అనేక బైబిలు ప్రవచనాల నెరవేర్పుగా ఉంటుంది. ఇది గొప్ప సమాధానం, ఆనందం మరియు ఓదార్పు సమయం అవుతుంది, అయితే అది శాశ్వతంగా ఉండదు. ప్రకటన 20:7-10 చదవండి.

వెయ్యి సంవత్సరాల ముగింపులో ఏమి జరుగుతుంది? (వచనం 7)

**సాతాను విడుదలైన తర్వాత ఏమి చేస్తాడు? (8వ వచనం)**

---

---

**సాతాను చేత మోసపోయిన వారికి ఏమి జరుగుతుంది? (వచనం 9)**

---

---

**సాతాను యొక్క అంతిమ తీర్పు ఏమిటి? (10వ వచనం)**

---

---

**సాతాను ప్రభావం లేకపోయినా, వెయ్యేళ్ల కాలంలో యేసును ధిక్కరించే అనేక మంది వ్యక్తులు ఉంటారని ప్రకటనలోని ఈ భాగం వెల్లడిస్తుంది. సాతాను విడుదలైన తర్వాత, క్రీస్తును మరియు అతని ప్రజలను నాశనం చేసే ప్రయత్నంలో చివరి అంతిమ దాడిని చేయడానికి అతడు ధిక్కరించిన వారిని ఒకచోట చేర్చుకుంటాడు. అయితే దేవుడు వారిని పరలోకం నుండి అగ్నితో నాశనం చేస్తాడు మరియు నిత్యత్వం కొరకు అగ్ని గుండములో క్రీస్తు విరోధి మరియు అబద్ధ ప్రవక్తతో చేరడానికి సాతానును పంపుతాడు. ఆపై చివరి మరియు అంతిమ తీర్పు వస్తుంది.**

## పాఠం 8 - నీతిమంతుడైన న్యాయాధిపతి

**అపో.కా. 17:30-31 ప్రకారం, దేవుడు నీతిమంతుడైన న్యాయాధిపతిగా ఎవరిని నియమించాడు?**

---

---

**యోహాను 5:30 ప్రకారం తన తీర్పు నీతిమంతమైనదని యేసు ఎందుకు చెప్పాడు?**

---

---

**మత్తయి 25:31 - 46 చదవండి.**

**యేసు తన ముందు గుమిగూడిన అన్ని దేశాలతో ఏమి చేస్తాడు? (వచనాలు 32-33)**

---

---

**యేసు తన కుడి వైపున ఉన్నవారికి ఏమి చెపుతాడు? (వచనాలు 34-40)**

---

---

**యేసు తన ఎడమ వైపున ఉన్న వారికి (41-46 వచనాలు) ఏమి చెపుతాడు?**

---

---

హాస్యాస్పదంగా, అన్ని మార్గాలు దేవుని వద్దకు నడిపిస్తాయి. ప్రతి మనిషి సృష్టికర్త ముందు నిలబడతాడు మరియు వినయంగా క్రీస్తు యొక్క నీతిని ధరించుకొని, లేదా నగ్నంగా, దోషిగా మరియు వారి పాపాలలోను బట్టి శిక్షవిధించబడుతుంది. క్రీస్తు తీర్పు గురించి సంఘములో మళ్ళీ కొన్ని భిన్నమైన నమ్మకాలు ఉన్నాయి. యేసు నుండి వివిధ సమయాలలో జరిగే అనేక తీర్పుల గురించి బైబిలు మాట్లాడుతుందని కొందరు నమ్ముతారు. మరికొందరు ఆయన వెయ్యేళ్ల పాలన ముగింపులో ఒకే ఒక తీర్పు మాత్రమే జరుగుతుందని నమ్ముతారు.

ఈ భిన్నమైన నమ్మకాలు ఉన్నప్పటికీ, యేసుక్రీస్తు నీతిమంతుడైన న్యాయాధిపతి, మరియు అందరూ వారి శిక్షను పొందేందుకు ఆయన ముందు నిలబడతారు.

**క్రీస్తు యొక్క న్యాయ పీఠము**

క్రీస్తు యొక్క న్యాయ పీఠము రక్షింపబడిన వారికి మాత్రమే కేటాయించబడిన మొదటి తీర్పు అని కొందరు నమ్ముతారు. ఇది సంఘము యొక్క ఎత్తబడుట తర్వాత మరియు మహా శ్రమల కాలంలో ఏదో ఒక సమయంలో జరుగుతుందని నమ్ముతారు. యేసు సిలువపై పాపానికి మూల్యం చెల్లించినందున ఇది శిక్షావిధి యొక్క తీర్పు కాదు. ఆయనను స్వీకరించిన వారందరూ తమ పాపం నుండి క్షమించబడ్డారు. బదులుగా, ఇది ప్రతి వ్యక్తి యొక్క విశ్వసనీయత మరియు సేవ యొక్క తీర్పు.

1 కొరింథీ 3:11-15 చదవండి.

విశ్వాసులందరికీ (11వ వచనం) పునాది ఎవరు?

________________________________________

________________________________________

క్రీస్తు పునాదిపై మీరు ఏ విధమైన విషయాలను నిర్మించగలరు? (12వ వచనం)

________________________________________

________________________________________

మీ పని ఏ విధంగా పరీక్షించబడుతుంది? (వచనం 13)

________________________________________

________________________________________

ఫలితాలు ఏ విధంగా ఉంటాయి? (14-15 వచనాలు)

________________________________________

1 కొరింథీ 4:5 ప్రకారం, యేసు ఏమి వెలుగులోకి తెస్తాడు?

________________________________________

________________________________________

2 కొరింథీ 5:9-11 నుండి మీరు ఏమి నేర్చుకుంటారు?

________________________________________

________________________________________

క్రీస్తు అగ్ని పరీక్షను తట్టుకోలేనిది. మీరు జీవితంలో క్రైస్తవ పునాది మీద కాకుండా ఏదైనా మీరు గుర్తించారా?

నీతిమంతుడైన న్యాయాధిపతి ఎదుట అన్ని రహస్య ఉద్దేశ్యాలు మరియు హృదయ కోరికలు బయలుపరచబడతాయి. స్వార్థంతో లక్ష్యాలు అవినీతితో అహంకారంతో చేసే ప్రతీదీ కాలి బూడిద అవుతుంది. అయితే నిస్వార్థత మరియు ప్రభువు సేవలో విధేయత యొక్క వినయపూర్వకమైన అపొస్తలుల కార్యములు నిలిచి ఉంటాయి మరియు తదనుగుణంగా ప్రతిఫలాన్ని అందుకుంటారు. కింది భాగాలలో ఏమి బహుమానం ఇవ్వబడింది?

**2 తిమోతి 4:7-8 బహుమానం: ________________________________________**

**యాకోబు 1:12 బహుమానం: __________________________________________**

**1 పేతురు 5:4 బహుమానం: _________________________________________**

**ప్రకటన 4:9-11 ప్రకారం, ఇరవై నాలుగు మంది పెద్దలు తమ కిరీటాలతో ఏమి చేస్తారు?**

____________________________________________________________________________

____________________________________________________________________________

**ఏ బహుమానం లేదా గౌరవం యేసుక్రీస్తు సన్నిధిలో ఉండటంతో పోలిస్తే పాలిపోతుంది!**

## పాఠం 9 - ధవళ సింహాసన తీర్పు

**ధవళ సింహాసన తీర్పు పశ్చాత్తాపం చెందని పాపులకు మాత్రమే కేటాయించబడిందని కొందరు నమ్ముతారు మరియు క్రీస్తు వెయ్యేళ్ల పాలన ముగింపులో సాతాను అగ్ని గుండమునకు పంపబడిన తర్వాత జరుగుతుంది.**

**ప్రకటన 20:11-15 చదవండి.**

**తీర్పు ప్రారంభమైనప్పుడు (11వ వచనం) క్రీస్తును తిరస్కరించేవారు ఏమి చేయడానికి ప్రయత్నిస్తారు?**

____________________________________________________________________________

____________________________________________________________________________

**చనిపోయినవారు ఏ విధంగా తీర్పు తీర్చబడతారు? (12వ వచనం)**

____________________________________________________________________________

____________________________________________________________________________

**చనిపోయినవారు ఎక్కడ నుండి వచ్చారు? (వచనం 13)**

____________________________________________________________________________

____________________________________________________________________________

**జీవ గ్రంథము (వచనం 14-15) లో వ్రాయబడని వారికి ఏమి జరుగుతుంది?**

____________________________________________________________________________

____________________________________________________________________________

**పాతాళపు లోతుల్లో నుండి తీర్పు కొరకు ఎదురుచూస్తున్న ప్రతి ఆత్మయు వెయ్యేండ్ల ముగింపు యుద్ధంలో తాము తిరస్కరించిన యేసుక్రీస్తు ముందు నిలబడి శిక్షను పొందుతారు.**

**క్రింది భాగాల ప్రకారం తీర్పు తీర్చబడినవారు యేసుకు ఏ విధంగా ప్రతిస్పందిస్తారు?**

**రోమా 3:19**

**ఫిలిప్పీ 2:9-11**

**సర్వశక్తిమంతుడైన నీతిమంతుడైన న్యాయాధిపతి సమక్షంలో ప్రతి నోరు నిశ్శబ్దం చేయబడుతుంది. అందరూ ఆయనను ప్రభువుగా అంగీకరిస్తారు మరియు ఆయన తీర్పును అందుకుంటారు.**

**నరకం**

**క్రైస్తవులు నరకం యొక్క బైబిలు సిద్ధాంతాన్ని తిరస్కరించడం చాలా సర్వ సాధారణం అవుతుంది. దేవుడు ప్రేమగల దేవుడని మరియు నిత్యత్వం కొరకు అలాంటి భయంకరమైన హింసా ప్రదేశానికి ఎవరినీ పంపడు అని చాలా మంది వాదిస్తారు.**

**ఈ క్రింది భాగాల నుండి దేవుని హృదయం గురించి మీరు ఏమి నేర్చుకుంటారు?**

**1 తిమోతి 2:3 – 6**

**2 పేతురు 3:9**

**దేవుడు నిజంగా ప్రేమగల దేవుడు మరియు ఎవరూ నరకానికి వెళ్లాలని కోరుకోరు. అందుకే ఆయన తప్పించుకోవడానికి ఒక మార్గాన్ని అందించాడు. యోహాను 3:16 - 21 చదవండి.**

**దేవుడు తన కుమారుడిని ఎందుకు పంపాడు? (16-17 వచనాలు)**

**ప్రజలు ఏ విధంగా శిక్షవిధించబడ్డారు? (18-20 వచనాలు)**

**రక్షకుడిని తిరస్కరించడం ద్వారా ప్రజలు తమకు తాముగా నరకాన్ని ఎంచుకుంటారన్నది గంభీరమైన సత్యం. యేసు నీతిమంతుడైన న్యాయాధిపతి, మరియు పాపులు పశ్చాత్తాపపడటానికి మరియు ఆయన క్షమాపణను స్వీకరించడానికి నిరాకరిస్తే, వారు నిత్యత్వం కొరకు వారి పాపానికి శిక్షను చెల్లించవలసి ఉంటుంది.**

**నరకం యొక్క సిద్ధాంతాన్ని తిరస్కరించే వారు యేసు బోధలను విస్మరించాలి. ఈ క్రింది భాగాలలో క్రీస్తు మాటలను సంగ్రహించండి.**

**మార్కు 16:15-16**

**మత్తయి 13:40-43**

______________________________________________________________

______________________________________________________________

లేఖనం ప్రకారం, నరకం నిజమైన ప్రదేశం మరియు రక్షకుడిని తిరస్కరించే వారి కొరకు ప్రత్యేకించబడింది. అయితే యేసు క్రీస్తు ద్వారా రక్షణను పొందిన వారి పేర్లు జీవ గ్రంథములో వ్రాయబడ్డాయి మరియు నిత్యత్వం కొరకు యేసు సన్నిధిలో ఉంటారు.

**మూలాధార సత్యం**

తనను తిరస్కరించిన వారు శిక్షను, తీర్పును ఎదుర్కొంటారు అని క్రీస్తు బోధించాడు

ఈ క్రింది భాగాలలో యేసు పరలోకం గురించి ఏమి చెప్పాడు?

**యోహాను 14:1-3**

______________________________________________________________

______________________________________________________________

**యోహాను 16:22**

______________________________________________________________

______________________________________________________________

## పాఠం 10 - కొత్త ఆకాశము మరియు కొత్త భూమి

క్రీస్తు వెయ్యేళ్ల పాలన ముగిసినప్పుడు, ప్రకటన గ్రంథము కొత్త ఆకాశము మరియు కొత్త భూమి గురించి మాట్లాడుతుంది. ప్రకటన 21-22 అధ్యాయాలు చదవండి మరియు ఖాళీలను పూరించండి.

మొదటి ఆకాశం మరియు మొదటి భూమి .____________________ (21:1)

ఇకను లేదు_________________________________ (21:1)

పరలోకం అనేది దేవుడు చేసే ఒక ప్రదేశం .__________________ (21:3)

దేవుడు _______________________________తుడిచి వేయును. (21:4)

___________________________ఉండదు (21:4)

దేవుడు అన్నిటినీ _______________________ గా చేస్తాడు. (21:5)

దప్పిగొనువానికి _________________________________ (21:6)

జయించువాడు _______________________________________ (21:7)

పరలోకం_______________________________ వలే మెరయును. (21:11)

ప్రాకారం _____________________________ తో చేయబడింది. (21:18-20)

పన్నెండు ద్వారాలు ___________ తో తయారు చేయబడ్డాయి (21:21).

వీధులు ________________________తో తయారు చేయబడ్డాయి (21:21).

పరలోకంలో ___________ మరియు _________దానికి దేవాలయం. (21:22).

పరలోకం _______________________ద్వారా ప్రకాశిస్తుంది (21:23)

**ద్వారాలు ఎప్పటికీ__________________________________ (21:25)**

**పౌరులు అంటే ____________________నందు పేరులు గలవారు (21:27)**

**పరలోకంలో __________________________ నది ఉంది (22:1)**

**_____________________________________ వృక్షము ఉంది. (22:2)**

**అక్కడ ___________________________________ లేదు (22:3)**

**అక్కడ______________________________యొక్క సింహాసనం ఉంది. (22:3)**

**పరలోకంలో మనం ______________________చేయుదుము. (22:3-5)**

పరలోకం గురించిన ప్రతిదీ దేవుని పరిశుద్ధతను మరియు మహిమను ప్రతిబింబిస్తుంది. పరలోకంలో ఉన్న దేవుని ఇంటి నివాసులందరూ ఆయన సన్నిధిలో సంపూర్ణ సమాధానం, భద్రత మరియు నెరవేర్పుతో ఆయన సన్నిధిలో శాశ్వతంగా జీవిస్తారు. ఇక ఎప్పటికీ భయం, దుఃఖం, బాధ, ఒంటరితనం లేదా కష్టాలు ఉండవు. దేవునికి స్తుతి కలుగునుగాక!

**ముగింపు**

మరణం మరియు అంత్య కాలముల గురించి దేవుని వాక్యం ఏమి చెపుతుందో ఈ అధ్యాయం మీకు కొంత స్పష్టతను అందించిందని నేను ఆశిస్తున్నాను. మీరు వివిధ కాపరులు, వ్యాఖ్యాతలు లేదా వేదాంత వేత్తల నుండి పాతాళము, ఎత్తబడుట, శ్రమల కాలం మొదలైనవాటి గురించి ప్రత్యామ్నాయ వివరణలను చూడవచ్చు, అయితే ఈ విషయాలపై భిన్నాభిప్రాయాలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి అనుమతించవద్దు. సత్యం కొరకు పరిశుద్ధ వాక్యం వైపు చూడండి మరియు దేవుని యొక్క అంతిమ అధికారం మరియు సర్వజ్ఞతకు వినయంతో సమర్పించుకోండి. మీరు దేవుని శక్తివంతమైన చేతుల్లో ఉన్నారు మరియు చివరికి జరిగే ప్రతిదీ దేవుని నియంత్రణలో ఉంది. ప్రతిరోజూ దేవునిలో మరియు దేవుని వాక్యంలో ఉండండి. నీతిని వెంబడించండి, సువార్తను పంచుకోండి మరియు మన రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క మహిమాన్వితమైన పునరాగమనం కొరకు ఎదురుచూడండి!

**మూలాధార సత్యం**

పరలోకం విశ్వాసులందరికీ దేవుడు సిద్ధ పరుస్తున్న స్థలం. దానిలో ఉన్నవారందరూ పరిపూర్ణమైన ప్రేమ, సంతోషం, స్వేచ్ఛ, నెరవేర్పు, దేవునితోనూ ఇతరులతోనూ సరియైన సంబంధాన్ని ఆనందిస్తారు

**అనుబంధం A**

# దేవునితో దైనందిత సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవడం

రక్షణ ద్వారా పొందిన గొప్ప వరము దేవునితో సన్నిహిత, ఆధారపడే సంబంధాన్ని కలిగి ఉండటమే. ఆయన మీ నుండి మరింత కోరుకునేది ఏమీ లేదు.

**సమయం కేటాయించండి.**

రోజులోని ఉత్తమ సమయాన్ని (ఉదయం లేదా సాయంత్రం) ఎంచుకోండి మరియు దేవునితో ప్రతిరోజు ధ్యానమునకు కట్టుబడి ఉండండి. మీరు మీ లక్ష్య సాధనలో నిరుత్సాహానికి గురికాకండి. చిన్నగా ప్రారంభించండి, ఆపై మీరు క్రమక్రమంగా సమయాన్ని జోడించండి. ప్రతి రోజు పదిహేను నిమిషాలతో ప్రారంభించండి.

**బైబిలు పుస్తకాన్ని ఎంచుకోండి.**

ఒక అధ్యాయం (లేదా సుదీర్ఘ అధ్యాయమైతే తక్కువ) లేదా కొన్ని వచనాలు చదివి, దానిపై ధ్యానం చేయండి. అదనంగా, మీరు ప్రతిరోజు ధ్యానసంబంధమైన పుస్తకం నుండి కూడా చదవాలనుకోవచ్చు. అనుబంధం బి. చూడండి: సూచనల కోసం సిఫార్సు చేయబడిన పుస్తకాలు.

**ప్రార్థించండి.**

మీరు ఇప్పుడే చదివిన సత్యాల గురించి ప్రత్యేకంగా ప్రార్థించండి. అవి మీ జీవితానికి ఎలా వర్తిస్తాయో వెల్లడించమని దేవుడిని అడగండి. ఆయన అధికారానికి మిమ్మల్ని మీరు సమర్పించుకోవడానికి మరియు విధేయతతో ప్రతిస్పందించడానికి వినయం కోసం ప్రార్థించండి.

**ఆయన మాట వినండి.**

కొన్ని నిమిషాలు మౌనంగా గడపండి, కేవలం వినండి. ఇది మొదట అసౌకర్యంగా ఉండవచ్చు. మనము నిరంతరం పరధ్యానంలో జీవిస్తున్నాము మరియు నిశ్శబ్దంగా కూర్చోవడం అలవాటు చేసుకోలేదు. పట్టుదలతో ఉండండి మరియు దేవుడు మీతో మాట్లాడటానికి నమ్మకంగా ఉంటాడు. పరిశుద్ధ ఆత్మ మీలో నివసిస్తున్నాడని మరియు మీ ఆలోచనలలో మీకు పరిచర్య చేయగలడని గుర్తుంచుకోండి.

**ఒక దినచర్య పుస్తకాన్ని కలిగి ఉండండి.**

మీ వ్యక్తిగత సంబంధం కొరకు మీ ప్రార్థనలు, అనుభవాలు, ఆలోచనలు లేదా ప్రతిస్పందనలు నమోదు చేయండి. దేవుని వాక్యాన్ని మీరెలా అర్థం చేసుకున్నారు. మరియు ప్రభువు మీ హృదయంతో మాట్లాడే ప్రతిదాన్ని వ్రాయండి.

**తిరిగి ప్రార్థించండి.**

మీ ప్రార్థనల గురించి ఉద్దేశపూర్వకంగా ఉండండి. మీకు మార్గనిర్దేశం చేసేందుకు అపోస్తలుల కార్యముల పద్ధతిని ఉపయోగించండి:

- **A - Adoration -** ఆరాధన దేవుని ఆరాధించడం మరియు స్తుతించడం.
- **C - Confession -** ఒప్పుకోలు ఏదైనా తెలిసిన పాపాలను ఒప్పుకొని పశ్చాత్తాపపడండి.
- **T- Thanksgiving -** కృతజ్ఞత తెలుపుట మీ జీవితంలో దేవుని ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలియజేయండి.
- **S - Supplication -** ప్రార్థన మీ అవసరాలు మరియు ఇతరుల అవసరాల కోసం వినయంగా అభ్యర్థనలు చేయండి.

మీ రోజంతా దేవుని సన్నిధిని తెలుసుకునేందుకు మరియు గుర్తించేందుకు మీకు సహాయం చేయమని దేవుని అడగడం ద్వారా ముగించండి.

**నుబంధం B**

# సిఫార్సు చేయబడిన పుస్తకాలు

దేవునితో మీ సంబంధాన్ని మరింతగా పెంచుకోవడానికి అనేక అద్భుతమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీకు మార్గనిర్దేశం చేయడానికి, బోధించడానికి మరియు సవాలు చేయడానికి మేము ఈ క్రింది వాటిని సిఫార్సు చేస్తున్నాము.

**శిష్యత్వం పుస్తకాలు**

దేవునిని అనుభవించడం: దేవుని చిత్తాన్ని తెలుసుకోవడం మరియు చేయడం హెన్రీ టి. బ్లాక్, రిచర్డ్ బ్లాక్ మరియు క్లాడ్ వి. కింగ్ ద్వారా చార్లెస్ ఆర్. స్విండాల్ రచించిన మ్యాన్ టు మ్యాన్ మ్యారేజ్ అనేది క్రైగ్ కాస్టర్ రచించిన మినిస్ట్రీ సిరీస్

**మెన్ ఆఫ్ కరేజ్:** గాడ్స్ కాల్ టు మూవ్ బియాండ్ ది సైలెన్స్ ఆఫ్ ఆడమ్ బై **డా. లారీ క్రాబ్ :** పేరెంటింగ్ అనేది క్రైయిగ్ కాస్టర్ రచించిన మినిస్ట్రీ సిరీస్

క్రైయిగ్ కాస్టర్ ద్వారా టీన్స్ సిరీస్ అర్థం చేసుకోవడం.

**ధ్యాన సంబంధమైన పుస్తకాలు**

ఆండ్రూ ముర్రే ద్వారా దేవునితో ప్రతిరోజు అనుభవం

**డ్రాయింగ్ నియర్:** డైలీ రీడింగ్స్ ఫర్ ఎ డీపర్ ఫెయిత్ బై జాన్ ఎఫ్. మాక్ ఆర్థర్

**యేసుతో ప్రతి రోజు:** గ్రెగ్ లారీ ద్వారా కొత్త విశ్వాసులతో మొదటి అడుగులు

దేవునిని అనుభవించడం: దేవుని చిత్తాన్ని తెలుసుకోవడం మరియు చేయడం హెన్రీ టి. బ్లాక్, రిచర్డ్ బ్లాక్ మరియు క్లాడ్ వి. కింగ్ ద్వారా

మీట్ ది బైబిలు: బ్రెండా క్విన్ మరియు ఫిలిప్ యాన్సీచే 366 డైలీ రీడింగ్స్ అండ్ రిఫ్లెక్షన్స్లో దేవుని వాక్యపు పనోరమా

డెన్నిస్ మరియు బార్బరా రైనీ ద్వారా జంటల కోసం మూమెంట్స్ టుగెదర్

ఓస్వాల్డ్ ఛాంబర్స్ ద్వారా ఫర్ హిజ్ హయ్యస్ట్ మై అట్మోస్ట్

ఉద్యానవనానికి అవతలి వైపు: బైబిలు వుమన్ హుడ్ బై వర్జీనియా రూత్ ఫుగేట్ అవర్ డైలీ బ్రెడ్, సాధారణ డిజిటల్ మరియు ప్రింటెడ్

ధ్యానసంబంధమైన గీతాలు: జాన్ సి. బ్రోగర్ ద్వారా స్వీయ-సంఘర్షణ

శ్రీమతి చార్లెస్ ఇ. కౌమాన్ ద్వారా ఎడారిలో సెలయేరులు

ది లవ్ డేర్ డే బై డే: ఎ ఇయర్ ఆఫ్ డివోషన్స్ ఫర్ కపుల్స్ బై స్టీఫెన్ మరియు అలెక్స్ కేండ్రిక్ విలియం జె. పీటర్సన్ మరియు రాండీ పీటర్సన్ రచించిన ది వన్ ఇయర్ బుక్ ఆఫ్ సామ్స్

**యువకులకు ధ్యానసంబంధమైన మరియు శిష్యత్వ వనరులు**

బాడ్ టు ది బోన్: పదిహేను యువ బైబిలు హీరోలు దేవుని కోసం రాడికల్ లైవ్స్ బై మైల్స్ మెక్ఫెర్సన్ బైబిలు యాప్ బై యు వెర్షన్ (ఆపిల్ మరియు ఆండ్రాయిడ్లో అందుబాటులో ఉంది)

బైబిలు ప్రాజెక్ట్ పాడ్కాస్ట్లు మరియు వీడియోలు

గ్రోయింగ్ లిటిల్ ఉమెన్: లిండా హాలండ్తో డోనా జె. మిల్లర్ ద్వారా మీ కుమార్తెతో బోధించదగిన క్షణాలను సంగ్రహించడం జోష్ మెక్ డోవెల్ డైలీ డివోషన్స్,

**సంబంధాల పుస్తకాలు**

పురుషులకు మాత్రమే షాంటీ మరియు జెఫ్ ఫెల్డన్ ద్వారా

షాంటీ ఫెల్డాన్ మరియు లిసా ఎ. రైస్ ద్వారా తల్లిదండ్రుల కోసం మాత్రమే మహిళల కోసం మాత్రమే షాంటీ ఫెల్హాన్ ద్వారా

షాందీ ఫెల్టాన్తో జెఫ్ ఫెల్డన్ మరియు ఎరిక్ రైస్ ద్వారా యువకులకు మాత్రమే యువతులకు మాత్రమే షాంటీ ఫెల్డన్ మరియు లిసా ఎ. రైస్ అందించారు

లేడీ ఇన్ వెయిటింగ్: బికమింగ్ గాడ్స్ బెస్ట్ ఫర్ వెయిటింగ్ ఫర్ మిస్టర్ రైట్

**లైంగికత గురించి మాట్లాడుట**

లెనోర్ బుత్ ద్వారా సెక్స్ గురించి మీ పిల్లలతో నమ్మకంగా ఎలా మాట్లాడాలి. కేవలం చర్చ కంటే ఎక్కువ: జోనాథన్ మెక్కీ ద్వారా సెక్స్ గురించి మీ పిల్లల గో-టు పర్సన్ అవ్వడం

**అనుబంధం C**

# పదకోశం

ఈ నిర్వచనాలు వెబ్స్టర్స్ న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ ది ఇంగ్లీష్ లాంగ్వేజ్, సెకండ్ ఎడిషన్ అన్ బ్రిడ్జ్, జి. సి. మెరియం కంపెనీ (1939) నుండి తీసుకోబడ్డాయి.

**నిలిచి యుండడం:** "నిలుపుటకు, సమర్పించడానికి, లొంగి పోకుండా భరించడం కొనసాగించడానికి, నిలకడగా లేదా స్థిరంగా ఉండటానికి.''

యేసుక్రీస్తుతో సన్నిహిత సంబంధాన్ని పెంపొందించుకోవడానికి మరియు విజయవంతమైన జీవితాన్ని గడపడానికి, మనం ఆయనలో ఉండాలి-ప్రార్థనలో ఆయనతో మాట్లాడాలి, ఆయన వాక్యాన్ని ధ్యానించాలి మరియు పరిశుద్ధ ఆత్మ మార్గదర్శకత్వాన్ని వినాలి.

కీర్తన 91:1; యోహాను 15:4-10 చూడండి.

**జవాబుదారీతనం:** "లెక్కను అందించడానికి బాధ్యత వహించాలి, ఒకరి ప్రవర్తనకు జవాబుదారీ.''

క్రీస్తు శరీరంలోని సభ్యులుగా, ప్రోత్సాహం, రక్షణ, ప్రబోధం మరియు దిద్దుబాటు కోసం ఒకరితో ఒకరు జవాబుదారీగా ఉండాలని దేవుడు మనలో ప్రతి ఒక్కరినీ పిలుస్తున్నాడు.

లూకా 9:10; రోమా 14:12; గలతీ 6:1; 1 పేతురు 4:5 చూడండి..

**దత్తత:** ''ఒకరి స్వంతంగా తీసుకోవడం లేదా స్వీకరించడం ఆమోదించడానికి, అంగీకరించడానికి, బిడ్డ, వారసుడు, స్నేహితుడు లేదా పౌరుడిగా సంబంధాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా తీసుకోవచ్చు.

ఒక పాపి పశ్చాత్తాపపడి క్రీస్తును రక్షకునిగా మరియు ప్రభువుగా స్వీకరించినప్పుడు, వారు దేవుని కుటుంబంలోనికి దత్తత తీసుకొన బడతారు మరియు ఆయన పిల్లలలో ఒకరు అవుతారు. వారు తండ్రి వద్దకు ప్రవేశం మంజూరు చేయబడింది మరియు దైవిక వారసత్వంలో భాగస్వామ్యం పొందుతారు. వారు దేవుని బిడ్డలని వారి హృదయంలో నివసించే పరిశుద్ధ ఆత్మ ధృవీకరిస్తాడు.

హోషేయ 1:10; యోహాను 20:17; రోమా 8:14,15,17 చూడండి.

**అపొస్తలుడు:** "పంపబడిన వాడు, ఒక దూత, క్రీస్తు యొక్క పన్నెండు మంది శిష్యులలో ఒకరు, ప్రత్యేకంగా క్రీస్తు సహచరులు మరియు సాక్షులుగా ఎంపిక చేయబడి, సువార్త ప్రకటించడానికి పంపబడ్డారు.

యేసు క్రీస్తు పన్నెండు మంది శిష్యులను తన వద్దకు పిలిచి, యేసుక్రీస్తు చిత్తాన్ని నెరవేర్చడానికి మరియు దేవుని ప్రణాళికను నెరవేర్చడానికి వారిని లోకంలోనికి పంపాడు.

మత్తయి 28:18 - 20; రోమా 1:1; గలతీ 1:1 చూడండి.

**తిరిగి జన్మించడం:** "పునరుత్పత్తి చేయబడినారు, పునరుద్ధరించ బడినారు, ఆత్మీయ జీవితాన్ని పొందారు."

ప్రతి మానవుడు భౌతిక జన్మను అనుభవిస్తాడు, అయితే ఒక పాపి పశ్చాత్తాపపడి యేసు క్రీస్తును ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించినప్పుడు, వారు పరిశుద్ధ ఆత్మ ద్వారా తిరిగి జన్మించారు. దేవుని ఆత్మ వారి హృదయములో నివసించడానికి వస్తాడు, వారికి దేవుని జీవాన్ని అందజేస్తాడు.

యెహెజ్కేలు 36:26,27; యోహాను 3:1-8 చూడండి.

శిక్ష విధించుట లేదా శిక్ష విధించబడిన "తప్పుగా, దోషిగా, పనికిరానివాడుగా లేదా కోల్పోయినవానిగా తీర్పు వినిపించబడెను, శిక్ష, నాశనము లేదా స్వాధీనము చేసుకొనుట. ప్రతి మానవుడు పాపంలో జన్మించాడు, అతిక్రమించిన దోషి, మరియు దేవుని శిక్షకు అర్హుడు. యేసు క్రీస్తులోకం యొక్క పాపాన్ని స్వయంగా స్వీకరించాడు మరియు ప్రతి స్త్రీ మరియు పురుషుల అపరాధాన్ని సిలువపైకి తీసుకువెళ్ళాడు, తద్వారా విశ్వాసులందరిని నిర్దోషులుగా మరియు నీతిమంతులుగా ప్రకటించాడు. రోమా 5:16 - 18; 8:1; 13:2 చూడండి.

**ఒప్పుకోలు:** "ఏదైనా ఏకాంతమైన, దాచబడిన లేదా తనకు హాని కలిగించే విషయాన్ని గుర్తించడం." ఒక విశ్వాసి వారి ఆలోచన, ఉద్దేశాలు, వైఖరులు లేదా దేవునికి నచ్చని చర్యల గురించి దేవుని వాక్యం లేదా పరిశుద్ధాత్మ ద్వారా దోషిగా నిర్ధారించబడినప్పుడు, సరైన ప్రతిస్పందన ఒప్పుకోలు. నిజమైన ఒప్పుకోలు తర్వాత పశ్చాత్తాపం ఉంటుంది. 2 సమూ 12:13; 1 యోహాను 1:9 - 10 చూడండి.

**ఒప్పించబడడం:** "బలమైన ఒప్పించడం లేదా నమ్మకం, లోపాన్ని ఒప్పించే స్థితి లేదా సత్యాన్ని ఒప్పుకొనుటకు బలవంతము చేయబడడము.

పరిశుద్ధ ఆత్మ మాత్రమే హృదయంలో పాపం యొక్క ఒప్పుకోలు ఉత్పత్తి చేయగలడు. పరిశుద్ధాత్మ ద్వారా ఒప్పుకోలు వినయపూర్వకమైన విశ్వాసిని ఒప్పుకోలు మరియు పశ్చాత్తాపానికి పురికొల్పుతాడు.

కీర్తన 32:3 - 5; యోహాను 16:7 - 8 చూడండి.

**క్రమశిక్షణ:**"బోధించడానికి, స్వీయ నియంత్రణ లేదా ఇవ్వబడిన ప్రమాణాలకు విధేయత శిక్షణ ఇవ్వడం, సూచన మరియు అభ్యాసము ద్వారా అభివృద్ధి చెందడానికి."

ఎవరూ సహజంగా ఆత్మీయ పరిపక్వత మరియు దైవిక స్వభావాన్ని పెంపొందించుకోరు. కృపగల ప్రభువు ప్రతి విశ్వాసి జీవితంలో బోధించడానికి, శిక్షణ ఇవ్వడానికి మరియు వారిని పరిణత లోనికి, నీతిమంతుడైన దేవుని బిడ్డగా ఎదగడానికి క్రకమశిక్షణను ఉపయోగిస్తాడు.

కీర్తన 86:11; హెబ్రీ 12:5-11 చూడండి.

**క్షేమాభివృద్ధి:**"కట్టడం, నైతిక, మేధో లేదా ఆత్మీయ మెరుగుదల సూచన."

మనిషిని తన తండ్రితో సంబంధములోనికి తీసుకురావడానికి యేసు క్రీస్తు భూమి మీదకు వచ్చాడు. అలాగే, విశ్వాసులు క్రీస్తుపై ఆధారపడడములో ఒకరినొకరు ప్రోత్సహించుకోవడానికి మరియు తండ్రితో ఆత్మీయ సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవాలని పిలువబడినారు.

రోమా 15:2; 1 కొరింథీ 14:12, 26; ఎఫెసీ 4:29 చూడండి.

**సహవాసము:**"కలిసి ఉండే స్థితి, ఆసక్తి, కార్యాచరణ లేదా భావన యొక్క సంఘం, సమాన లేదా స్నేహపూర్వక నిబంధనలపై వ్యక్తుల యొక్క సాంగత్యము.

నిజమైన క్రైస్తవ సహవాసం ఒకరికొకరు ఇవ్వడం మరియు స్వీకరించడం. ఇది యేసు క్రీస్తు మరియు ఆయన శరీరము (సంఘము) లో పంచుకోవడము మరియు పాల్గొనడం యొక్క ఉమ్మడి ఐక్యతపై దృష్టి పెడుతుంది. విశ్వాసుల మధ్య సహవాసం అనేది రక్షకునితో సన్నిహిత సహవాసం యొక్క ఫలితం.

యోహాను 17:3,21; 1 కొరింథీ 1:9, 1 యోహాను 1:3-7 చూడండి.

**మహిమపరచండి:** "గౌరవం, ప్రశంసించడం లేదా మెచ్చుకోవడం, వైభవమును వెదజల్లుట.

విశ్వాసి యొక్క జీవితం వారు అన్యాయం నుండి బయటపడి, దేవుని చిత్తానికి లోబడి, దేవుని వాక్యానికి విధేయతతో మరియు రక్షకునితో ప్రేమలో జీవించినప్పుడు దేవుని మహిమపరుస్తుంది.

మత్తయి 5:16; 1 కొరింథీ 6:20; ప్రకటన 15:4 చూడండి.

**కృప:** "దైవిక అనుగ్రహం యోగ్యత లేనివారికి, దేవుడు అనుగ్రహించే మానవాతీతమైన ఉచిత వరం కృప . ఇది ఏ వ్యక్తి యొక్క యోగ్యతను బట్టి గాదు గాని కేవలము యేసుక్రీస్తు ప్రభు శిలవు బలియాగం ద్వారా మరియు దేవుని మంచితనం, అపరిమితమైన ఆయన ప్రేమ ద్వారా మాత్రమే కలిగినది.

విలాప 3:22; రోమా 5:1-2; 6:14-15 చూడండి.

**నమ్రత లేదా వినయం:** "ఆత్మలో వినయపూర్వకమైన స్థితి లేదా గుణము, గర్వం మరియు అహంకారం నుండి స్వేచ్ఛ మనస్సు యొక్క అణకువ సమర్పణ లేదా వినయపూర్వకమైన మర్యాద యొక్క చర్య, ఆత్మలో గర్వంగా లేదా దృఢమైనది కాదు."

వినయం అహంకారానికి వ్యతిరేకం మరియు ఇది దేవుని గుణం లక్షణం. దేవుడు ఉన్నతుడు మరియు గొప్పవాడు, అయినప్పటికీ దేవుడు తన సృష్టి యొక్క శ్రేయస్సు కోసం శ్రద్ధ వహించడానికి తనను తాను తగ్గించుకున్నాడు. దేవుడు తన కృపను వినయమనస్కులపై కురిపిస్తాడు.

కీర్తన 113:5-6; యాకోబు 4:6 చూడండి.

**సన్నిహిత:** "వ్యక్తిగత సంబంధం లేదా సాంగత్యములో సన్నిహితంగా ఉండండి. బాగుగా తెలిసిన, దగ్గరగా ఐక్యం, అంతరంగానికి సంబంధించినది."

మానవాళిని దేవునితో సరిదిద్దడానికి మరియు ఆయనతో సన్నిహిత సంబంధాన్ని పంచుకోవడానికి యేసు క్రీస్తు సిలువపై మరణించాడు.

సామెతలు 3:32; యోహాను 15:15 చూడండి.

నీతిమంతులుగా తీర్చబడడము లేదా నీతిమంతులుగా చేయబడడం:"అపరాధం లేదా నింద నుండి విమోచనము పొందడం ప్రకటించడము, విమోచనం చేయడానికి, నీతిమంతునిగా వ్యవహరించడానికి, పాప శిక్ష నుండి విమోచనము పొందడము. నీతిమంతులుగా తీర్చడము అనేది శిక్షవిధించడమునకు వ్యతిరేకం. దేవుడు పరిశుద్ధ న్యాయమూర్తి మరియు ప్రతి వ్యక్తిని నీతిమంతునిగా చేయడం లేదా శిక్షవిధించడమనే ఒక తీర్పును అందజేస్తాడు. దేవుని పిల్లలు క్రీస్తులో క్షమించబడినారు లేదా నీతిమంతులుగా చేయబడినారు.

యెషయా 53:11; రోమా 3:28 చూడండి.

**కరుణ:** "శిక్ష ద్వారా హాని కలిగించకుండా సహనం, కనికరము లేదా క్షమాపణ అమలు చేసే స్వభావం. విడిచిపెట్టడానికి లేదా సహాయం చేయడానికి సుముఖత, కరుణ లేదా కృప యొక్క అభివ్యక్తిగా పరిగణించబడే ఆశీర్వాదం."

దేవుడు దుఃఖములో, బాధలో ఉన్నవారి పట్ల కరుణ, దయ మంచితనం జూపుటతో ఐశ్వర్యవంతుడు. మానవజాతి అంతా దేవుని ఎదుట దోషులుగా ఉన్నప్పటికీ, ఆయన తీర్పుకు అర్హులైనప్పటికీ, క్రీస్తును రక్షకునిగా మరియు ప్రభువుగా స్వీకరించే వారందరికీ ఆయన కరుణను విస్తరింపజేస్తాడు.

నిర్గమ 34:6; ఎఫెసీ 2:4 చూడండి.

**గర్వం:**"నేనే గొప్ప ఒకరి స్వంత విలువ మరియు క్రింద ఉన్న స్థాయి లేదా అనర్హుల పట్ల అసహ్యం, అసమంజసమైన అహంకారంతో కూడిన ఆధిపత్యం.

అహంకారం వినయానికి వ్యతిరేకం. అహంకారం అనేది స్వీయ-నీతి, స్వీయ-కోరిక, స్వీయ-ఆధారం మరియు దేవుని నుండి స్వతంత్రాన్ని కోరుకొనేది. ఇది తనపై మరియు ఒకరి స్వంత సామర్థ్యాలపై విశ్వాసం లేదా నమ్మకాన్ని ఉంచడం. దేవుడు అహంకారులను ఎదిరిస్తాడు.

సామెతలు 11:2; 16:18; యెషయా 2:17; 1 యోహాను 2:16; యాకోబు 4:6 చూడండి.

**ప్రాయశ్చిత్తం:** "శాంతింపజేయడానికి మరియు అనుకూలంగా చేయడానికి, సమాధానపడడానికి, ప్రాయశ్చిత్తం చేయడానికి, క్రీస్తు యొక్క స్వీయ బలి మరియు మరణం దైవోగ్రతను శాంతింపజేయడం మరియు దేవుడు మరియు మానవుల మధ్య సమాధానమును కలుగజేయునది.

దేవుడు పరిశుద్ధుడు మరియు చెడును తీవ్రంగా వ్యతిరేకిస్తాడు. దేవుని ఉగ్రత లోకములోని పాపంపై ఆయన న్యాయమైన మరియు పరిశుద్ధమైన కోపం. యేసు క్రీస్తు సిలువపై తన ప్రాణాన్ని అర్పించినప్పుడు, ఆయన మానవజాతి యొక్క అన్ని పాపాలను మరియు దుర్నీతిని తనపైకి తీసుకున్నాడు. ఆయన రక్త బలి దేవుని ఉగ్రతను సంతృప్తి పరచింది. యేసు మన పాపాలకు ప్రాయశ్చిత్తం అయినాడు. తమ పాపాన్ని దేవుని వద్ద ఒప్పుకొని, క్రీస్తును రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించే వారందరూ క్షమించబడతారు మరియు ఆయన ఉగ్రతకు బదులుగా దేవుని కృపను పొందుతారు. కీర్తన 7:11-13; 1 యోహాను 2:1-2 చూడండి.

**సమాధానపరచబడడం లేదా సమాధానపరచు:** "సామరస్యం లేదా స్నేహానికి పునరుద్ధరణ, అన్యోన్య సహవాసము లేదా త అసమాధానమును తొలగించుట.

పాపులు దేవునికి శత్రువులని మరియు ఆయన కోపానికి పాత్రులని వాక్యం స్పష్టంగా బోధిస్తోంది. క్రీస్తు మానవాళికి మరియు దేవునికి మధ్య ఉన్న శత్రుత్వాన్ని సిలువపై మరియు లోక పాపాన్ని సిలువపై మరణించుట ద్వారా పరిష్కరించాడు. ఒక పాపి దేవునితో సమాధానపడడాన్ని యేసు క్రీస్తు మాత్రమే సాధ్యం చేశాడు.

రోమా 5:10; 2 కొరింథీ 5:18-19 చూడండి.

**విమోచనము లేదా విమోచించుట:**

బందిఖానా లేదా బానిసత్వం నుండి విడుదల చేయడానికి చెల్లించే క్రయధనం తిరిగి స్వాధీనము చేసుకోవడం లేదా విడిపించడం." ఏదేను తోట నుండి, మానవజాతి పాపానికి బానిసలుగా మారారు. యేసు క్రీస్తు తన మరణం మరియు పునరుత్థానం ద్వారా మానవజాతిని విమోచించి తిరిగి దేవుని వద్దకు తెచ్చాడు.. విశ్వాసులు క్రీస్తులో విమోచనము పొందారు, అవిశ్వాసులు పాపానికి బానిసత్వంలో కొనసాగుతున్నారు.

మార్కు 10:45; 1 పేతురు 1:18-19 చూడండి.

**పశ్చాత్తాపం:**"దుఃఖం లేదా విచారము అనుభవించడం, గత లేదా ఉద్దేశించిన చర్యకు సంబంధించి ఒకరి మనస్సు లేదా ఒకరి హృదయాన్ని మార్చడానికి, ఒకరు చేసిన లేదా చేయుటకు విస్మరించిన దానికి పశ్చాత్తాపం చెందడం.

ఒక విశ్వాసి తన పాపానికి నిజంగా పశ్చాత్తాపపడినప్పుడు, తాను దేవుని యొద్ద పాపాన్ని ఒప్పుకుంటాడు, దాని నుండి బయటపడి, దేవునికి తనను తాను సమర్పించుకుంటాడు మరియు ఆయన కృపలో నడుస్తాడు.

మత్తయి 3:8; అపొ.కా. 26:20; ఎఫెసీ 4:28 చూడండి.

**నీతిమంతుడు:** "క్రిందులు చేయువాడు కేవలం యథార్థవంతుడు, న్యాయమైన, ముఖ్యంగా, తప్పు, అపరాధం లేదా పాపం నుండి విమోచన పొందినవాడు, సద్గుణవంతుడు, యోగ్యమైనవాడు''

లేఖనం ప్రకారం, దేవునితో నడిచేవారే నీతిమంతులు. పడిపోయిన పాపులను యేసు క్రీస్తు నీతిమంతులుగా చేస్తారు. తన రక్షణ పొందిన వారిపై ఆయన కృపతో తన నీతిని ప్రసాదిస్తాడు.

ఆది 6:9; రోమా 5:19 చూడండి.

**పరిశుద్ధపరచబడడం (పవిత్రీకరణ):** "శుద్ధి చేయబడిన స్థితి. దేవుని కృప యొక్క ప్రక్రియ, దీని ద్వారా మనుష్యులు పాపాన్ని ప్రేమించడం మాని దేవునికి మరియు ఆయన నీతిని ప్రేమిస్తారు.

రక్షణ సమయంలో దేవుడు విశ్వాసిని పరిశుద్ధపరుస్తాడు. విశ్వాసి దేవునితో సహవాసం మరియు విధేయతతో నడిచేటప్పుడు అతడు పరిశుద్ధత ప్రక్రియలో కొనసాగుతాడు. విశ్వాసి నిత్యత్వములో రక్షకుని కలిసినప్పుడు పరిశుద్ధ పరచబడడం పూర్తవుతుంది.

1 కొరింథీ 6:11; 1 థెస్స 5:23; 1 యోహాను 3:2 చూడండి.

**పాపం:** "దేవుని చట్టాన్ని అతిక్రమించడం దైవ చిత్తానికి అవిధేయత చూపటం నైతిక వైఫల్యం, పాపం అనేది దేవుని వాక్యానికి, అధికారానికి, మంచితనానికి, జ్ఞానానికి, న్యాయానికి లేదా కృపకు వ్యతిరేకంగా చేసే కార్యం. పాపం అనేది తిరుగుబాటు హృదయం నుండి లేదా మోసపోయిన మనస్సు నుండి పుడుతుంది.

కీర్తన 51:4; 1 యోహాను 3:4; రోమా 14:23.

**సార్వభౌమాధికారం:** "అధికారంలో సర్వోన్నతమైనది లేదా అత్యున్నతమైనది, ఇతరులందరి కంటే ఉన్నతమైనది, స్వతంత్ర లేదా అత్యున్నత అధికారం కలిగి ఉంటుంది.''

దేవుడు సార్వభౌమాధికారి. దేవుడు సృష్టించిన ప్రతిదానిపై సర్వోన్నత శక్తి, అపరిమిత జ్ఞానం మరియు సంపూర్ణ అధికారం కలిగి ఉన్నాడు.

కీర్తన 139:1-16; దానియేలు 4:35; ప్రకటన 4:11 చూడండి.

**రూపాంతరం:**"రూపాన్ని మార్చడానికి, స్వభావం, చిత్తవృత్తి, హృదయం లేదా ఇలాంటి వాటిని మార్చడానికి, మార్చడానికి.'' మనం యేసు క్రీస్తుతో సన్నిహిత సంబంధంలో నడుస్తున్నప్పుడు, ఆయన తన స్వరూపాన్ని మరియు స్వభావాన్ని ప్రతిబింబించేలా మన జీవితాలను మారుస్తాడు. మనం దేవునితో నిత్యత్వంలోకి ప్రవేశించినప్పుడు దేవుని మహిమను ప్రతిబింబించేలా పూర్తిగా రూపాంతరం చెందుతాము.

1 కొరింథీ 15:51-52; 2 కొరింథీ 3:18; ఫిలిప్పీ 3:21; 1 యోహాను 3:2 చూడండి.

**అతిక్రమించడం లేదా అతిక్రమించేవాడు:**

''పాపం, ఆజ్ఞ, శాసనము లేదా ఒకరి విధి ఉల్లంఘన, ఒక శాసనాన్ని ఉల్లంఘించే వ్యక్తి, లేదా ఏదైనా తెలిసిన నియమం లేదా సరళత సూత్రాన్ని ఉల్లంఘించేవాడు.

దేవుడు పది ఆజ్ఞలలో తన నీతి ప్రమాణాన్ని స్థాపించాడు. దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించిన వారు మరణానికి అర్హులవుతారు. యేసు క్రీస్తు ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి, మానవజాతి పాపాన్ని సిలువపై మోయడానికి మరియు తనను విశ్వసించే వారందరికీ నీతిమత్వము చేయడానికి భూమిపైకి వచ్చాడు.

యెషయా 53:12; మత్తయి 5:17; రోమా 5:18; 7:12; హెబ్రీ 2:2 చూడండి.

# శిష్యునికి ఒక లేఖ

ప్రియమైన శిష్యునికి,

మనం ఈ శిష్యత్వపు చేతి పుస్తకమును ముగించివేస్తున్నప్పుడు, క్రైస్తవునిగా విశ్వాసంతో జీవించడం అంటే ఏమిటో మీరు నేర్చుకున్న వాటి గురించి ఆలోచించమని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను. యేసు క్రీస్తుతో పరిపక్వమైన, అభివృద్ధి చెందుతున్న సంబంధానికి ఈ అధ్యయనం మీకు మార్గనిర్దేశం చేసిందని మరియు శిష్యరికం కోసం దేవుని రూపకల్పనకు ఇది మీ మనోనేత్రాలను తెరిపించాలని నేను ప్రార్థిస్తున్నాను.

విశ్వాసులందరినీ లోబడాలని యేసు పిలిచిన గొప్ప ఆజ్ఞ విషయంలో సంఘము తన దృష్టిని కోల్పోతోంది. గొప్ప ఆజ్ఞ అంటే ఏమిటో తెలియని క్రైస్తవులు ఎక్కువ మంది పెరుగుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంఘములు యేసు యొక్క స్పష్టమైన ఆజ్ఞను పాటించేలా తమ సభ్యులను సన్నద్ధం చేయకుండా వారి స్వంత అంతర్గత కార్యక్రమాలు లేదా పనులపై దృష్టి సారిస్తున్నాయి. అయితే యేసు మీకు ఇచ్చిన ఆజ్ఞ గురించి మీరు ఇకపై తెలియనివారు కాదు:

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను, ఆమేన్ (మత్తయి 28:19-20).

ఆయన శిష్యులలో ఒకరిగా ఉండమనే ఆయన ఆజ్ఞను పాటించవలసిందిగా నేను మిమ్మల్ని వేడుకుంటున్నాను. మీరు మీ విశ్వాసంలో ఎదుగుతూ మరియు పరిపక్వం చెందుతున్నప్పుడు, ఇతరులను విశ్వాసంలో శిష్యులుగా చేయడానికి మీరు ఎల్లప్పుడు సిద్ధపడటానికి జ్ఞానం మరియు వివేచన కోసం ప్రార్థించండి. మీరు సిద్ధంగా ఉన్నప్పుడు, దేవుడు మీ అనుగ్రహించిన వ్యక్తులను చూడండి. మీరు శిష్యులుగా చేయగల వారిని మీ మనోనేత్రాలు తెరచి చురుకుగా వెతకండి. ఈ చేతి పుస్తకము మీ విధేయతలో సహాయపడటానికి సహాయక సాధనంగా ఉంటుంది. కుటుంబ శిష్యత్వం పరిచర్యలు 'వివాహం' మరియు 'తల్లిదండ్రులుగా ఉండడం' గురించి అనేకమైన సంపుటాల (వాల్యుమ్లు) చేతి పుస్తకాలను కూడా అందిస్తుంది. దేవుని వాక్యం ద్వారా అందించబడిన జ్ఞానం మరియు హెచ్చరికలతో మిమ్మల్ని ఏకం చెయ్యడంలో ఇవి అందించబడ్డాయి. వివాహం ఒక పరిచర్య పాఠ్యాంశాల క్రమం, తల్లిదండ్రులుగా ఉండడం ఒక పరిచర్య పాఠ్యాంశాల క్రమం రెండూ మీ కుటుంబం ద్వారా దేవునికి మహిమ తీసుకురావడంలో మీకు సహాయపడే సహాయక సాధనాలు. ఇతరులను శిష్యులుగా తయారు చెయ్యడంలో కూడా ఉపయోగించవచ్చు. ఈ సమాచారం మా వెబ్సైట్, www.FDM.world లో మీరు కనుగొనవచ్చు.

ప్రభువు నిన్ను ఆశీర్వదించి కాపాడును గాక.

క్రీస్తులో మీ సోదరుడు,

**పాస్టర్ క్రెయిగ్ కాస్టర్**

# రచయిత గురించి

అతడు ఒక అవివేకి, చదవడం, రాయడంలో అసాధారణమైన కష్టాన్ని ఎదుర్కొన్న విద్యార్థి. ఉన్నత పాఠశాలను థర్డ్ క్లాస్ లో పాస్ అయిన పట్టభద్రుడు. అంతేకాదు అమాయకుడైన భర్త మరియు వేధించే తండ్రి అని ఒక సమయంలో కాపరి క్రెయిగ్ కాస్టర్ను ఆయన జీవితం గురించి అందరూ ఇలా అనుకుంటూ వర్ణించారు వారు. అయితే దేవుడు ఆయన కోసం ఇతర ప్రణాళికను కలిగి ఉన్నాడు. క్రెయిగ్‌కు బహిరంగంగా మాట్లాడాలంటే చాలా భయం ఉన్నప్పటికీ, దేవుడు 1994లో అతనిని పూర్తికాల పరిచర్యకు పిలిచాడు. అతడు అధికారిక విద్యలాంటిదేదైనా సెమినరీ డిగ్రీ లేకుండా విశ్వాసముతో పరిచర్యలో అడుగు పెట్టాడు. అతడు 1995లో దేవుని సేవలో నియమితుడయ్యాడు మరియు అప్పటి నుండి ఇప్పటికి నాలుగు సిరీస్ పుస్తకాలు రాశాడు. అనేకమంది మనుష్యులను శిష్యులనుగా చేసి వందల మందికి సలహాలిచ్చేవాడు. లెక్కలేనంత మందిని క్రీస్తు వైపు నడిపించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలంతటా మరియు అంతర్జాతీయంగా 'వివాహం మరియు పిల్లలను పెంచేవిదానమును గూర్చి చర్చా సమావేశములు, పురుషుల సదస్సులు మరియు కాపరుల సమావేశాల ద్వారా వేలమందికి బోధించారు. అన్నీ దేవుని కృప మరియు శక్తితో జరుగుతూ వచ్చాయి.

1979 లో క్రెయిగ్ గారు తన జీవితాన్ని యేసుప్రభువుకు ఇచ్చినప్పటికీ, అతడు ప్రతిరోజూ యేసులో మరియు దేవుని వాక్యంలో ఉండడం ప్రారంభించినప్పుడు అతనిలో పరివర్తన ప్రారంభమైంది. యేసు మనలో ప్రతి ఒక్కరితో సన్నిహిత సంబంధాన్ని కోరుకుంటున్నాడని అతడు నిజంగా నమ్ముతాడు. అతడు ఈ సంబంధాన్ని అనుసరిస్తాడు మరియు పూర్తిగా క్రీస్తుపై ఆధారపడినందున అతని జీవితంలో ఈగొప్ప మార్పుకలిగింది.

మీకందరికి ప్రోత్సాహము: మీ జీవితంలో కూడా దేవుడు ఇలాంటి కార్యాన్ని చేయగలడని విశ్వసించడానికి మీరు కష్టపడుతున్నట్లయితే, కాపరి క్రెయిగ్ గారి జీవితవృత్తాంతము ద్వారా ప్రోత్సహించబడండి. మీ గత పాపాలు, అభ్యాస వైకల్యాలు, బోధించుటకు లేదా మాట్లాడుటకు భయం, లేదా మీకు సరైన విద్య లేకపోవడం అనేవి మీ జీవితంలో దేవుని పిలుపుకు విధేయత చూపకుండా మిమ్మల్ని ఆపనివ్వ వద్దు. దేవుడు మిమ్మల్నికూడ తన శిష్యునిగా చేయాలని కోరుకుంటున్నాడు మరియు మీరు వివాహం చేసుకున్నట్లయితే లేదా పిల్లలు ఉన్నట్లయితే, దేవుడు మిమ్మల్ని గౌరవించే జీవిత భాగస్వామిగా మరియు తల్లితండ్రులుగా తయారు చేయాలనుకుంటున్నారు. ఆయన కృప అద్భుతమైనది మరియు అపరిమితమైనది. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు మీ ద్వారా మహిమపరచబడాలని కోరుకుంటాడు.

**మీకు దేవుని యొక్క వాగ్దానం**

ఆయన సమృద్ధి వాగ్దానాలు మరియు ఏర్పాటు కోసం దేవునికి వందనములు. "యేసు క్రీస్తు సేవకుడు మరియు అపొస్తలుడైన సీమోను పేతురు" మాటల నుండి ఆయన వాగ్దానాలను ధ్యానించండి.

యేసుక్రీస్తు దాసుడును అపొస్తలుడునైన సీమోను పేతురు, మన దేవునియొక్కయు రక్షకుడైన యేసు క్రీస్తు యొక్కయు నీతిని బట్టి, మా వలెనే అమూల్యమైన విశ్వాసము పొందినవారికి శుభమని చెప్పి వ్రాయునది. తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞాన మూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక. ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను.

ఆ హేతువుచేతనే మీమట్టుకు మీరు పూర్ణ జాగ్రత్త గలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానము నందు ఆశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనము నందు భక్తిని, భక్తియందు సహోదరప్రేమను, సహోదర ప్రేమయందు దయను అమర్చుకొనుడి. ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండ చేయును (2 పేతురు 1:1-8).

# కుటుంబ శిష్యత్వం పరిచర్యలను గురించి

కుటుంబ శిష్యత్వ పరిచర్యలు (FDM), 1994లో వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ పాస్టర్ క్రెయిగ్ కాస్టర్ చేత స్థాపించబడిన లాభాపేక్షలేని పరిచర్య, శిష్యత్వ నమూనా ద్వారా కుటుంబాలకు పరిచర్య చేయడానికి క్రీస్తు శరీరానికి సహకారం ఇవ్వడానికి, విద్యను అందించడానికి మరియు శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, ఎఫ్.డి.యమ్.వ్యక్తిగత అధ్యయనం, చిన్న సమూహాలు, గృహ-సమూహ అధ్యయనం మరియు ఒకరిపై ఒకరు శిష్యత్వం కోసం చేతి పుస్తకములు, మద్దతు వీడియోలు, ఆడియో పుస్తకాలు మరియు ఆన్లైన్ పరికరాలను అందిస్తుంది. వీరు శిష్యత్వం, వివాహం మరియు తల్లిదండ్రులపై చర్చా సమావేశములు నిర్వహిస్తారు.

ఎఫ్.డి.యమ్. యొక్క పరిచర్య లక్ష్యం క్రైస్తవ సంఘముల నాయకుల శిష్యత్వం కోసం దర్శనాన్ని అభివృద్ధి చేయడానికి మరియు వారి సంఘము కుటుంబాలకు పరిచర్య చేయడంలో వారికి సహాయం చేయడానికి బైబిలు పరంగా దృఢమైన చేతి పుస్తకములను అందించడానికి వారిని ప్రోత్సహించడం, శిక్షణ ఇవ్వడం మరియు సన్నద్ధం చేయడం. 1995 నుండి, వేలాది మంది ప్రజలు వివాహం మరియు కుటుంబం తరగతులను పూర్తి చేసారు మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు విదేశాలలో ఉన్న వందలాది సంఘములు ఎఫ్.డి.యం. పరికరాలను ఉపయోగించి వారి సమ్మేళనాలకు సేవ చేశాయి. వారి పరిచర్య (ఎఫ్.డి.యమ్.) ప్రపంచములో ఉన్న ఉచిత ఆన్లైన్ వనరుల ద్వారా అనేక కుటుంబాలకు కూడా సహాయం చేస్తుంది.

రష్యా, ఉక్రెయిన్, క్యూబా, మెక్సికో, ఆఫ్రికా, సింగపూర్, జపాన్, భారతదేశం మరియు చైనా వంటి దేశాలలో ఎఫ్.డి.యమ్.చురుకుగా అంతర్జాతీయంగా పరిచారకులుగా ఉన్నారు. www.FDM.world లో మరింత తెలుసుకోండి.